www.velthuru.com RNI TEL TEL/ 2019 / 78609 ఆదివారం

# వెలుతురు

తెలుగు దిన పత్రిక

రంగారెడ్డి। 21, జనవరి 2024

సంపుటి: 5 సంచిక: 242, పేజీలు: 12, వెల: రూ.5/-

## ఫిబ్రవరి 2 నుండి బీసీల చలో ఢిల్లీ

**బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్**



హైదరాబాద్ వెలుతురు జనవరి 20: జాతి జనగణలో బీసీ సమగ్ర కులగన నిర్వహించాలని, చట్టసభలలో బీసీలకు రాజకీయ రిజర్వేషన్లు, మహిళా బిల్లులో బీసీలకు మహిళ సబ్ కోట కల్పించాలనే ప్రధాన డిమాండలతో వచ్చేనెల ఫిబ్రవరి 2,3,4 తేదీల్లో వేలాది మందితో బీసీల చలో ఢిల్లీ ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. గత 10 సంవత్సరాల బిజెపి ప్రభుత్వ పాలనలో బీసీలకు అన్యాయం చేసిన మోడీ ప్రభుత్వంపై చలో ఢిల్లీ ద్వారా బీసీలు సమరభేరి మోగించడానికి ఢిల్లీకి తరలి రావాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రధాని మోడీ ఓబిసి వర్గానికి చెందినవారు అయినప్పటికీ దేశవ్యాప్తంగా ఉన్న ఓబిసి డిమాండ్లను నేటి వరకు ఒక్కటి కూడా పరిష్కరించకుండా బీసీలను మోసం చేశారని ఆయన ఆరోపించారు. బీసీలపై మోడీ గారు, బిజెపి ప్రభుత్వ వైఖరిని ఎండగట్టడానికి ప్రస్తుతం జరిగే చివరి పార్లమెంటు సమావేశాలు అవుతున్నందున ఈ ఢిల్లీ ప్రోగ్రామును పెద్ద ఎత్తున విజయవంతం చేయాలనిబీసీ శ్రేణులకు శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు.

# సకల సమస్యలకు ప్రజాస్వామ్యమే పరిష్కారం

- భారతీయ మూలాలున్న ఎంపీలతో రేవంత్ రెడ్డి భేటీ
- పలు సమస్యలపై వారితో చర్చించిన సీఎం



హైదరాబాద్,జనవరి20(వెలుతురు): లండన్ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి భారతీయ మూలాలున్న బ్రిటిష్ పార్లమెంట్ మెంబర్లను కలుసుకున్నారు. చారిత్రాత్మకమైన వెస్ట్ మినిస్టర్ ప్యాలెస్ లో ఈ భేటీ జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. 'భారత్, బ్రిటన్ మధ్య బలమైన బంధాలలో ఒకటైన ప్రజాస్వామ్యం. ఇప్పుడు ప్రపంచం ఎదుర్కుంటున్న సమస్యల పరిష్కారానికి ప్రజాస్వామ్యాన్ని పటిష్టపరచడమే అత్యవసరం.' అన్నారు. వెస్ట్ మినిస్టర్ ప్యాలెస్‌ను యునెస్కో 1016 సంవత్సరంలోనే ప్రపంచ వారసత్వ ప్రదేశంగా గుర్తించింది. ఈ చారిత్రక భవనంలో జరిగిన సమావేశంలో లేబర్ ఎంపీ వీరేంద్ర శర్మతో పాటు మరో ఏడుగురు ఎంపీలు, ఉన్నత స్థాయి అధికారులు పాల్గొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, నేడు ప్రపంచం అనేక సవాళ్లను ఎదుర్కొంటోంది. హింస, ఉగ్రవాదం, ప్రజల హక్కుల హరణ, ప్రజాస్వామ్యంపై దాడి లాంటి సమస్యలను ప్రపంచం ఎదుర్కొంటోంది. కేవలం ప్రజాస్వామ్యం ద్వారా ప్రజలను శక్తిమంతులను చేయటమే అసలైన పరిష్కారం అని అన్నారు. ఇరు దేశాల మధ్య చారిత్రక సంబంధాలను ఈ సందర్భంగా సీఎం గుర్తు చేశారు. 'ఒకప్పుడు మీ దేశం మా దేశాన్ని పరిపాలించింది. మా కాంగ్రెస్ పార్టీనే మీకు వ్యతిరేకంగా పోరాడింది. అప్పుడు మహాత్మగాంధీ ఎంచుకున్న సత్యం, అహింస, న్యాయ పోరాటమే మీ దేశానికైనా మా దేశానికైనా ఇప్పటికీ మార్గ దర్శకాలు...అన్నారు.

ఇదే సందర్భంగా తన స్వీయ అనుభవాలను సీఎం పంచుకున్నారు. 'నాది గ్రామీణ ప్రాంతం.నేను సామాన్య రైతు బిడ్డను. కేవలం ప్రజాస్వామ్యం వల్లనే నేను ఈ స్థాయికి చేరుకున్నాను. నేనున్న కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్య భావనను నరనరాన జీర్ణించుకున్న పార్టీ. నాకు ఈ అవకాశం వచ్చినట్లే.. దేశంలో ప్రతి ఒక్కరు అభివృద్ధి చెందే అవకాశం ప్రజాస్వామ్యాన్ని పటిష్టం చేస్తేనే సాధ్యమవుతుందని అన్నారు.

## బీఆర్ఎస్‌ను బొందపెట్టి తీరుతాం

- పులి బయటకు వస్తే బోనులో పడేస్తాం
- కెటిఆర్ వ్యాఖ్యలపై రేవంత్ గట్టి కౌంటర్

హైదరాబాద్,జనవరి20(వెలుతురు): వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్‌ను మరింతగా బొందపెట్టడం ఖాయమని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఆ పార్టీకి పార్లమెంట్ ఎన్నికల్లో ఒక్కసీటు కూడా నెట్టే ఛాన్స్ లేదని లండన్ పర్యటనలో ఉన్నారు. అలాగే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీకి గట్టి కౌంటర్ ఇచ్చారు. పులి బయటికొస్తుందని ఇటీవల వ్యాఖ్యలు చేసిన కేటీఆర్‌కు రేవంత్ రెడ్డి తనదైన శైలిలో

మిగతా.. 2లో



## కాంగ్రెస్ వైపు ఎంఐఎం మొగ్గు..!?

- లండన్‌లో సీఎం రేవంత్‌తో అక్బరుద్దీన్ భేటీ
- రాజకీయ చర్చకు దారితీస్తోన్న సమీకరణాలు

హైదరాబాద్,జనవరి20(వెలుతురు): పార్మలెంట్ ఎన్నికలకు ముందు తెలంగాణ రాజకీయాలు మారుతున్నాయి. లండన్ పర్యటనలో ఉన్న సిఎం రేవంత్‌రెడ్డిని ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ కలవడం రాజకీయంగా చర్చకు దారితీస్తోంది. సీఎం రేవంత్ రెడ్డితో అక్బరుద్దీన్ భేటీ

మిగతా.. 2లో



## భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా రింగ్‌రోడ్డు

- వివిధ శాఖలకు బడ్జెట్ కేటాయింపులపై సమీక్ష
- వార్షిక బడ్జెట్ సన్నాహక సమావేశాల్లో భట్టి వెల్లడి

హైదరాబాద్,జనవరి20(వెలుతురు): భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా రీజినల్ రింగ్ రోడ్డు అలైన్‌మెంట్ ఉండాలని రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిలు అధికారులకు సూచించారు. శనివారం రాష్ట్ర సచివాలయంలో నిర్వహించిన 2024-25 వార్షిక బడ్జెట్ సన్నాహక సమావేశంలో వివిధ రోడ్లు, భవనాలు, రైల్వే బ్రిడ్జిలు, సినిమా పరిశ్రమకు సంబంధించిన బడ్జెట్ కేటాయింపుల ప్రతిపాదనలపై ఆ శాఖల ఉన్నతాధికారులతో చర్చించారు. ఇష్టం వచ్చినట్టుగా కాకుండా క్రమపద్ధతిలో ప్రజల అవసరాలకు అనుగుణంగా

మిగతా.. 2లో

## ఆర్‌టీసీ ఉద్యోగుల ప్రమాదబీమా కోటికి పెంపు

- యూనియన్ బ్యాంకుతో ఆర్టీసీ ఒప్పందం

హైదరాబాద్,జనవరి20(వెలుతురు): తమ ఉద్యోగుల జీవితబీమాపై టీఎస్ఆర్‌టీసీ ఒప్పందం చేసుకుంది. ఉద్యోగులకు ప్రమాద బీమా పెంపుపై యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాతో తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ కీలక ఒప్పందం చేసుకుంది. దీంతో రూ.40 లక్షల నుంచి రూ.ఒక కోటికి ప్రమాద బీమా పెరిగింది. హైదరాబాద్ లోని బస్ భవన్‌లో శనివారం ప్రమాద బీమా పెంపుపై టీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్, యూబీఐ సీజీఎం అండ్ జోనల్ హెడ్ భాస్కర్



రావులు ఈ మేరకు ఒప్పందం చేసుకున్నారు. రోడ్డు ప్రమాదాల్లో ఆర్టీసీ ఉద్యోగులు

మిగతా.. 2లో




## రాష్ట్రంలో కరెంట్ బిల్లులు ఎవరూ కట్టవద్దు

- వందమీటర్ల లోతు పాతిపెట్టుడు సంగతి తరవాత
- ముందు వందరోజుల్లో హామీలు అమలు చేయండి
- సోనియా ఇంటికి బిల్లులు పంపండి
- హైదరాబాద్, సికింద్రాబాద్‌నేతల సమీక్షలో కెటిఆర్

హైదరాబాద్,జనవరి20(వెలుతురు): బీఆర్ఎస్‌ను వందమీటర్ల లోపల బొంద పెడ్తానన్న సీఎం రేవంత్ రెడ్డిపై పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విరుచుకుపడ్డారు. తెలంగాణ తెచ్చినందుకా.. తెలంగాణను అభివృద్ధి చేసినందుకా లేక మిమ్మల్ని, మీ దొంగ హామీలను ప్రశ్నిస్తున్నందుకా అని నిలదీశారు. వందమీటర్ల లోపల బీఆర్ఎస్‌ను బొంద పెట్టే సంగతి తర్వాత

మిగతా.. 2లో



## రాష్ట్రంలో కొనసాగిన ఆలయాల పరిశుభ్రత

- హనుమాన్ ఆలయంలో గవర్నర్ తమిళసై శుభ్రత
- భాగ్యలక్ష్మి ఆలయంలో కిషన్ రెడ్డి సతీమణి పరిశుభ్రత

హైదరాబాద్,జనవరి20(వెలుతురు): అయోధ్య ప్రతిష్టాపన దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రధాని మోడీ ఇచ్చిన పిలుపు మేరకు రాష్ట్రంలో ఆలయాల శుభ్రత కొనసాగుతోంది. ఇప్పటికే బిజెపి నేతలు ఆలయాలను శుభ్రం చేశారు. తాజాగా గవర్నర్ తమిళిసై సౌందర్‌రాజన్ , కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సతీమణిలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. గవర్నర్ తమిళసై ఖైరతాబాద్‌లోని హనుమాన్ ఆలయాన్ని

మిగతా.. 2లో

## పౌరసరఫరాల శాఖను నిర్వీర్యం చేశారు..

- అప్పులు చేసి కుప్పగా మార్చారు
- బడ్జెట్ సమీక్షలో డిప్యూటి సిఎం భట్టి



హైదరాబాద్,జనవరి20(వెలుతురు): పదేళ్ల భారాస పాలనలో పౌర సరఫరాల శాఖను నిర్వీర్యం చేశారని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మండిపడ్డారు. అప్పులు, వడ్డీలతో ప్రజలపై భారం మోపారని ఆక్షేపించారు. వార్షిక బడ్జెట్ కసరత్తులో భాగంగా పౌర సరఫరాల శాఖ ప్రతిపాదనలపై ఆ శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో కలిసి ఆయన సమీక్ష నిర్వహించారు. రైతుల నుంచి ప్రతి ధాన్యం గింజ కొనేలా పౌరసరఫరాల శాఖకు నిధులు కేటాయిస్తామని భరోసా ఇచ్చారు. ప్రజాభిప్రాయాలకు అణుగుణంగానే అభివృద్ధి సాగుతుందని స్పష్టం చేశారు. కృష్ణా నదిపై నిర్మించిన ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగించాలన్న ప్రతిపాదనలేవీ తాము చేయలేదని మంత్రి ఉత్తమ్ స్పష్టం చేశారు. ఏపీ సీఎం జగన్‌తో అంటకాగి, కృష్ణా జలాల్లో వాటాను వదులుకున్న చరిత్ర కేసీఆర్‌దేనని వ్యాఖ్యానించారు. ప్రాజెక్టుల పేరుతో రాష్ట్ర ఖజానాను భారాస లూటీ చేసిందని విమర్శించారు. ధనిక రాష్ట్రాన్ని భారాస చేతిలో పెడితే అప్పులపాలు చేశారని, అందుకే ప్రజలు ఆ పార్టీకి వీఆర్ఎస్ ఇచ్చారన్నారు. ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తే కఠినంగా శిక్షిస్తామన్నారు. గతంలో ప్రాజెక్టుల విషయంలో కేసీఆర్, జగన్ మాట్లాడుకున్న విషయాలు ప్రజలకు ఎందుకు చెప్పలేదని ఉత్తమ్ ప్రశ్నించారు.

## ప్రజలకు ఏం కావాలో తెలుసుకునే ప్రయత్నం...

- ప్రజాపాలన దరఖాస్తులను అందుకే తీసుకుంటున్నాం
- కలెక్టరేట్‌లో అభివృద్ధి పనులపై మంత్రుల సమీక్ష

హనుమకొండ,జనవరి20(వెలుతురు): ప్రజలకు ఏం కావాలో తెలుసుకునేందుకే ప్రజా పాలన దరఖాస్తులను తీసుకున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని అభివృద్ధి పనులపై నియోజకవర్గాల వారీగా చర్చించారు. మంత్రులు సీతక్క, కొండా సురేఖలతో కలసి కలెక్టరేట్‌లో వివిధ అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో చేపట్టిన ప్రాజెక్టులపై



చర్చించామన్నారు. ప్రభుత్వ హామీలు, వాటి స్టేటస్‌పై అధికారులతో సమీక్షించినట్లు తెలిపారు. ప్రధానంగా ఇరిగేషన్‌పై దృష్టి సారించామన్నారు. డబుల్ బెడ్రూం స్కీమ్ సంబంధించి భారీగా బిల్స్ పెండింగ్ ఉన్నాయన్నారు. మిషన్ భగీరథ, ఇరిగేషన్ ప్రాజెక్టులను ఎలా పూర్తి చేయాలో అధికారులతో చర్చించా మన్నారు. ప్రజాపాలన దరఖాస్తుల ఆధారంగా సంక్షేమ

మిగతా.. 2లో




## ఈనెల 25న జాతీయ ఓటరు దినోత్సవం

- అదేరోజు జెఎన్‌టియులో అవగాహన సదస్సు
- ముఖ్య అతిథిగా రాష్ట్ర గవర్నర్ తమిళిసై హాజరు
- రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్ వెల్లడి

హైదరాబాద్,జనవరి20(వెలుతురు): రాష్ట్రంలో ఈనెల 25వ తేదీన జాతీయ ఓటర్ల దినోత్సవం జరపడానికి తగిన ఏర్పాట్లు చేయాలని

మిగతా.. 2లో

## కేసీఆర్ పులి కాదు.. దాక్కున్న పిల్లి

- కెటిఆర్ ఫ్యామిటీ పోటీచేసినా ఒక్క సీటు గెలవరు
- టిక్కెట్లు అమ్ముకున్న చరిత్ర బీఆర్ఎస్‌ది
- మాజీ ఎమ్మెల్యే రఘునందన్ రావు ఆరోపణలు

హైదరాబాద్,జనవరి20(వెలుతురు): వచ్చే లోక్ సభ ఎన్నికల్లో కేసీఆర్ ఫ్యామిలీ మొత్తం పోటీ చేసే దమ్ముందా అని బీజేపీ సీనియర్ నేత రఘునందన్ రావు ప్ర శ్నించారు. బీఆర్ఎస్ కు చేతనైతే ఒక్క సీటు తెచ్చుకోవాలని ఓపెన్ చాలెంజ్ చేశారు. మాజీ సీఎం కేసీఆర్‌ను కేటీఆర్ పులి అంటున్నారు.



మిగతా.. 2లో

## భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా రింగ్‌రోడ్డు

మొదటి పేజీ తరువాయి..

ఆమోదయోగ్యంగా ఉండే విధంగా అలైన్‌మెంట్ ఉండాలని సూచించారు. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న రోడ్లు, భవనాల నిర్మాణానికి నిధులు కేటాయిస్తామని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. భూసేకరణకు బ్జడెట్ లో నిధులు కేటాయించాలని, నల్గొండ, హైదరాబాద్ లో కలెక్టరేట్ల నిర్మాణాలు చేపట్టడం, రాష్ట్రంలో ఆర్వోబీలు, ఆర్ యూబీలు, వీయూబీ బ్రిడ్జ్‌ల నిర్మాణానికి రాష్ట్రం నుంచి ఇవ్వాల్సిన నిధులు కేటాయించాలని అధికారులకు ఆదేశించారు. సినిమాటోగ్రఫీ అంశంపై జరిగిన చర్చలో సినిమా పరిశ్రమ అభివృద్ధి కోసం కేటాయించిన భూములను కాపాడాలని అధికారులను ఆదేశించారు. సామాజిక బాధ్యతలో భాగంగా డ్రగ్స్ వంటి మహమ్మారి వ్యసనాల వ్యతిరేక ప్రచారంలో సినిమా సెలబ్రిటీలు పాల్గొనే విధంగా ఒప్పించే ప్రయత్నం చేయాలని తెలిపారు. నంది అవార్డులపై క్యాబినెట్‌లో చర్చించి ఒక నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. సినిమా టికెట్ల కంటే థియేటర్‌లో అమ్మే చిరుతిళ్లకు వందరేట్లు వసూళ్లకు పాల్పడుతున్నారని సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి అధికారులకు ఫిర్యాదు చేశారు. చిత్రపురి కాలనీలో ఎలాట్ల కేటాయింపులో అవకతవకలు జరిగినట్టు ఆరోపణలున్నాయని వాటిపై తగిన సమయంలో నిర్ణయం తీసుకుందామని తెలిపారు.

## ఈనెల 25న జాతీయ ఓటరు దినోత్సవం

మొదటి పేజీ తరువాయి..

అన్ని రాష్ట్రాల, కేంద్రపాలిత ప్రాంతాల ప్రధాన కార్యదర్శులను, రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారులను, జిల్లాల ఎన్నికల అధికారులను కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశించింది. 14 వ జాతీయ ఓటర్ల దినోత్సవాలకు -ఓటింగ్‌కు మించినదేదీ లేదు, నేను తప్పక ఓటేస్తాను అనే అంశాన్ని ఎంపిక చేశారు. కూకట్‌పల్లి జెన్‌టియు ఆడిటోరియంలో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్న ఈకార్యక్రమానికి గవర్నర్ ముఖ్య అతిథిగా హాజరైతారని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్ తెలిపారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఈ కార్యక్రమాల్లో విద్యాసంస్థలు మొదలైనవాటిని కూడా భాగస్వాములను చేయాలని, ఉదయం 11 గంటలకు రాష్ట్ర స్థాయిలో ఎన్నికల ప్రతిజ్ఞ తీసుకునేలా ఏర్పాటు చేయాలని ప్రధాన కార్యదర్శులకు రాసిన లేఖలో కేంద్ర ఎన్నికల సంఘం సూచించింది. బూత్ స్థాయి నుంచి రాష్ట్రవ్యాప్తంగా జాతీయ ఓటరు దినోత్సవాలను నిర్వహించాలని డీఈఓలతో సహా సంబంధిత అధికారులందరికి రాష్ట్ర అధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఈ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎన్నికల సంఘం కార్యక్రమాలపై ఓటర్లకు అవగాహన కల్పించేందుకు ఆయన ఈ మేరకు మార్గదర్శకాలను జారీ చేశారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఓటర్లకు విజ్ఞప్తి చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో విద్యాలయాల్లో డిబేట్లు, డ్రాయింగ్‌లు మొదలైన వాటిలో పోటీలు, అన్ని బహిరంగ ప్రదేశాలలో పోస్టర్లు, బ్యానర్‌లను ప్రదర్శించడం, సెమినార్లు, వెబ్‌నార్లు, ప్రకటనలు, ప్రచారాలు మొదలైనవాటిని నిర్వహించడం వంటివి చేపట్లనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమాల నిర్వహణలో పోస్టల్, రైల్వేలు, పంచాయత్ రాజ్ సంస్థల వంటి ప్రభుత్వ సంస్థలను, సామాజిక సేవా సంస్థలు, ఇతర ప్రజాసంఘాలను కూడా నిమగ్నం చేయాలని సూచించారు. బూత్ లెవల్ అధికారి స్థాయిలో కొత్త ఓటర్లను సత్కరించి, వారికి కొత్త ఓటర్ ఎపిక్ కార్డులు జారీ చేయాలని, ఈ కార్యక్రమాలకు వీలైనంత ఎక్కువ ప్రచారం కల్పించాలన్నారు. పోస్టల్ బ్యాలెట్, పోలింగ్ స్టేషన్లలో కనీస సౌకర్యాలు, ఈవీఎంలు, వీవీప్యాట్‌లు, నైతిక ఓటింగ్, ఓటరు హెల్ప్‌లైన్ యాప్‌లవంటి వాటికి స్థానిక భాషల్లో ప్రచారం కల్పించడానికి సమాచారాన్ని సృజనాత్మకంగా అభివృద్ధి చేయాలనీ, వాట్సాప్ గ్రూపులు, ఇతర సోషల్ మీడియా వేదికల ద్వారా వాటిని ప్రచారం చేయాలన్నారు. ఈ కార్యక్రమాల అమలుకు పోలింగ్ కేంద్రాల వద్ద అవసరమైన ఏర్పాట్లు చేయాలని డీఈవోలందరినీ ఆదేశించారు. ఈసమావేశంలో అదనపు సిఇఒ లోకేష్ కుమార్, సర్ఫరాజ్ అహ్మద్, రోనాల్ రోస్, కలెక్టర్లు అనుదీప్, గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు ఏం కావాలో తెలుసుకునే ప్రయత్నం...

మొదటి పేజీ తరువాయి..

పతకాలు అందజేస్తామన్నారు. రూ.75కోట్లు మేడారం జాతరకు కేటాయించామ న్నారు. మరో రూ.35కోట్ల నిధులు విడుదల చేస్తామని చెప్పారు. రాబోయే బడ్జెట్‌లో వరంగల్ జిల్లాకి ఏం కావాలో పొందుపరుస్తామన్నారు. గత ప్రభుత్వంలో 59జీవో ద్వారా ఆక్రమించుకున్న భూములను పేదలకు ఇస్తామన్నారు. ఇందిరమ్మరాజ్యంలో ప్రజలకు ఏం



కావాలో వాటి సాధనకు పనిచేస్తామన్నారు. కాళోజీ కళాక్షేత్రాన్ని సాధ్యమైనంత త్వరలో కాళోజీ క్షేత్రాన్ని పూర్తి చేస్తామన్నారు. అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్రూం ఇండ్లను పూర్తి చేసి.. ఇందిరమ్మ ఇండ్లు అందజేస్తామన్నారు. ప్రభుత్వ భూమి ఒక్క గజం కూడా వదలమన్నారు. ఎవరు ఆక్రమించినా వెనక్కి తీసుకుంటామన్నారు. మరో మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ ప్రజల కోసం పని చేస్తేనే పరిపాలనకు అర్థమన్నారు. ప్రజా సమస్యలు తెలుసుకొని తీర్చడమే కాంగ్రెస్ లక్ష్యమన్నారు. గత ప్రభుత్వంలో నియోజకవర్గాల్లో వందల కోట్ల పనులకు శంకుస్థాపనలు చేశారు. వాటికి నిధులు సమకూర్చడం భారంగా మారిందని, ఆరు గ్యారెంటీలను తప్పకుండా అమలు చేస్తామన్నారు. ప్రజల కోసం అధికారులు పనిచేయాలని, ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో రాజీపడొద్దని అధికారులకు సూచించామన్నారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన అవినీతిని బయటకు తీస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హెచ్చరించారు. ఉమ్మడి వరంగల్ అభివృద్ధిపై సుదీర్ఘంగా చర్చించినట్లు తెలిపారు. ఇరిగేషన్‌పై మేజర్‌గా, డబుల్ బెడ్రూం ఇళ్ల పరిస్థితిపై కూడా చర్చించామన్నారు. మేడారం మహాజాతరకు 105కోట్లు ఇస్తున్నామన్నారు. యుద్ధప్రాతిపదికన పనులు జరుగుతున్నాయని చెప్పారు. గత ప్రభుత్వానిది ఆర్భటాలు మాత్రమేనని.. వ్యక్తిగత లాభం కోసమే పనులు చేశారని మండిపడ్డారు. నాడు మంత్రులకు కూడా గౌరవం లేదన్నారు. భూ కబ్జాలపై చర్చించినట్లు చెప్పారు. ప్రజల సొమ్మును దుర్వినియోగం కాకుండా చూస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. మాజీ మంత్రి కేటీఆర్‌పై మంత్రి సీతక్క ఆగ్రహం వ్యక్తం చేశారు. వెయ్యి పశువులను తిన్న రాబంధు నీతి కథలు చెప్పినట్టు కేటీఆర్ వ్యవహారం ఉందంటూ వ్యాఖ్యలు చేశారు. సర్పంచ్‌లకు నిధులు ఇవ్వకుండా బీఆర్ఎస్ ప్రభుత్వం గోస పెట్టిందన్నారు. కేటీఆర్ ఇప్పుడు సర్పంచ్‌ల గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. గత ప్రభుత్వం సర్పంచ్‌లను వేధించిందన్నారు. నిధులు మంజూరు చేయకపోవడంతో సర్పంచ్‌లు ఆత్మహత్యలు చేసుకున్నారని తెలిపారు. త్వరలోనే సర్పంచ్‌లకు రావాల్సిన నిధులన్నీ విడుదల చేస్తామని మంత్రి సీతక్క స్పష్టం చేశారు.

## కెసిఆర్ పులి కాదు.. దాక్కున్న పిల్లి

మొదటి పేజీ తరువాయి..

పులి జనాల్లో ఎందుకు ఉంటుంది. అడవిలో ఉంటుందనే విషయం కేటీఆర్ తెలుసుకోవాలని సెటైర్లు వేశారు. కేసీఆర్ పులికాదు, పిల్లి అంతకన్నా కాదు ఎలుక అని రఘునందన్ ఎద్దేవా చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో కేసీఆర్ కుటుంబానికి వాత పెట్టడానికి తెలంగాణ సమాజం సిద్ధంగా ఉందన్నారు. హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడిన రఘునందన్ రావు గెలిచే దమ్ములేకే బీఆర్ఎస్ టికెట్లను సొమ్ముచేసుకుంటున్నరు. మోదీ అంటేనే కేసీఆర్ దూరం.. రేవంత్ అడగ్గానే కేంద్రం ఐపీఎస్ లను ఇచ్చిందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో మెజార్టీ సీట్లు తామే గెలుచుకుంటామన్నారు. మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్ రావు, కవిత, సంతోష్ రావు ఎవరూ పోటీ చేసినా గెలవరన్నారు. బీఆర్ఎస్‌లో పార్టీ కోసం పనిచేసిన వారికి కాకుండా.. రూ.100 కోట్లు ఇచ్చిన వారికే టికెట్లు అమ్ముకుంటున్నారని ఆరోపించారు రఘునందన్ రావు. అధికారం కోల్పోయినా కేటీఆర్ కు అహంకారం తగ్గలేదు. బీజేపీపై అబద్దాలు ప్రచారం చేస్తున్నరు. మెదక్ లో బీజేపీ ఉందో.. లేదో.. హరీశ్రావుకు పార్ల మెంట్ ఎన్నికల్లో ప్రజలు చూపిస్తరు. గతంలో కేసీఆర్, చంద్రబాబు కుమ్మక్కయ్యారు. నీటి ఒప్పందాలపై ఆనాడు కుట్ర చేయలేదా కృష్ణా నీటి ఒప్పందాలపై సంతకం చేసిందెవరు. బీజేపీని బద్నాం చేసే ప్రయత్నం చేస్తున్నరు. మోటార్లకు మీటర్లు అంటూ దుష్ప్రచారం చేశారు. రాష్ట్రంలోని ఐదు పార్టీలూ కలిసి పోటీ చేయాలని రఘునందన్ సవాల్ విసిరారు.

లోక్ సభ ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటుతుందని ఆ పార్టీ నేత రఘునందన్ రావు అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మెజార్టీ సీట్లు గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్ రావు, కవిత, సంతోష్ రావు ఎవరు పోటీ చేసినా గెలవరని పేర్కొన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ బిగ్ జీరోగా నిలవనుందని జోస్యం చెప్పారు. మాజీ మంత్రి హరీశ్ రావుపై రఘునందన్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో ప్రధాని మోదీ తెలంగాణ వస్తే అప్పటి సీఎం కేసీఆర్ పదిసార్లు మొహం చాటేశారని రఘునందన్ రావు గుర్తుచేశారు. తెలంగాణ ప్రయోజనాల కోసం కొత్త సీఎం రేవంత్ రెడ్డి ప్రధాని మోదీని కలిశారని గుర్తుచేశారు. మాజీ సీఎం కేసీఆర్‌ను కేటీఆర్ పులి అంటున్నారు. పులి జనాల్లో ఎందుకు ఉంటుంది, అడవిలో ఉంటుందనే విషయం కేటీఆర్ తెలుసుకోవాలని సెటైర్లు వేశారు. కేసీఆర్ పులి కాదు, పిల్లి అంతకన్నా కాదు ఎలుక అని రఘునందన్ ఎద్దేవా చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో కేసీఆర్ కుటుంబానికి వాత పెట్టడానికి తెలంగాణ సమాజం సిద్ధంగా ఉందన్నారు. కృష్ణా జలాల నీటిలో 299 టీఎంసీలకు ఒప్పందం చేసుకుంది అప్పటి సీఎం కేసీఆర్ కాదా అని రఘునందన్ రావు ప్రశ్నించారు. అన్యాయం జరిగితే అఖిలపక్షాన్ని ఢిల్లీకి ఎందుకు తీసుకెళ్లలేదు అని అడిగారు. ఎన్నికల సమయంలోనే హరీశ్ రావుకు మోటార్లకు మీటర్లు గుర్తొస్తాయని మండిపడ్డారు. 1998లో మెదక్ పార్లమెంట్ స్థానాన్ని బీజేపీ గెలిచిన విషయం హరీష్ గుర్తుంచుకోవాలని సూచించారు.

పార్టీ కోసం పనిచేసిన వారికి కాకుండా కోట్లు ఉన్న వారికే బీఆర్ఎస్ పార్టీ లోక్ సభ టికెట్లను కేటాయిస్తుందని రఘునందన్ రావు తీవ్ర విమర్శలు చేశారు. శ్రీకాంతాచారి తల్లి శంకరమ్మకు లోక్ సభ సీటు ఇవ్వగలరా అని కేటీఆర్‌ను ప్రశ్నించారు. వంద కోట్లకు లోక్ సభ సీట్లు అమ్ముకున్న చరిత్ర మీ పార్టీది అని తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు.

## రాష్ట్రంలో కరెంట్ బిల్లులు ఎవరూ కట్టవద్దు...

మొదటి పేజీ తరువాయి..

చూసుకుందాం కానీ, వంద రోజుల్లో నెరవేరుస్తామన్న హామీల సంగతేంటి రేవంత్ రెడ్డి అని ప్రశ్నించారు. హైదరాబాద్, సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గాల సన్నాహక సమావేశంలో కేటీఆర్ ప్రసంగించారు. రేవంత్ రెడ్డి లాంటి అహంకార నాయకులను టీఆర్ఎస్ పార్టీ తన ప్రస్థానంలో చాలామందిని చూసిందని వెల్లడించారు. మఖలో పుట్టి పుబ్బలో పోయే పార్టీ అని మీలాంటోళ్లు చాలామంది నీలిగిన్రు. అయినా రెండున్నర దశాబ్దాల పాటు నిలబడి, నీలాంటి వాళ్లను మట్టికరిపించిందన్నారు. 'పార్లమెంట్ ఎన్నికల తర్వాత కాంగ్రెస్, బీజేపీలు కలిసిపోతాయన్నారు. రేవంత్.. కాంగ్రెస్ పార్టీలో ఏక్ నాథ్ షిండేగా మారుతాడు. రేవంత్ రక్తం అంత బీజేపీదే. ఇక్కడ చోటా మోదీగా రేవంత్ రెడ్డి మారిండు. గతంలో అదానీ గురించి అడ్డగోలుగా మాట్లాడిన రేవంత్ రెడ్డి.. ఈరోజు అదానీ కోసం వెంటపడుతున్నాడు. స్విట్జర్లాండ్‌లో రేవంత్ రెడ్డి అదానీతో అలైబలై చేసుకున్నాడు. అదానీ-రేవంత్ రెడ్డి ఒప్పందాల అసలు లొగుట్టు బయటపెట్టాలి. రాహుల్ గాంధీ ఏమో అదానీ గురించి వ్యతిరేకంగా మాట్లాడితే.. ఈ రోజు రేవంత్ రెడ్డి అదానీ కోసం అర్రులు చేస్తున్నాడు. డబుల్ ఇంజన్ అంటే అదానీ, ప్రధాని అని వ్యాఖ్యానించిన రేవంత్.. ఇప్పుడు ట్రిపుల్ ఇంజన్‌గా మారిండు. ఈ జనవరి నెల కరెంటు బిల్లులు ప్రజలు ఎవరూ కట్టవద్దు. ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఉచిత విద్యుత్ పథకం గృహజ్యోతి హామీని నెరవేర్చే దాకా బిల్లులు కట్టొద్దు. స్వయంగా ముఖ్యమంత్రి.. కాంగ్రెస్ పార్టీ నాయకులు చెప్పినట్లుగానే ఉచిత విద్యుత్ కోసం డిమాండ్ చేయాలి. కరెంటు బిల్లులు అడిగితే అధికారులకు ముఖ్యమంత్రి మాటలను చూపించాలి. సోనియా గాంధీ బిల్లు కడుతుందని ముఖ్యమంత్రి ఎన్నికల అప్పుడు చెప్పిండు. కరెంటు బిల్లు ప్రతులను సోనియా గాంధీ ఇంటికి,10 జన్‌పథ్‌కు పంపించాలి. హైదరాబాద్ నగరంలో ఉన్న ప్రతి ఒక్క మీటర్‌కి గృహజ్యోతి పథకం కింద ఉచిత విద్యుత్ అందించాలి. గృహ జ్యోతి కార్యక్రమాన్ని వెంటనే అమలు చేయాలి.. ఇందులో కిరాయి ఇండ్లలో ఉండే వాళ్లకు కూడా ఉచిత విద్యుత్ ఇవ్వాలి. మహాలక్ష్మి కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్క మహిళకు రూ.2500 వెంటనే ఇవ్వాలి. ఇచ్చిన హామీలను తప్పించుకోవడానికి కాంగ్రెస్ చూస్తే వదిలిపెట్టే పరిస్థితి లేదు. బీజేపీతో బీఆర్ఎస్‌కు ఏరోజు పొత్తు లేదు.. భవిష్యత్తులోనూ ఉండదు. కేంద్ర మంత్రిగా కిషన్ రెడ్డి సికింద్రాబాద్‌కు గత ఐదేండ్లలో ఏం చేసిండో చెప్పాలన్నారు. కేసీఆర్ ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కడితే, కిషన్ రెడ్డి సీతాఫల్ మండి రైల్వే స్టేషన్‌లో లిఫ్ట్‌లను జాతికి అకింతం చేశారు. ఇదే అయన చేసిన అతిపెద్ద పని. బీఆర్ఎస్ కేసీఆర్ ఆధ్వర్యంలో 36 ఫ్లై ఓవర్లు కడితే.. ఉప్పల్, అంబర్‌పేట ఫ్లై ఓవర్లు సంవత్సరాలైనా కట్టలేక చేతులెత్తేశారని మండిపడ్డారు. రాష్ట్రంలో బీజేపీని అడ్డుకున్నది ముమ్మాటికి బీఆర్ఎస్ పార్టీనే. బీఆర్ఎస్ వల్లే బీజేపీ సీనియర్ నాయకులు హైదరాబాద్‌లోని పలు నియోజకవర్గాల్లో పోటీకి వెనుకంజ వేశారు. అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు కేవలం ఒక స్పీడ్ బ్రేకర్ మాత్రమే అని గుర్తుంచుకోవాలి. ఓడినా గెలిచినా బీఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ ప్రజాపక్షమే. కేవలం 50 రోజుల కాంగ్రెస్ పాలనలో ఆటో డ్రైవర్ల నుంచి మొదలుకొని అనేకమంది ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వచ్చింది. రైతన్నలకు రైతుబంధు అందడం లేదు. మహిళలకు వాగ్దానం చేసిన రూ.2500 రావడం లేదు. ఇచ్చిన హామీలు ఏవీ నెరవేర్చకుండా కాంగ్రెస్ పార్టీ తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నది. కాంగ్రెస్ ఇచ్చింది ఆరు గ్యారెంటీలు కాదు 420 హామీలు అని ప్రజలు గుర్తుంచుకోవాలి. వివిధ డిక్లరేషన్ల పేరుతో ఇచ్చిన ప్రతి ఒక్క హామీని కాంగ్రెస్ పార్టీ అమలు చేసేదాకా వెంటాడుతాం' అని కేటీఆర్ అన్నారు.

## రాష్ట్రంలో కొనసాగిన ఆలయాల పరిశుభ్రత

మొదటి పేజీ తరువాయి..

సందర్శించి,ఆలయ ప్రాంగణాన్ని శుభ్రం చేశారు. అనంతరం లక్ష్మణ సమేత సీతారాములను దర్శించుకున్నారు. నవగ్రహ ప్రదక్షిణ చేశారు. అలాగే పాతబస్తీ భాగ్యలక్ష్మి ఆలయాన్ని కిషన్ రెడ్డి సతీమణి శుభ్రం చేశారు. చీపురుపట్టి ఆమె ఊడ్చారు. మోడీ వల్లనే ఇవాళ అయోధ్య ఆలయం సాకారం అయ్యిందని అన్నారు. ఈ నెల 22న అయోధ్య రామ మందిర ప్రారంభోత్సవం నేపథ్యంలో దేశంలో ఉన్న అన్ని ఆలయాను శుభ్రం చేయాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో హనుమాన్ ఆలయంలో స్వచ్ఛ అభియాన్ చేపట్టారు. అయోధ్యలో శ్రీరామమందిరం ప్రాణ ప్రతిష్ట సందర్భంగా దేశవ్యాప్తంగా ఉన్న ఆలయాలను శుభ్రం చేయాలని దేశ ప్రజలను ప్రధాని మోదీ అభ్యర్థించారు. జనవరి 22 నాటికి దేశంలోని అన్ని పుణ్యక్షేత్రాలు, దేవాలయాలను శుభ్రం చేయాలని, స్వచ్ఛతా



ప్రచారాన్ని నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా ఈ నెల 12న మహారాష్ట్రలోని నాసిక్‌లో పర్యటించిన ప్రధాని.. శ్రీ కాలారామ్ ఆలయాన్ని శుభ్రం చేసిన విషయం తెలిసిందే.

## ఆర్‌టీసీ ఉద్యోగుల ప్రమాదబీమా కోటికి పెంపు

మొదటి పేజీ తరువాయి..

అకాల మరణం చెందినా, శాశ్వతంగా దివ్యాంగులైన సిబ్బందికి ఈ ప్రమాద బీమా వర్తించనుంది. దీన్నంతటిని యూబీఐ సూపర్ శాలరీ సేవింగ్ అకౌంట్ కింద రూ.కోటి ప్రమాద బీమాను అందించనున్నారు. అలాగే రూపే కార్డు ద్వారా మరో రూ.12 లక్షల వరకు బీమా వర్తిస్తుంది. అయితే ఇందు కోసం ఎలాంటి ప్రీమియం చెల్లించకుండానే మొత్తంగా రూ.1.12 కోట్ల వరకు ప్రమాద బీమాను యూబీఐ సహకారంతో బాధిత కుటుంబాలకు ఆర్టీసీ సంస్థ అందించనుంది. పెరిగిన ప్రమాద భీమా ఫిబ్రవరి 1 వ తేది నుంచి అమల్లోకి రానుంది. ఎలాంటి ప్రీమియం చెల్లింపు లేకుండా రూ.1.12 కోట్ల వరకు ప్రమాద బీమాను పెంచడం శుభపరిణామన్నారు టీఎస్‌ఆర్‌టీసీ ఎండీ వీసీ సజ్జనర్. ప్రమాద బీమాను పెంచాలని కోరగానే అంగీకరించిన యూబీఐ ఉన్నతాధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రమాద బీమా పెంపు అంశాన్ని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్వాగతించారని, ఇది సిబ్బందికి ఎంతో మేలు చేకూరుస్తుందని అభిప్రాయపడ్డారు. యూబీఐ సూపర్ శాలరీ సేవింగ్ అకౌంట్ కింద రోడ్డు ప్రమాదాల్లో మరణించిన 12 మంది సిబ్బంది కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.40 లక్షల చొప్పున అందజేశామని తెలిపారు. ఉద్యోగుల సంక్షేమానికి సంస్థ అధిక ప్రాధాన్యతనిస్తున్నట్లు సజ్జనార్ గుర్తు చేశారు. ఇదిలావుంటే, గతంలో శాలరీ శ్లాబులతో ప్రమాద బీమా ఇచ్చేవారు. ఈ కొత్త ఒప్పందంలో శాలరీ శ్లాబులతో సంబంధం లేకుండా ప్రతి ఒక్క సిబ్బందికి రూ.ఒక కోటి ప్రమాద బీమా వర్తిస్తుంది. రూపే కార్డు ఉంటే మరో రూ.12 లక్షల బీమా అందుతుంది. సిబ్బంది, ఉద్యోగుల శాలరీ అకౌంట్స్‌ను రెండేళ్ల క్రితం యూబీఐకి టీఎస్ఆర్టీసీ యాజమాన్యం మార్చింది. ఈ ఖాతా ద్వారా ఉచిత ప్రమాద బీమా సౌకర్యం లభిస్తోంది.

## బిఆర్ఎస్‌ను బొందపెట్టి తీరుతాం

మొదటి పేజీ తరువాయి..

సమాధానం ఇచ్చారు. పులి బయటికి వస్తే బోనులో వేసి చెట్టుకు వేళాడదీస్తామని రేవంత్ వ్యాఖ్యలు చేశారు. తెలంగాణకు పెట్టుబడులు తీసుకు రావడంలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రస్తుతం లండన్‌లో పర్యటిస్తున్నారు. ఈ క్రమంలోనే శు క్రవారం పలు కంపెనీలతో ఒప్పందాలు కుదుర్చుకున్నారు. ఆ తర్వాత అక్కడ ఉన్న తెలంగాణ వ్యక్తులు, కాంగ్రెస్ అభిమానులతో రేవంత్ భేటీ అయ్యారు. ఆ నేపథ్యంలోనే రేవంత్ రెడ్డి లోక్‌సభ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ పార్టీ చుద్దామన్నా కూడా కనిపించదని వ్యాఖ్యానించారు. అంతేకాదు వచ్చే అసెంబ్లీ ఎన్నికల సమయానికి రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ గుర్తే ఉండదని రేవంత్ అన్నారు. కేసీఆర్‌ను పులితో పోల్చిన కేటీఆర్ వ్యాఖ్యల నేపథ్యంలో రేవంత్ రెడ్డి లండన్ వేదికగా స్పందించారు. ఒక్క ఎన్నిక విషయంలోనే బీఆర్ఎస్ నేతలు బొక్కబోర్లా పడ్డారని ఎద్దేవా చేశారు. అయినప్పటికీ బీఆర్ఎస్ నేతలకు మాత్రం అహంకారం తగ్గలేదన్నారు. వారి గర్వం, అహంకారం తగ్గించే బాధ్యత తనదేనని రేవంత్ రెడ్డి అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఓటమిపాలైన తర్వాత వారికి భయం పట్టుకుని ఇలా మాట్లాడుతున్నారని రేవంత్ రెడ్డి అన్నారు.

## కాంగ్రెస్ వైపు ఎంఐఎం మొగ్గు..!?

మొదటి పేజీ తరువాయి..

కావడం తెలంగాణ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. లండన్ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్‌రెడ్డిని అక్బరుద్దీన్ కలవడం పట్ల రకరకాల ఊహాగానాలు వినిపిస్తున్నాయి. బొటాబోటీ మెజార్టీ ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడైనా కూలిపోవచ్చంటూ ప్రతిపక్షాలు హెచ్చరిక వ్యాఖ్యలు చేస్తున్న నేపథ్యంలో రేవంత్ రెడ్డిని ఎంఐఎం నేత అక్బరుద్దీన్ కలవడం సహజంగానే కాంగ్రెస్, ఎంఐఎంలు పరస్పరం కలిసి నడుస్తాయన్న చర్చలను రేకెత్తించింది. ప్రస్తుతం అసెంబ్లీలో 119స్థానాల్లో కాంగ్రెస్‌కు 64, మిత్రపక్షం సీపీఐకి 1 స్థానం, ఎంఐఎంకు 7, బీజేపీకి 8, బీఆరెస్‌కు 39స్థానాలున్నాయి. బీఆరెస్, బీజేపీలు ప్రభుత్వాన్ని పడగొట్టే క్రమంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఎవరైనా చేజారినా రేవంత్ ప్రభుత్వం మైనార్టీలో పడే అవకాశముంది. అలాంటి పరిస్థితుల్లో ఎంఐఎం మద్దతు కీలకంగా మారనుంది. సాధారణంగా మజ్లిస్ వ్యూహం అధికార పార్టీతో ఇచ్చిపుచ్చుకునే ధోరణిలో ఉండటం. కాంగ్రెస్ తోనూ అలాగే ఉంటుంది. అసెంబ్లీలో ప్రజా సమస్యలపై మాట్లాడేటప్పుడు మొహమాటాలు పెట్టుకోరు. ఏ స్థాయిలో అవకాశం వస్తే ఆ స్థాయిలో నిలదీస్తారు. కానీ బయట రాజకీయం మాత్రం భిన్నంగా ఉంటుంది. మజ్లిస్ పాతబస్తీలో తమ బేస్ ను కాపాడుకోవడానికి ప్రయత్నిస్తుంది. అందుకే తెలంగాణ అధికార పార్టీతో సన్నిహితంగా ఉండి.. పాతబస్తీలోకి అడుగు పెట్టకుండా చూసు కుంటుంది. మిగతా తెలంగాణ మొత్తం ఆ పార్టకి మద్దతుగా ఉంటుంది. బీఆర్ఎస్ పార్టీకి అలాగే మద్దతుగా నిలిచింది. కేసీఆర్ మళ్లీ సీఎం అవడానికి చాలా మద్దతు ఇచ్చింది. కానీ కాంగ్రెస్ విజయం సాధించింది. ఇప్పుడు పార్లమెంట్ ఎన్నికలు రానున్నాయి. బీఆర్ఎస్ పాత్ర పరిమితంగా కనిపిస్తోంది. జాతీయ స్థాయిలో పోటీ చేయాలన్న ప్రయత్నాలు అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమితో గల్లంతు అయ్యాయి. ఇప్పుడు మజ్లిస్ కు కాంగ్రెస్ తో సన్నిహితంగా ఉండటమే కీలకం. అసెంబ్లీ ఎన్నికల్లో మజ్లిస్ ప్రచారం చేసినా ముస్లిం వర్గాలు బీఆర్ఎస్ వైపు కాకుండా కాంగ్రెస్ వైపు మొగ్గారని ఓటింగ్ సరళిని బట్టి అర్థమవుతుంది. అదిగాక బీజేపీకి వ్యతిరేకంగా జాతీయ స్థాయిలో కాంగ్రెస్ పోరాడుతుంది. ఇండియా కూటమిని ముందుండి నడిపిస్తుంది. జాతీయ రాజకీయాలు బీజేపీ నేతృత్వంలోని ఎన్‌డీఏ, కాంగ్రెస్ సారథ్యంలోని ఇండియా కూటమిలు అన్నట్లుగా సాగుతున్నాయి. ఈ క్రమంలో రాష్ట్రంలో బీఆరెస్, ఎంఐఎంలు ఏదో ఒక పక్షంకు ఎన్నికల ముందు లేదా తర్వాతా మద్దతునివ్వక తప్పని పరిస్థితి తలెత్తవచ్చు. లోక్‌సభ ఎన్నికల్లోనూ కాంగ్రెస్, బీజేపీ, బీఆరెస్‌ల మధ్య రాష్ట్రంలో త్రిముఖ పోటీ సాగనుంది. ఇంకోవైపు బీజేపీ, బీఆరెస్‌లు లోపాయి అవగాహనకు రావచ్చన్న ప్రచారం కూడా వినిపిస్తున్నది. తెలంగాణలో అధికార పార్టీగా కాంగ్రెస్ మెజార్టీ సీట్లు గెలుచుకుని అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపు గాలి వాటం కాదని చాటల్సిన అవసరముంది. ఇటు రాష్ట్రంలోనూ, అటు జాతీయ స్థాయిలోనూ కాంగ్రెస్ విజయానికి మైనార్టీ ఓటర్ల అండ కూడా అవసరమే. ఎంఐఎంకు కూడా బీజేపీ ఓటమే ప్రధాన లక్ష్యమంటుంది. అందుకు పరస్పర రాజకీయ ప్రయోజనాల నేపథ్యంలో కాంగ్రెస్, ఎంఐఎంలు భవిష్యత్తు రాజకీయాల్లో కలిసి సాగాలన్న ఆలోచనకు రావచ్చని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో రేవంత్, అక్బరుద్దీన్‌ల భేటీ జరిగి ఉండవచ్చని, రానున్న లోక్ సభ ఎన్నికల్లో ఆ రెండు పార్టీలు కలిసి సాగినా ఆశ్చర్యం లేదన్న ప్రచారం సాగుతున్నది. అయితే మజ్లిస్ ఎప్పుడూ ఏ కూటమిలో నేరుగా చేరదు.. తెర వెనుక సహకారంకు మాత్రమే పరిమిత మవుతుంది. సీఎం రేవంత్ రెడ్డి, ఎంఐఎం శాసన సభ పక్ష నేత అక్బరుద్ధీన్ ఒవైసీలు లండన్ నగరంలో పర్యటించారు. లండన్ షార్ద్ ను సందర్శించారు. అక్కడ నుండి లండన్ అర్బన్ లేఔట్, అభివృద్ధిని ఏరియల్ వ్యూ ద్వారా పరిశీలించారు. 72 అంతస్తుల పైభాగంలో, 309 మీటర్ల పొడవు ఎత్తు నుండి , నిండుగా ఉన్న థేమ్స్ నది లండన్ ఉత్తరం వైపు ప్రాచీన నగరంతో ఆధునిక పశ్చిమ భాగాన్ని ఎలా కలుపుతుందో పరిశీలించారు. హైదరాబాద్ నగర అభివృద్ధి, మూసీ రివర్ అభివృద్ధి చర్యల కోణంలోనే ఈ పరిశీలన చేశారు. అయితే దీని వెనుక రాజకీయం ఉందనే ప్రచారం సాగుతోంది.

## ఫార్చ్యూన్ హోటల్‌లో భారీ సెక్స్ రాకెట్

### దాడి చేసి పట్టుకున్న పోలీసులు

హైదరాబాద్,జనవరి20(వెలుతురు): హైదరాబాద్ అబిడ్స్‌లో హైటెక్ సెక్స్ రాకెట్ ముఠాను పోలీసులు అరెస్ట్ చేశారు. అబిడ్స్ ఫార్చ్యూన్ హోటల్లో సలువడి అఖిల్ పహిల్వాన్ ఆధ్వర్యంలో ఈ వ్యభిచారం జరుగుతున్నట్లు తెలుస్తోంది. 16 మంది వెస్ట్ బెంగాల్ అమ్మాయిలను ఫార్చ్యూన్ హోటల్లో 25 రోజులుగా వ్యభిచారం చేయిస్తున్నట్లు గుర్తించారు పోలీసులు. ఎలాంటి ప్రూఫ్స్ లేకుండా 25 రోజులుగా అమ్మాయిలు హోటల్లో



ఉంటున్నారు. ఫార్చ్యూన్ హోటల్ లో 25 రూములలో 16 రూములను వ్యభిచారం కోసం ఉపయోగిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. టాస్క్ పోర్స్ తనిఖీల్లో 16 మంది అమ్మాయిలను ఆరుగురు కస్టమర్లను ఇద్దరు ఆర్గనైజర్లను పోలీసులు పట్టుకున్నారు. 22 సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. అఖిల్ పహిల్వాన్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీసుల విచారణలో కొత్త విషయాలు బయటకొస్తున్నాయి. అఖిల్ పహిల్వాన్ కు సినీ ప్రముఖులకు అమ్మాయిలను సప్లై చేస్తున్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. అఖిలేష్ పూర్వ ట్రాక్ రికార్డును పోలీసులు బయటకు తీశారు.

అఖిలేష్ మొబైల్ ఫోన్లో జాతీయ, అంతర్జాతీయ వ్యభిచారం ముఠా నిర్వాహకుల ఫోన్ నెంబర్లు ఉన్నట్లు గుర్తించారు. రోజుకి 20 నుంచి 30 కాల్స్ నిర్వాహకులతో మాట్లాడుతున్నట్లు తేలింది. ఈ కేసులో సలువడి అఖిలేష్, పక్కల రఘుపతి, అభిషేక్ బాటి, కేశవ్ వ్యాస్, అబ్దుల్ ఖలీద్, సంతోష్‌లను పోలీసులు అరెస్ట్ చేసి విచారిస్తున్నారు.

గత కొంతకాలంగా కోల్‌కతా నుంచి యువతులను తీసుకొచ్చి గుట్టు చప్పుడు కాకుండా వ్యభిచారం నిర్వహిస్తోన్న ఫార్చ్యూన్ లాడ్జిపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించారు. యజమాని అఖిల్, మేనేజర్ రఘుపతి, పట్టుబడిన అమ్మాయిలతో పాటు విటులను అరెస్టు చేసి కోర్టు ఆదేశాలమేరకు చర్లపల్లి జైలుకు తరలించినట్టు పోలీసులు తెలిపారు.



## బిజెపి జిల్లా అధ్యక్షుడిని సన్మానించిన కోణం విట్టల్

**వెలుతురు నారాయణఖేడ్ జనవరి 20 :**
మెదక్ జిల్లా :- నారాయణఖేడ్ నియోజకవర్గం శంకరంపేట్... మెదక్ జిల్లా బిజెపి అధ్యక్షులుగా రెండవసారి నియమితులైన గడ్డం శ్రీనివాస్ ను శనివారం పెద్ద శంకరంపేట మండల బిజెపి అధ్యక్షులు కోణం విట్టల్ శాలువాతో సన్మానించారు.. మెదక్ జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులుగా రెండవసారి గడ్డం శ్రీనివాస్ ను నియమించినందుకు తెలంగాణ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కేంద్ర మంత్రివర్యులు కిషన్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామన్నారు.. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మెదక్ జిల్లాలో భారతీయ జనతా పార్టీ పటిష్టత కోసం.. బూత్ స్థాయిలో పార్టీని బలోపేతం చేయడం కోసం తమ వంతు కృషి చేస్తామన్నారు... ఆయన వెంట మండల బిజెపి ప్రధాన కార్యదర్శి మంగళ కృష్ణ నాయకులు సుభాష్ నాయక్ తదితరులు ఉన్నారు.

## 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు కొత్తగా ఓటరుగా నమోదు కోసం దరఖాస్తు చేసుకోవాలి

**- ఎంపిటిసి బెదురు తిరుపతి**

**నంగునూర్ మండలం, వెలుతురు జనవరి21:**
నంగునూర్ మండలం సిద్దన్నపేట గ్రామంలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు కొత్త ఓటింగ్ నమోదు కోసం దరఖాస్తు చేసుకోవాలి ఎంపిటిసి బెదురు తిరుపతి



మాట్లాడుతు జనవరి 1 2024 నాటికి 18 ఏండ్లు నిండేవారు కొత్తగా ఓటు నమోదుకు అర్హులని ఎన్నికల సంఘం పేర్కొందని త్వరలోనే పంచాయతీ మండల జిల్లా పరిషత్ పురపాలికలతో పాటు లోక్‌సభ ఎన్నికలు జరుగనున్నాయి. దాంతో కేంద్ర ఎన్నికల సంఘం ఓటర్ల జాబితా సవరణ చేపట్టేందుకు సిద్ధమైంది.


ఇందులో భాగంగా 2024 జనవరి ఒకటో తేదీ నాటికి 18 ఏండ్లు నిండే వారు ఓటురుగా నమోదు చేసుకునేందుకు అవకాశం కల్పించింది. ఓటర్ల నమోదుతోపాటు బోగస్ ఓట్ల తొలగింపు చిరునామా మార్పు చేసుకోవచ్చు. ఓటు నమోదుపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు భవాని లావణ్య గ్రామ నాయకులు బొల్లు సారయ్య నకిర్త ఎల్లం ఆదినారాయణ యువకులు బోల్లు సంపత్ నాంపల్లి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్య బాధితునికి ఆర్థిక సహాయం

**బాధితుని తల్లిదండ్రులకు చెక్కు అందజేసిన ఆవుల రాజిరెడ్డి**

**కుల్చారం, జనవరి 20 (వెలుతురు న్యూస్):**
మెదక్ జిల్లా కొల్చారం మండలం రంగంపేట గ్రామానికి చెందిన ఊరడి రామ్ అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ఇటీవల నిమ్స్ హాస్పిటల్లో చికిత్స పొందు



తున్నాడు. కాగా బాధితుని తల్లిదండ్రులు హాస్పిటల్ బిల్లులు కట్టలేక కొల్చారం మండల కాంగ్రెస్ నాయకుల సహకారంతో నర్సాపూర్ కాంగ్రెస్ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి సహాయం కోరారు. ఆవుల రాజిరెడ్డి వెంటనే సానుకూలంగా స్పందించి మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రి కొండా సురేఖను సంప్రదించి బాధితునికి లక్ష 25 వేల ఎల్ఓసి చెక్కును మంజూరు చేయించారు. సంబంధిత చెక్కును శనివారం నర్సాపూర్ కాంగ్రెస్ క్యాంపు కార్యాలయంలో ఆవుల రాజిరెడ్డి కొల్చారం మండల కాంగ్రెస్



నాయకులతో కలిసి బాధితుని తల్లిదండ్రులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగుల గారి మల్లేశం గౌడ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు దేవన్నగారి శేఖర్, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ముత్యంగారి గోవర్ధన్, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గంగసాని మహేశ్వర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ ట్రెజరర్ చందాపురం మధుసూదన్ రెడ్డి, రంగంపేట గ్రామ శాఖ అధ్యక్షులు గొండా కృష్ణ, నాయకులు వెంకట్ గౌడ్, అల్లి చందు, బీరప్ప, సాయి తదితరులు పాల్గొన్నారు.





## శ్రీరామ దివ్య వైభవం పుస్తక ఆవిష్కరణ

**హైదరాబాద్ వెలుతురు జనవరి 20:**
అయోధ్యలో జరిగే శ్రీ రామ విగ్రహ ప్రాణప్రతిష్టని పురస్కరించు కొని శ్రీ గీతా ఫౌండేషన్ మరియు లక్ష్య సాధన ఫౌండేషన్ సంయుక్తంగా శ్రీ త్యాగరాయ గానసభలో తేదీ 20-01-2023 నాడు టీవీ ఉదయం నిర్వహించిన " శ్రీ రామ దివ్య వైభవం " వంద మంది కవులు కవితా సంపుటి ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ జయరాములు మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ గారు చేయడం చాలా సంతోషం ప్రపంచం మొత్తం మీద అయోధ్య వైపు చూస్తోంది మోడీ గారి నాయకత్వంలో ఇది జరగడం సంతోషం ప్రపంచం మొత్తం భారతదేశం వైపు చూస్తుంది మోదీ,రామ రెండు అక్షరాలు ప్రపంచవ్యాప్తంగా వినిపిస్తుంది గంటా మనోహర్ రెడ్డి, ప్రముఖ కవి, అతిధులుగా విచ్చేసారు. వారు మాట్లాడుతు శ్రీ రాముని ఆదర్శ మూర్తిగా కొనియాడుతూ ఆయన గుణ గణాలను వివిధ కోణాలలో ఆవిష్కరించారు.

సభకి అధ్యక్షత వహించిన రామకృష్ణ చంద్రమౌళి, ప్రముఖ



కవి,విశ్లేషకులు తన ప్రసంగంలో ఈ పుస్తక ప్రాముఖ్యత వివరిస్తూ ప్రధాని నరేంద్ర మోడీ కి పుస్తక ప్రతులను అందజేసే ప్రయత్నంలో ఉన్నామని తత్వారా ఆ అయోధ్య రామునిపై తెలుగు వారికి గల భక్తి ప్రపత్తులు ప్రధాని దృష్టికి తీసుకు పోవచ్చని తెలిపారు. తెలుగు భాషా చైతన్య సమితి అధ్యక్షుడు పి. బడేసాబ్ మాట్లాడు తు రాముని గురించి పీతృ వాక పాలన అన్నదమ్ముల అనుబంధం కుటుంబ వ్యవస్థ రామాయణం లో ఉటుంది అని అన్నారు మార్చి చివరి వారం లో అయోధ్యలో1000మంది కవులతో కవి సమ్మేళనం నిర్వహిస్తామని అన్నారు రాజు మాట్లాడుతూరాముని వంటి ఆదర్స వంతుడు లోకం లేరు అని మోడీ భారత్ జాతీకి ఆదర్శమని అన్నారు.

ఈ కార్యక్రమంలో యోగేష్ ప్రభు, డాక్టర్ బద్రీనాథ్ సిపి రెడ్డి అంజనీ కుమారి, జే.వి.కుమార్,ప్రవీణ్, రాధా కుసుమ, సోమ యాజుల ప్రసాద్, నాగేశ్వర రావు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని సభను విజయ వంతం చేసారు.

## శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి, శ్రీ రామ సాయి ఆలయాన్ని శుద్ధి చేసిన మహిళలు, దేవాలయ కమిటీ..

**అయోధ్య రాముని విగ్రహా ప్రాణ ప్రతిష్ట ప్రతి హిందువుకు పండగ లాంటిది.**

**కరీంనగర్ వెలుతురు జనవరి 20:**
ప్రధాని మోదీ మేరకు కరీంనగర్ నగరపాలక సంస్థ 8వ డివిజన్ అలుగునూర్ లోనీ శ్రీ వెంకటేశ్వర కాలనీలో గల శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి, శ్రీ రామ సాయి దేవాలయాన్ని దేవాలయ కమిటీ ప్రతినిధులు, స్థానిక మహిళలు శుద్ధి చేశారు. దేవాలయ ఆలయ ప్రాంగణాన్ని చుట్టుపక్కల పరిసర ప్రాంతాలను శుభ్రం చేశారు. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న దేవాలయ కమిటీ ప్రతి నిధులు, మహిళలు మాట్లాడుతూ శ్రీ పట్టాభి సీతారామచంద్ర స్వామి, శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి కొలువైన ఇక్కడి ఆలయంలో దేవాలయ పరిసరాలను శుద్ధి చేయడం సంతోషంగా ఉందన్నారు. 500 ఏళ్ల నిరీక్షణ , హిందువుల చిరకాల స్వప్నం అయోధ్య రాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ట ఈనెల 22న జరగడం ప్రతి హిందువుకు పండుగలాంటిదేనన్నారు.

అయోధ్య రామ మందిరం నిర్మాణ కోసం నిధి సేకరణలో, ఆ దేవుడి అక్షింతల కార్యక్రమంలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నా మన్నారు. అయోధ్య రాముడి దైవ కార్యక్రమాన్ని 22వ తేదీ సోమ వారం రోజున దేవాలయంలో ఘనంగా నిర్వహించడానికి తగిన ఏర్పాట్లు చేస్తున్నామని ఈ సందర్భంగా తెలిపారు.

ఇట్టి కార్యక్రమంలో దేవాలయ కమిటీ బాధ్యులు చిందంనరసయ్య



,బొంతల కళ్యాణ్ చంద్ర, దుర్శెట్టి సంపత్, మహిళలు బొంతల రాణి, మౌనిక, భాగ్య, పప్పీ, శోభ , పావని తదితరులు పాల్గొన్నారు.







## గీత కార్మికుల ప్రాణాలు కాపాడండి...

**బిసి సంక్షేమ శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ గారికి కల్లుగీత కార్మిక సంఘం వినతి.**

**హైదరాబాద్ వెలుతురు జనవరి 20:**
కల్లుగీత కార్మికులు బ్రతుకుతెరువు కోసం ప్రమాదకరమైన కల్లుగీత వృత్తి చేస్తున్నారు. రెండు రోజుల కొక్కరు చనిపోతున్నారు. వందలాదిమంది కాళ్లు చేతులు విరిగి మంచాన పడుతున్నారు. అందుకని వెంటనే ప్రమాద నివారణ చర్యలు చేపట్టి సేఫ్టీ మోకులు ఇవ్వాలని రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు యం.వి.రమణ, బెల్లంకొండ వెంకటేశ్వర్లు మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గారిని కోరారు. శనివారం రోజున హైదరాబాదులోని వారి నివాసంలో కలిసి 16 అంశాలతో కూడిన వినతి పత్రాన్ని వారికి అందజేశారు. కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళికలో ప్రకటించిన విధంగా వృత్తిలో ప్రమాదం జరిగి చనిపోయిన వారి కుటుంబాలకు పది లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా నెలరోజుల లోపు ఇవ్వాలని, మెడికల్ బోర్డు నిబంధన తొలగించాలని కోరారు.

టాడి కార్పొరేషన్ కు 5 వేల కోట్ల బడ్జెట్ కేటాయించి గీత కార్మికుల ఉపాధి మెరుగుపరచాలని కోరారు. మెమో నెం. 3347 /డి/2023 ప్రకారం సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పై నెలకొల్పాలని , ఎన్నికల ప్రణాళికలో ప్రకటించిన విదంగా జనగాం జిల్లాకు పాపన్న పేరు పెట్టాలని కోరారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ఎన్నికలలో తాము ఇచ్చిన పై హామీలన్నీ అమలు చేస్తామన్నారు. త్వరలో అన్ని బి సి కుల సంఘాలతో సమావేశం ఏర్పాటు చేసి సమస్యలను చర్చించి పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు.

అనంతరం కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. సర్వాయి పాపన్న జీవన చిత్రాలను, వృత్తిని ఉద్యమాన్ని ప్రతిబింబించే విధంగా క్యాలెండర్ ఉందని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో KGKS మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు వి.వెంకట నరసయ్య, హైదరా బాద్ అధ్యక్షులు ఎం కృష్ణ స్వామి గౌడ్ ,రంగారెడ్డి జిల్లా కార్యదర్శి బోయపల్లి సుధాకర్ గౌడ్ , ఆంజనేయులు, గౌడ సంఘం రాష్ట్ర నాయకులు హరిచరణ్ గౌడ్, ప్రేమ్ దాస్ గౌడ్ ఉన్నారు.

## 28,29,30 తేదీల్లో చెన్నైలో బి.కె.యం.యు జాతీయ కౌన్సిల్ సమావేశాలు



**జాతీయ కౌన్సిల్ సభ్యులు కొయ్యడ సృజన్ కుమార్**

**కరీంనగర్, జనవరి 20(వెలుతురు న్యూస్):**
ఈ నేల 28,29,30 తేదీలలో చెన్నై మహా నగరంలో జరిగే భారత్ ఖేత్ మాజ్దూర్ యూనియన్ బి కె యం యు జాతీయ కౌన్సిల్ సమావేశాలను జయప్రదం చేయాలని బి కె యం యు జాతీయ కౌన్సిల్ సభ్యులు కొయ్యడ సృజన్ కుమార్ పిలుపునిచ్చారు. కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ఎత్తివేయడానికి కుట్ర చేస్తోందని అందులో భాగంగానే ప్రతి పార్ల బడ్జెట్ సమావేశాల్లో నిధుల కేటాయింపుల్లో కోత పెడుతున్నారని ,కులాలను పనికి దూరం చేసే కుట్ర చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధిహామీ పనుల దగ్గర అధికారుల పర్యావేక్షణ కాకుండా పని ప్రదేశాల్లో డ్రోన్ ల ద్వారా కూలీల ఫోటోలను తీసి ఆన్లైన్లో అప్లోడ్ చేసే ఫొటోలు అప్లోడ్ అయితేనే వేతనాలు చెల్లించే పద్దతి మానుకోవాలని,గ్రామీణ ప్రాంతాల్లో నెట్ సౌకర్యం అన్నిగ్రామలకు ఉండదనే విషయాన్ని ప్రభుత్వం గుర్తించాలని అన్నారు. ఆధార్ కార్డు,బ్యాంక్ అకౌంట్, జాబ్ కార్డుల అనుసందానం ద్వారానే ఉపాధిహామీ కూలీల వేతనాలు చెల్లించాలనే విధానాన్ని కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చే ఉపాధిహామీకూలీల ,వ్యవసాయ కూలీల వ్యతిరేక విధానాలపై,వివిధ రాష్ట్రాల్లో ఉపాధిహామీ పనుల అమలు వేతనాల చెల్లింపులు ఇతర అంశాలపై ఈ సమావేశాల్లో చర్చించి ఉపాధిహామీ పథకం పరిరక్షణ కోసం భవిష్యత్ పోరాట కార్యాచరణ రూపొందిస్తామని సృజన్ కుమార్ తెలిపారు.

# సంపాదకీయం..

## అయోధ్యపై అపశకునాలకు తావులేదు!

రామో విగ్రహవాన్ ధర్మః..అంటే మూర్తీభవించిన ధర్మస్వరూపుడు రామచంద్రుడు... రామయణం మొత్తం ధర్మపాలన, ధర్మబద్దత గురించే చెబుతుంది. మనిషి నడవడిక మొదలు.. ఎవరు ఎలా నడచుకోవాలో చెబుతుంది. రామయణం రాసిన వాల్మీకి మహర్షి నిజంగా గొప్పవాడు. రాముడు నడయాడిన అయోధ్య ఇప్పుడు పావన అయోధ్యగా మారుతోంది. ముష్కరుల దాడిలో భారీతీయ హైదంవాన్ని దెబ్బతీసినా.. శతాబ్దాలుగా చేస్తున్న పోరాటలకు చరమగీతం పడింది. జగదానంద కారకా..జయ జానకి ప్రాణ నాయక ..శుభ స్వాగతం..ప్రియా పరిపాలక మంగళకరం నీరాక..మా జీవనమే పావనమవుగాక..అంటూ భక్తకోటి ఆశ్రీరాముడ్ని తలచుకుని పాడుతోంది. భవ్యరామమందిరంలో మన రామయ్య కొలువయ్యేనాటికి ఎన్నో అద్భుతాలు సాత్కారించబోతున్నాయి. ఆ అద్భుత మహాయజ్ఞంలో ప్రతి ఒక్కరి ఘనతా ఉంది. అది ఓ ఆలయానికి సంబంధించిన గట్టం కాదు. మన తరతరాల సంస్కృతికి, వారసత్వ సంపదకు చిహ్నం. దానిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిది. మనమంతా వెలుగుదివ్వెల్లా ముందుకు సాగాల్సిన సమయమిది. అయోద్యలో భవ్యమందిర నిర్మాణం జరిగింది. 22న మనమంతా ఎదురు చూస్తున్న మహాక్రతువు ప్రారంభం కానుంది. మన ధర్మాన్ని మనం నిలబెట్టుకుని సగర్వంగా ఆచరించే శుభ ఘడియగా దీనిని భావించాలి. ఇక్కడ తర్కాలకు, విమర్శలకు తావు లేదు. అయోధ్య ముహూర్తం సరైనదా కాదా అన్న వివాదాలకు సమయం కాదిది. ఎవరు ఈ కార్యక్రమాన్ని చేస్తున్నారన్న రాజకీయాలకు వేదిక కాదు. భారీతీయులు.. ప్రపంచవ్యాప్తంగా ఉన్న హైందవులంతా ఒక్కటై పిక్కటిల్లేలా రాముడికి వందనం చేయాల్సిన సమయమిది. ధర్మాన్ని కాపాడుతామని ప్రతిన చేయాల్సి సమయమిది. ఇక్కడ పండిత విమర్శలకు, రాజకీయ కుసంస్కా రాలకు ఆస్కారం లేదు. శతాబ్దాల కింద ముష్కరుల దాడిలో ధ్వంసమైన హైందవాన్ని పునరుద్దరించుకునే సమయం మాత్రమే. దీనికి మీనమేషాలు లెక్కించాల్సిన అవసరం లేదు. నిత్యం మనమంతా ఉదయం కోసం ఎదురు చూస్తాం. ఎదురు చూడాలి. ఈరోజుకంటే రేపు గొప్పది... ఎదురు చూడటంలో నమ్మకం ఉంది. ఆశ ఉంది. మనోబలం ఉంది. శ్రద్ధ ఉంది. ఇష్టం ఉంది. అపారమైన ప్రేమ ఉంది. బతకాలన్న కోరిక మెండుగా ఉంది. వసంతం కోసం కోయిల, కోయిల కోసం వసంతం ఎదురు చూస్తాయి. ఎంతో కష్టపడి తాను పోగుచేసిన తేనెను, మనిషి కోసం తేనెటీగ త్యాగం చేస్తుంది. ఆ సహజత్వంలో అపారమైన ప్రకృతి ప్రేమ ఉంది. కారణజన్ములను కన్న తల్లులు కూడా తొమ్మిది నెలలు తమ గర్భంలో మోసి వారి రాకకోసం ఎదురుచూస్తారు. ఈ 'రోజు' వెళ్లిపోతుంది. 'రేపు' చిరునవ్వులతో మనముందు సాక్షాత్కరిస్తుంది. కొత్త ఆశలు రెక్కలు తొడుక్కుని వస్తాయి. కొత్త చిగుళ్లతో చెట్లు ముస్తాబవుతాయి. కొత్త సూర్యుడు బంగారు పూలరథంమీద వస్తాడు. భవిష్యత్తులో జరగబోయే అద్భుతాల కోసం మనమంతా విధిగా ఎదురుచూడాలి. ఎందుకంటే రామాయణంలో గుహుడు ఎదురుచూశాడు. శబరి అలాగే ఎదురుచూసింది. కౌసల్య ఎదురు చూసింది. దశరథుడు ఎదురుచూశాడు. అయోధ్య ఎదురుచూసింది కూడా శ్రీరాముడి జననం కోసం. అలాగే ఇప్పుడంతా ప్రపంచమంతా అయోధ్య రాముడి ఆలయం కోసం ఎదురు చూస్తోంది. శతాబ్దాల స్వప్నం సాకారం అయ్యే ఘడియలు సమీపిస్తున్నాయి. ప్రపంచంలోని ప్రముఖులంతా హాజరుకాబోతున్న ఈ మహా సంబరం వేళ అయోధ్య సరికొత్తగా తనను తాను ఆవిష్కరించుకుంటోంది. విశ్వ ఆధ్యాత్మిక నగరిగా విరాజిల్లుతున్న అయోధ్యలో ఎక్కడ చూసినా ఆధ్యాత్మిక పరిమళాలతో విరాజిల్లబోతోంది. లక్షలమంది హాజరయ్యే భవ్య రామమందిర మహా సంరంభ వేడుకకు నభూతో నభవిష్యత్ అన్నరీతిలో ఏర్పాట్లు జరిగాయి. ఈ మహాత్కార్యంలో తామూ భాగస్వాములయ్యేందుకు భక్తజనం ఉవ్విళ్లూరుతోంది.

22న రామ్‌లల్లా విగ్రహా ప్రతిష్టాపన..భవ్య కార్యక్రమానికి దివ్య ముహూర్తం నిర్ణయమైంది. ఆ రోజు మధ్యాహ్నం సరిగ్గా 12 గంటల 29 నిమిషాల 8 సెకన్ల నుంచి 12 గంటల 30 నిమిషాల 32 సెకన్ల శుభ ముహూర్తాన విగ్రహా ప్రతిష్టాపన జరగనుంది. అంటే శతాబ్దాల యావత్ హిందువుల కల 84 సెకన్లలో పరిపూర్ణమవుతుంది. మేషలగ్నంలో అభిజిత్ ముహూర్తంలో శ్రీరాముడి ప్రాణప్రతిష్ట కార్యక్రమం జరగ నుంది. ఆ పవిత్ర సమయంలో గురు ఉచ్చస్థితి ఉండవల్ల రాజయోగం కలుగుతుంది. సాధారంగా 5 గ్రహాలు అనుకూలంగా ఉంటే అది అత్యంత శుభముహూర్తంగా పరిగణిస్తారు. రామ్‌లల్లా ప్రాణప్రతిష్ట సమయంలో ఆరు గ్రహాలు అనుకూలంగా ఉండడం మరో విశేషం. భూకంపాలు..సునామీ..ఎలాంటి ప్రళయాలు వచ్చినా సరే..అయోధ్య టీవీ ఇసుమంత కూడా చెక్కు చెదరకుండా అయోధ్య భవ్య రామమందిరం నిర్మాణం సాగింది. ఈ అర్కిటెక్చర్‌ను చూసి ప్రపంచం అబ్బురపడుతోంది. ఇక కొందరిలో మరో శంక కలుగుతోంది. దీనిపైనా రాజకీయాలు నడుస్తున్నాయి. విగ్రహా ప్రతిష్టాపన జరుగకుండానే...పూజలు చేయకుండానే అక్షతలు ఎలా వచ్చాయి అని చాలా మందికి సందేహం కలిగింది. చాలామంది ఇదే వారి సందేహమని అన్నారు. మనకు పంపిణీ చేస్తున్న అక్షింతలు విగ్రహా పూజకి సంబంధించినవి కావు. వాటిని అక్కడి పురోహితులు విజయ 'అక్షతలు'అని వర్ణించారు. 500 సంవత్సరాల పోరాటం తరువాత రాముని ఆలయ నిర్మాణానికి మనకు అవకాశం దక్కింది కనుక, ఆలయ నిర్మాణాన్ని విజయంగా భావించి, నిర్మాణం జరిగిన తరువాత, బాల రాముని సన్నిధిని కలిగిన ఆలయ ప్రాంగణంలో, విజయ అక్షతలను బియ్యమూ,పసుపూ ఆవునెయ్యిలతో వేద మంత్రోచ్చారణ చేస్తూ కలిపి ఇంటింటికీ పంపించాలని సంకల్పించారు. రాముడు వనవాసం తరువాత అయోధ్యకి తిరిగి వస్తుండగా అందరూ అక్షతలూ పూలూ చేతులలో పట్టుకుని ఆయన రాగానే వాటిని చల్లి.. ఆహ్వానం పలికారట. అలాగే మరల అయోధ్య లో రాముని ప్రతిష్ఠ జరిగినప్పుడు ఆ ఆలయంలో ముందుగా తయారైన ఈ 'విజయ అక్షతలు' మనం ఇంట్లో పూజకు వాడి శిరస్సున ధరించా లని ఉద్దేశ్యం. అక్షయమైనవి అక్షింతలు. క్షయము లేనివి, రామ రాజ్యము అక్షయముగా ఉండాలని కోరుతూ మనందరం విగ్రహా ప్రతిష్ఠ రోజున అయోధ్య దగ్గరలో ఉండి అక్షతలు వేయలేకపోయినా ఇంట్లోనే ఉండి ఆలయ ప్రాంగణంలో తయారైన విజయ అక్షతలతో పూజ చేసుకుని వాటిని శిరస్సున ధరించవచ్చు. క్రింద పడితే తొక్కుతామనే సందేహం ఉంటే పూజలో వాడిన అక్షింతలని నైవేద్యం కోసం వాడుకోవచ్చు. ఇకపోతే అయోధ్య రామ మందిర ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో భాగంగా సంప్రోక్షణ ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. గురువారం గర్భగుడి లోపల విగ్రహం ఉంచిన ఫొటోలు విడుదల కాగా.. ఆ విగ్రహం తలపై పసుపు గుడ్డ కప్పి ఉంచారు. ఈ విగ్రహం బాల రాముడి ముఖంతో పాటు బంగారు విల్లు, బాణాన్ని పట్టుకున్నట్లు చూపిస్తోంది. ఐదు ఏళ్ల ప్రాయంలో రామచంద్రుడు బంగారు విల్లు, బాణం పట్టుకుని నిలబడి ఉన్న భంగిమలో దర్శనం ఇస్తున్నాడు. మొత్తంగా మనమంతా అయోధ్య సంకల్పంతో ముందుకు సాగాల్సిన సమయమిది. ధర్మరక్షణకు మనమంతా కట్టుబడి ఉంటామని ప్రతిన చేయాల్సిన తరుణమిది.



### ఈ రంగుల హరివిల్లు - ఆ కళల సిరిజల్లు

- శ్రీతేజ కలం

సుచరిత ఘన శోభితము
సకల గుణ సారస్వతము !!

విపుల పతంగ పూర్ణోక్తము
సలిల లోలిత సంపూర్ణము !!

నిర్జన జనిత విభూషణము
అంబుజ కిరణ స్వాభావికము !!

విక్రమ విరచిత ఔచిత్యము
మతంగ మాన్విత మాధుర్యము !!

దినకర శుభకర సస్యశ్యామలము
సజ్జన సమున్నత దిగుణీకృతము !!!



- శశికాంత్ మెంచు
(91)789-316-9944

## తెలంగాణలో పంచాయితీల

# పరిస్థితి మారాలి!

స్వాతంత్ర్యం వచ్చి ఇన్నేళ్లయినా గ్రామాల పరిస్థితి ఇంకా మారలేదు. వివిధ రూపాల్లో ఎన్నో వేల కోట్ల ఖర్చు పెట్టినప్పటికీ ఫలితం కానరావడం లేదు. గ్రామాల్లో ఎక్కడి సమస్యలు అక్కడే తిష్టవేసి ఉన్నాయి. ఎవరికి వారు బాధ్యత లేకుండా వ్యవహరిస్తున్నారు. ప్రజల భాగ స్వామ్యంతో గ్రామాలను బాగు చేసుకునే పద్ధతి రావడం లేదు. ఈ పరిస్థితిలో గుణాత్మక మార్పు రావాలి. కొత్త పంచాయతీ రాజ్ చట్టాలు వచ్చినా ఎక్కడి వేసిన గొంగళి అక్కడే చందంగా మారింది. గ్రామాల్లో గుణాత్మక మార్పు రావడం లేదు. అంతా రాజకీయం. అధికార ప్రభుత్వాలు, పార్టీల కుమ్ములాటల్లో గ్రామ స్వరాజ్యం సుసాధ్యంగా మారుతుంది. గ్రామ స్వరాజ్యం పేరుతో భారతదేశంలో మూడంచెల పంచాయతీరాజ్ వ్యవస్థను ప్రారంభించిన తొలి రాష్ట్రం రాజస్థాన్ కాగా 1959 నవంబరు 1న, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో, దేశంలోనే రెండవదిగా ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా, షాద్‌నగర్ లో ప్రారంభమైంది. తెలంగాణాలో మొత్తం 12,769 గ్రామ పంచాయితీలు ఉన్నాయి. ప్రతి గ్రామ పంచాయతీలో సర్పంచ్‌తో కలిపి కనిష్టంగా 5, గరిష్టంగా 21 మంది వరకు సభ్యులు ఉంటారు. వార్డుల విభజన గ్రామ జనాభాను బట్టి కింది విధంగా ఉంటుంది. కనిష్టంగా 300 మంది గ్రామ ప్రజలు ఉంటే 5 వార్డులు, గరిష్టంగా 15 వేల మంది గ్రామ ప్రజలు ఉంటే 21 వార్డులుగా గ్రామ పంచాయితీలు ఉన్నాయి. గ్రామంలో వీధి దీపాల ఏర్పాటు, నిర్వహణ, గ్రామీణ విద్యుదీకరణ. ఆరోగ్యం, పారిశుద్ధ్యం, అంటు వ్యాధుల నివారణ చర్యలు, వైద్యశాలలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, గ్రామ ఆస్తుల పర్యవేక్షణ, పరిరక్షణ. జనన, మరణాల నమోదు. పరిధిలోని మార్కెట్ల నిర్వహణ. తాగునీరు సరఫరా. రాష్ట్ర ప్రభుత్వం అప్పగించిన విధుల నిర్వహణ, భూమి శిస్తు వసూలు. ప్రాథమిక పాఠశాలల స్థాపన, నిర్వహణ. గ్రంథాల యాల ఏర్పాటు, వాటి నిర్వహణ జరుగుతుంటుంది. గ్రామాల్లో ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో వ్యవహరించి, ప్రజల భాగస్వామ్యంతో పచ్చదనం, పరిశుభ్రత పెంచే కార్యక్రమం ప్రజలకు సుపరిపాలన అందించటమే ధ్యేయంగా గ్రామ పంచాయితీలు నడుస్తున్నాయి.

గ్రామానికి సర్పంచు అయితే చాలు% గ్రామంలో ఉండే ప్రతి సమస్య పరిష్కరించే తీరాలి. మంచినీరు, విద్యుత్, మురికి కాల్వలు, సిసి రోడ్లు, గ్రామాభివృద్ధి అంటూ ప్రతి గ్రామ పంచాయితీలో సమస్యలు కోకొల్లలు. ఎక్కడైనా ఒక సదుపాయం కావాలి అంటే భూమి, డబ్బూ కావాలి. కానీ తెలంగాణలో అలా లేదు. నెలలో శ్మశాన వాటిక నిర్మించాలి. లేదంటే డంపింగ్ యార్డ్ పెట్టాలి. గ్రామానికి చెందిన ఖాళీ భూములు ఎక్కడ ఉన్నాయో రెవెన్యూ వారు చెప్పరు. మరి ఆ స్థలాలు సర్పంచ్‌లు ఎక్కడి నుంచి తేవాలి?. ఏదైనా ఖాళీ స్థలం చూస్తే, దాని రికార్డు సంగతి తెలీదు. కొన్ని సందర్భాల్లో చుట్టుపక్కల వాళ్లు ఒప్పుకోరు. అదో సమస్య. దీనికి మించిన సమస్య టార్గెట్లు. అవి పూర్తి చేయడానికి అప్పో సప్పో చేసి ఖర్చుపెడుతున్నారు. కానీ ఆ నిధులు విడుదల కావు. వడ్డీలకు తెచ్చి ఖర్చు చేసి చివరకు ఆత్మహత్యకు కూడా పాల్పడే సందర్భం వస్తుంది అని తెలంగాణ సర్పంచ్‌ల సంఘం ఆరోపిస్తుంది. సర్పంచ్‌లను ప్రధానంగా వేధిస్తోన్న సమస్యల్లో హరితహారం నర్సరీలు నిర్వహించడం ఒకటి. దానికి స్థలాలు వెతకాలి. మొక్కలు పెంచాలి. అదేసమయం తెలంగాణాలో హరితహారం సర్పంచులకు గుదిబండలా మారుతున్నాయి. గ్రామాల్లో హరిత హారం కింద నాటిన మొక్కల్లో 85 శాతం బతకకపోయినా సర్పంచ్‌లనే బాధ్యులు చేస్తున్నారు. ఇది కాక డంపింగు యార్డులకు స్థలాలు వెతకడం. ఈ మూడూ సర్పంచ్‌లకు భారం అవుతున్నాయి. కొత్తగా వచ్చిన 2018 చట్టం ఎలా ఉందంటే గ్రామంలో పన్నులు వసూలు కాకపోయినా సర్పంచ్‌నే బాధ్యుణ్ణి చేస్తున్నారు. 200 ఓటర్లు, 300 జనాభా ఉన్న పల్లెలను కూడా పంచాయితీలు చేశారు. ఆ పంచాయితీ ఏడాది మొత్తం ఆదాయం కలిపినా రానంత డబ్బును, ఆ పంచాయితీ అభివృద్ధి కోసమని సర్పంచ్ ఎక్కడి నుంచి తెస్తాడు? వీధి దీపాల (స్ట్రీట్ లైట్స్)కి కరెంటు బిల్లులు కూడా కట్టుకోలేని పంచాయితీలు లక్షల రూపాయలు పెట్టి స్థలాలు కొనలేవు. అసలు స్థల సేకరణ రెవెన్యూ పని అయితే సర్పంచ్‌ని వేధిస్తున్నారు. ఈ కొత్త పద్ధతి వల్ల కొత్తగా




సర్పంచ్‌లుగా ఎన్నికై, ఆర్థికంగా బలం లేని దళితులు, పేదలు, మహిళా సర్పంచ్‌లే ఇబ్బంది పడుతున్నారు. 2018 చట్టం వారికి అధికారాలు ఇవ్వకుండా బాధ్యతలనే ఇచ్చిందనే అభిప్రాయం వ్యక్తం అవుతుంది. ఇదే విషయాన్ని సర్పంచులు రాష్ట్రంలోని మండల వారిగా జరిగే సర్వసభ్య సమావేశాలలో తమ ఇబ్బందులను ఎంపీడీవోల ముందు వెల్లగక్కుతుంటారు. బిల్లులు రాక నానా ఇబ్బందులు పడుతున్న సర్పంచులు తమ గోడు వెళ్లబోసుకుంటారు. గ్రామాలను అభివృద్ధి చేస్తే తమకు ఇప్పటి వరకు బిల్లు రాలేదని అధికారుల ముందు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాము అప్పు తెచ్చి అభివృద్ధి చేశామని, ఇక తమ వల్ల కాదని.. ఆత్మహత్యలే శర్యణమని అధికారులకు నైరాశ్యంతో చెపుతున్నారు. సర్పంచ్‌ల ఫోరం రెండు చేతులు జోడించి సర్పంచులు తరపున వేడుకున్న సందర్భాలు కోకొల్లలు. అధికారంలో ఉన్నామని చెప్పుకోడమే తప్ప సర్పంచులకు అభివృద్ధి చేసిన డబ్బులు ఇప్పటి వరకు రావడం లేదని వాపోతున్నారు. ఆర్థిక ఇబ్బందులు, బిల్లులు రాక, అప్పులకు వడ్డీ కట్టుకోలేక,సర్పంచులు తమ భార్యలపై ఉన్న నగలు మరియు ఉపాధి హామీ పనికి పోతున్నారు. హైదరాబాద్లో వాచ్మెన్ డ్యూటీలు చేస్తున్నారంటే గత ప్రభుత్వం చేసిన వాగ్దానాలు బిల్లులు లేకపోవడమే కారణం కాదా...! తమ తోటి సర్పంచు ఆత్మహత్యకు పాల్పడితే సర్పంచ్ ఫోరం దహన సంస్కారాలకు సాయం చేయాల్సిన పరిస్థితి రావటం సర్పంచుల దీనావస్తను బయటపెడుతుంది. దసరా పండుగకు కొందరు సర్పంచులు బట్టలు కూడా తెచ్చుకోలేని పరిస్థితి ఏర్పడిందంటే వారెంత ఇబ్బందుల్లో ఉన్నారో తెలుస్తుంది. గతంలో అధికారం ఉన్న బిఆర్ఎస్ పార్టీలో ఉండి కూడా బిల్లులు రాక ఎవరికీ చెప్పుకోలేక కుమిలి చస్తున్నామని, పేరుకు మాత్రమే సర్పంచ్ అనే ఆవేదన వందలాది సర్పంచుల్లో వ్యక్తమవుతుంది. కారుపై సర్పంచ్ అని రాసుకుని, తెల్ల బట్టలు వేసుకుని తిరిగితే సర్పంచ్‌ల వద్ద ఎన్నో డబ్బులు ఉన్నాయని ప్రజలు అనుకుంటున్నారని.. కానీ లోపల అప్పులు బయట గొప్పలతో తిరుగుతున్న విషయం చాలా మందికి తెలియదని వాపోతున్నారు.

తెలంగాణాలో 4,745 గ్రామ పంచాయితీలకు కొత్తభవనాలను నిర్మిస్తామని గత ప్రభుత్వం ప్రకటించింది. రాష్ట్రంలోని 12769 పంచాయితీలలో భవనాలు లేని పంచాయితీ తండాలు 1,097 ఉండగా ఏజెన్సీ ప్రాంతాల్లో 688 ఉన్నాయి. అలాగే మైదాన ప్రాంత గ్రామ పంచాయితీల్లో 2960 పంచాయితీలకు భవనాలు లేవు. దీంతో మొత్తం 4,745 గ్రామ పంచాయితీలకు కొత్త భవనాల అవసరం ఉంది. ఇప్పటికే సంబంధిత ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినాధుల నుండి ప్రతిపాదనల ద్వారా దశల వారీగా తండాలకు, ఏజెన్సీ ప్రాంతాలకు ఇతర గ్రామాలకు ప్రాదాన్యతా క్రమంలో కొత్త గ్రామ పంచాయితీ భవనాలను మంజూరు చేసి త్వరితగతిన నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. కానీ.. ఇందులో కూడా మెజారిటీ గ్రామ పంచాయితీ సర్పంచుల మెడకే చుట్టుకుంది. స్థలాల ఎంపిక నిర్మాణ పర్యవేక్షణ సర్పంచుల బాధ్యత కావటంతో వారు ఆవేదన వ్యక్తం చేసే పరిస్థితి నెలకొంది. రాష్ట్రంలో 119 అసెంబ్లీ, 17 లోక్ సభ స్థానాలు భవితవ్యం 12769 గ్రామ పంచాయితీలపై ఆదారపడి ఉంది. గ్రామాధికారాలను సర్పంచులకు ఇవ్వకపోతే, అబివృద్ధికి నిధులు, ప్రజలకు చేరువ కాకపోతే ఎంతటి బడా నేతలైనా చివరకు గ్రామాల ఆగ్రహంలో కాలగర్భంలో కలిసిపోవాల్సిందే. ఇది రాష్ట్ర రాజకీయ నగ్నసత్యం. మరి అధికార నాయకులకు ప్రభుత్వానికి ఇది అర్ధమైతే గ్రామస్వరాజ్యం సాధించటం సునాయసమే. కొత్తగా ఎన్నికైన కాంగ్రెస్? ప్రభుత్వం కోటీ ఆశలతో ప్రస్తుత సర్పంచులున్నారు. వారి సమస్యలు పరిష్కరించని నేపథ్యంలో వారంతా ప్రజాకోర్టులో పాలకులను శిక్షిస్తూనే ఉంటారన్న విషయం గుర్తెరగాలి.



- మన్నారం నాగరాజు
రాష్ట్ర అధ్యక్షులు
తెలంగాణ లోక్ సత్తా పార్టీ.

# ఉత్తర తెలంగాణకు దారేది...

ఉత్తర తెలంగాణకు దారేది జేబీఎస్ నుంచి కరీంనగర్ సిద్దిపేట్ పెద్దపల్లి వెళ్లే రోడ్డు ఏ ఒక్క నాయకుడు పట్టించుకోలేకపోయాడు.

జేబీఎస్ నుంచి అలియాబాద్ దాకా నిత్యం ట్రాఫిక్ జాం.

ఆర్మీ డిఫెన్స్ స్థలాలను రోడ్డుకు కేటాయించకపోవడం ప్రభుత్వంలో ఉన్న పెద్దలు దానిపై స్పందించకపోవడం దీనికి నిదర్శనం.

ఏంటి రామారావు కాలంనాటి జేబీఎస్ బస్టాండ్ నిత్యం రద్దీతో ప్రజల తాకిడితో ఉంటుంది కానీ జేబీఎస్ బస్టాండ్‌ని అభివృద్ధి చేసిన నాధుడే లేడు.

నిత్యం రోడ్డుపైనే ఆర్టీసీ బస్సులు ఆగడం నిత్యం ట్రాఫిక్ జాములతో ప్రజల అవస్థలు.

గత తొమ్మిది సంవత్సరాల నుంచి ముఖ్యమైన నాయకులు ఈ రోడ్డు పైన ప్రయాణం చేసిన అభివృద్ధికి నోచుకోలేకపోయింది.

హరీష్ రావు కేసీఆర్ కేటీఆర్ లాంటి ముఖ్య నాయకులు వారి నియోజకవర్గాలకు వెళ్లడానికి ఇదే ప్రధాన రోడ్డు మార్గం కానీ అభివృద్ధికి మాత్రం నోచుకోలేకపోయింది.

ఇకనైనా ఇక్కడ నుంచి వెళ్లే ప్రభుత్వ పెద్దలు పొన్నం ప్రభాకర్ గౌడ్ శ్రీధర్ బాబు లాంటి వాళ్ళ అన్న కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి ఈ రోడ్డు అభివృద్ధి కోసం పెద్దపీట వేస్తారని ప్రజలు ఆకర్షిస్తున్నారు.


తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రతి జిల్లాకు ఔటర్ రింగ్ రోడ్డు జిల్లాకు నుంచి గ్రామస్థాయి దాకా రెండు లైన్ల రోడ్డు సదుపాయం కోసం ప్రభుత్వం అత్యధిక నిధులు కేటాయించింది ప్రతి జిల్లాకు ఒక ఔటర్ రింగ్ రోడ్ ఉండాలని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పెట్టుకున్న గత ప్రభుత్వం ఈ రోడ్ లైన్ ను వేగంగా పూర్తి చేసింది కానీ జేబీఎస్ లాంటి ప్రాంతాలను మాత్రం ప్రభుత్వం పట్టించుకోలేకపోయింది ఆర్మీ భూములు ఉండడం వల్ల అభివృద్ధికి నోచుకోలేకపోయింది ప్రభుత్వంలో ఉన్న పెద్దలు ఒక్కసారి కూడా ఆర్మీ అధికారులతో మీటింగ్లు పెట్టకపోవడం ప్రజల అవస్థల్ని పట్టించుకోకపోవడం ప్రతిపరంగా ఆలోచించకపోవడం దీనివల్ల ప్రజలు నిత్యం అవస్థలు పడితేనే ఉంటున్నారు ఆదివారం శనివారం ఏదైనా పండగ రోజు వస్తే జేబీఎస్ నుంచి అలియాబాద్ దాకా నిత్యం లక్షలాదివే వాహనాలు నడుస్తూ ఉంటాయి. కానీ అప్పటి ప్రభుత్వంలో ఉన్న పెద్దలు పట్టించుకోకపోవడం ఆర్మీ స్థలాలను తీసుకోకపోవడం ఆర్మీ మినిస్టర్ తోని ఒక రివ్యూ మీటింగ్ లాంటిది పెట్టకపోవడం వల్ల గత 15 సంవత్సరాల నుంచి ఏ




రోడ్ అయితే ఉందో అలాంటి రోడే మనం ప్రయాణం చేయడం రోడ్డు అభివృద్ధికి నోచుకోకపోవడం మన దురదృష్టకరం గత ప్రభుత్వంలో ఉన్న పెద్దలు రోడ్డు ప్రయాణంలో వారి నియోజకవర్గాలకు వెళ్లాలంటే ముఖ్యమైన దారి ఈ ఉత్తర తెలంగాణ దారి దసరా సంక్రాత్రి ఉగాది లాంటి ముఖ్యమైన పండుగలకు ఇంటికి వెళ్లాలంటే నరకం కనబడుతుంది 20 నిమిషాల్లో ప్రయాణం చేసేది దాదాపు మూడున్నర గంటల సమయం వృధాగా పోతుంది ఇకనైనా ఆర్మీ స్థలాలను తీసుకొని రోడ్ అభివృద్ధి కోసం ప్రభుత్వం పెద్దలతో సమావేశాలు ఏర్పాటు చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకుంటారని ఆశిస్తున్నాను.

చర్యలో భాగంగా ఏమి చేస్తే బాగుంటుంది.

జేబీఎస్ బస్టాండ్ అభివృద్ధి చేస్తూ ఒక ప్రణాళికతో రోడ్ అభివృద్ధి కోసం ఒక కమిటీని ఏర్పాటు చేసి ఫ్లై ఓవర్స్ ట్రాఫిక్ జామ్ కాకుండా నిత్యం ఒక మానిటర్ రూమ్ ని ఏర్పాటు చేసి నిత్యం పర్యవేక్షించుకుంటూ యాక్సిడెంట్ లో కాకుండా ప్రత్యేక కంట్రోల్ రూమ్ ని ఏర్పాటు చేసి ప్రభుత్వంలో ఉన్న పెద్దలతో మరియు హాస్పిటల్ తో ఒక లింక్అప్ ని ఏర్పాటు చేసి మెసేజ్ రూపంలో వారికి కాల్ సెంటర్కు పంపే విధంగా హైవే అథారిటీ రూమ్ ని ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి ముఖ్యంగా జేబీఎస్ నుంచి అలియాబాద్ దాకా ఆరు లైన్ల రోడ్డుని విస్తరణ పనులు ఆర్మీ అధికారులతో మాట్లాడి ప్రారంభించడం ద్వారా ప్రజలు ఉత్తర తెలంగాణకు సాఫీగా వెళ్తారు ప్రభుత్వం అభివృద్ధి చేసిందని చెప్పుకుంటున్నాను తప్ప అభివృద్ధి చేయాల్సిన జాగల మాత్రం చేయలేదు ఇప్పుడున్న ప్రభుత్వమైన ప్రజల్ని భాగస్వామ్యం చేసుకొని అధికారులను భాగస్వామ్యం చేసుకొని ఉత్తర తెలంగాణకు దారిని చూపించాల్సిందిగా ప్రభుత్వం పై బాధ్యత ఉంది ఆర్మీ అధికారులతోని మాట్లాడి ఫ్లైఓవర్ లాంటి ఏర్పాటు చేసి ట్రాఫిక్ తిప్పలు లేకుండా చూసుకుంటారని మనస్ఫూర్తిగా ఆకర్షిస్తున్నాము.



- అంబటి తిరుపతి గౌడ్
కాకతీయ విశ్వవిద్యాలయం
9949055604




## టీయూడబ్ల్యూజే రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా... తోకల మల్కయ్య, రవీందర్ రెడ్డిల ఎన్నిక ఏకగ్రీవం

**- మేడ్చల్ జిల్లా ఎన్నికల అధికారి విజయకుమార్...**

**కూకట్‌పల్లి, వెలుతురు:** తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీయూడబ్ల్యూజే- ఐ జె యు )మేడ్చల్ జిల్లా నుంచి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా తోకల మల్కయ్య, మామిడాల రవీందర్ రెడ్డిలు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు జిల్లా ఎన్నికల అధికారి బాలబోయిన విజయకుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. టీయూడబ్ల్యూజే రాష్ట్ర కౌన్సిల్ సభ్యుల ఎన్నికల్లో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా నుంచి తోకల మల్కయ్య, రవీందర్ రెడ్డిల నామినేషన్లు దాఖలు కావడంతో తోకల మల్కయ్య, రవీందర్ రెడ్డిలు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా మేడ్చల్ జిల్లా నుంచి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా ఎన్నికైన మల్కయ్య, రవీందర్ రెడ్డిలకు పలువురు పాత్రికేయులు అభినందనలు తెలిపారు.

## నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వాసుపత్రిలో రోగులకు సేవలు అందించేలా చర్యలు చేపట్టాలి..

**వైద్యాధికారులకు జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి..**

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి (వెలుతురు న్యూస్:**
శనివారం వికారాబాద్ లో నూతనంగా నిర్మాణం చేపడుతున్న ప్రభుత్వ ఆసుపత్రిని క్షేత్రస్థాయిలో సందర్శించి కాంట్రాక్టర్, అధికారులతో పనులపై కలెక్టర్ ఆరా తీశారు.




వారం రోజుల్లోగా బయటి రోగులకు సేవలు అందించే దిశగా ఏర్పాట్లను సమకూర్చుకోవాలని కలెక్టర్ సూచించారు. ముందుగా గ్రౌండ్ ఫ్లోర్ లో రోగులకు సేవలు అందించేందుకు సదుపాయాల సమకూరుస్తూనే , మిగతా పనులను వేగవంతం చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. త్రాగునీరు, టాయిలెట్స్, విద్యుత్ పనులను వెంటనే పూర్తి చేసి ఆసుపత్రిలో రోగులకు సేవలు అందించే విధంగా అందుబాటులోకి తీసుకురావాలని కలెక్టర్ తెలిపారు.
కలెక్టర్‌తో పాటు వికారాబాద్ మండల తహసిల్దార్ లక్ష్మీనారాయణ, వైద్య సిబ్బంది ఉన్నారు.

## 3వ రోజు కొనసాగుతున్న వార్డుల పర్యటన

**పరిశుభ్రమైన వార్డులు గా తీర్చి దిద్దడమే మా లక్ష్యం : చైర్‌పర్సన్ మంజుల రమేశ్**

**"వికారాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి**

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి (వెలుతురు న్యూస్):**
తెలంగాణ గౌరవ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సారధ్యంలో వికారాబాద్ మున్సిపల్ ను మరింత అభివృద్ధి చేస్తామని, ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చే దిశగా ముందుకు వెళ్తామని వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ అన్నారు. శనివారం స్పీకర్ ఆదేశాల మేరకు వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని 29వ వార్డు 31,17,19,20, వ వార్డులలో చైర్ పర్సన్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుధాకర్ రెడ్డిలి గారితో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఆ వార్డులలో కావాల్సిన అభివృద్ధి.. అక్కడ ఉన్న సమస్యలను గుర్తించి నోట్ చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా చైర్ పర్సన్





మాట్లాడుతూ ఈ సమస్యలను స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ దృష్టికి తీసుకెళ్లి వార్డులను మరింత అభివృద్ధి చేస్తామని అన్నారు.
ఈ కార్యక్రమంలో వికారాబాద్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగుళ్లపల్లి రమేష్ కుమార్ కమిషనర్ జాకీర్ అహ్మద్ కౌన్సిలర్‌లు గాయత్రి లక్ష్మణ్,మురళీ,మరియు కాంగ్రెస్ నాయకులు అరుణ్ కుమార్ ,సంతోష్ కుమార్,గుడిసె లక్ష్మణ్, D. లక్ష్మణ్,దీపు, D సురేష్,మధు, అసిఫ్, రెడ్యానాయక్,దీపు,సందీప్ ,మున్సిపల్ సిబ్బంది ఉదయ్,మరియు స్థానిక కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు...





## మహాలింగాపురంలో సరస్వతి దేవి విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎంపి రంజిత్ రెడ్డి

**సరస్వతి మాత విగ్రహా దాత మాచన్నగారి రాఘవేందర్ రెడ్డి**

**శంకర్‌పల్లి, జనవరి 20 (వెలుతురు):** శంకర్ పల్లి మండలం మహాలింగాపురం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో సరస్వతి దేవి విగ్రహావిష్కరణ శనివారం చేవెళ్ల ఎంపీ రంజిత్ రెడ్డి గారి చేతుల మీదుగా జరిగింది. అలాగే స్థానిక ఎమ్మెల్యే యాదయ్య, మండల నాయకులు మరియు ప్రజలతో కలిసి శ్రీరామునికి ప్రత్యేక పూజలు చేసి, అభిషేకం నిర్వహించడం జరిగింది. పాఠశాల ప్రాంగణంలో సరస్వతి దేవి విగ్రహాన్ని తన సొంత ఖర్చులతో చేయించి పాఠశాలకు బహుకరించిన మండల బి.ఆర్.ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు మాచన్నగారి రాఘవేందర్ రెడ్డి, ఎంపీ రంజిత్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ఆ చదువుల తల్లి, సరస్వతీ మాత విగ్రహం ఆవిష్కరించడం ఎంతో సంతోషంగా ఉందని చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు డాక్టర్ రంజిత్ రెడ్డి తెలిపారు.

అయోధ్యలోని రాముని విగ్రహారశిష్టాపన కార్య క్రమంలో ఈ సందర్భంగా పాఠశాలలో సరస్వతి దేవి విగ్రహం ఏర్పాటుకు మరియు ఆవిష్కరించడంలో కృషిచేసిన మాచన్న గారి రాఘవేందర్ రెడ్డిని అభినందించారు. ఎమ్మెల్యే యాదయ్య మాట్లాడుతూ సరస్వతి దేవి చల్లని చూపు అందరి పైన ఉండాలని, విద్యార్థులు రోజు ఉదయం రాగానే సరస్వతి దేవి విగ్రహాన్ని నమస్కరించి పూజించాలని సూచించారు. సరస్వతి దేవి అనుగ్రహంతో విద్యార్థులు చదువులో మంచి ఫలితాలు సాధించాలని కోరారు. దేవుళ్లను పూజించడం ద్వారా మనశ్శాంతి లభిస్తుందని, సరస్వతి మాత ను పూజించి, మంచి నడవడికతో, మంచి పేరు ప్రతిష్టలతో, ఉన్నతంగా చదివి ఉపాధ్యాయులకు గ్రామానికి మంచి పేరు తేవాలని ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు సూచించారు.

మాచాన్న గారి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ అయోధ్యలో బాల రాముని విగ్రహ ప్రృతిష్టాపన జరుగుతున తరుణంలో మహాలింగాపురంలోని ప్రభుత్వ పాఠశాలలో సరస్వతి దేవి విగ్రహాన్ని ఆవిష్కరించడం శుభసూచికం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి గోవిందమ్మ, బిఆర్ఎస్ నాయకులు సాత ప్రవీణ్ కుమార్, బద్దం శశిధర్ రెడ్డి, పాపారావు, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కావలి గోపాల్, ఉపేందర్ రెడ్డి, భవాని యాదగిరి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## కరసేవకుల త్యాగఫలం అయోధ్య రామ మందిరం... ఘనంగా కరసేవకులకు సన్మానం...

**గోవుల సంరక్షణకి విరాళం అందించిన అర్చనపల్లి సూర్యారావు**

**కూకట్‌పల్లి, వెలుతురు:**
కరసేవకుల త్యాగఫలం అయోధ్య రామ మందిరం నిర్మాణం అని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు హర్షణపల్లి సూర్యరావు పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు పన్నాల హరీష్ రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అర్షణపల్లి సూర్యరావు ఆలయాలను పరిశుభ్రం కార్యక్రమంలో భాగంగా శనివారం కెపిహెచ్బి కాలనీ వేణుగోపాలస్వామి ఆలయంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించి ఆలయ ప్రాంగణాన్ని శుభ్రపరచారు. అనంతరం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులుగా రెండవసారి నియమితులైన సందర్భంగా పన్నాల హరీష్ రెడ్డి ని హర్షణపల్లి సూర్యరావు ఘనంగా శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ నేపథ్యంలో రేపు అయోధ్యలో జరగనున్న చారిత్రాత్మక ఘట్టం శ్రీ రామ మందిర ప్రారంభము మరియు శ్రీరాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ట తరుణంలో 1992లో సంపరివార్ పిలుపుమేరకు అయోధ్యలో జరిగిన కరసేవ కార్యక్రమంలో పాల్గొన్న కర సేవకులను గుర్తించి నాడు వారు చేసిన త్యాగానికి కర సేవకులు మహేష్, శ్రీనివాస్ రెడ్డి లను బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అర్శనపల్లి సూర్యారావు ఘనంగా సత్కరించారు. అలాగే ఆలయం గోశాలను సందర్శించిన సూర్యారావు గోవుల సంరక్షణకు తీసుకుంటున్న జాగ్రత్తలను, విషయాలను గోశాల నిర్వాహకులను అడిగి తెలుసుకొని నెల రోజులకు గోవులకు అయ్యే గ్రాస్ ఖర్చు 20 వేల రూపాయలను వారికి అందజేసి గోశాల నిర్వహణ చాలా బాగుందని వారిని అభినందించారు. ఇలాగే గోసేవ చేసుకునే భాగ్యం అందరికీ కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు చౌదరి ధర్మారావు, కూకట్ పల్లి డివిజన్ అధ్యక్షులు అనంత నాగరాజు, భూపాల్ రెడ్డి కూకట్ పల్లి బిజెపి నాయకులు ఈరంటి సాయికుమార్, మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మానవాళికే బట్టను పరిచయం చేసిన గొప్ప కుటుంబం పద్మశాలీయులు....

**నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్**

**శేర్లింగంపల్లి, వెలుతురు:**
ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాల సాధన, పద్మశాలీల చేనేత కుటుంబాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లవేళలా కృషి చేస్తుందని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ అన్నారు. శనివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రం గచ్చిబౌలి లో హైటెక్ సిటీ పద్మశాలి సంఘం అధ్యక్షులు గంజి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన పద్మశాలి సంఘం కార్యవర్గ ప్రమాణస్వీకార మరియు నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ బాపూజీ స్థాపించిన రాజమొహల్లా పద్మశాలి భవన్ కేంద్రంగా రాష్ట్ర వ్యాప్త కార్యాచరణ ప్రణాళికతో తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. నూతనంగా పదవీ ప్రమాణ స్వీకారం చేసిన కార్యవర్గం ప్రతి పద్మశాలిని చైతన్య వంతం చేయాలని కోరారు. ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం మంత్రి పదవిని తృణ ప్రాయంగా పదవికి రాజీనామా చేసిన బహుజన బిడ్డ బాపూజీ,1941 సంవత్సరంలో చేనేత సహకార సంఘాల వ్యవస్థను పటిష్ట పరచారు, బాపూజీ ఆశయ సాధనకోసం ఎప్పటికప్పుడు ప్రభుత్వంతో సంప్రదించి కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు. సంఘటితంగా పద్మశాలీలు అందరూ కదలాలని పిలుపునిచ్చారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని



ఎన్నుకున్నారు. అధ్యక్షులు గంజి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి వరప్రసాద్, గౌరవ అధ్యక్షులు మెరువ సత్యనారాయణ, కోశాధికారి చెన్న రాము, ఉపాధ్యక్షులు గడ్డం వెంకటేష్, పాలాది ప్రభాకర్, సిలివేరు మహేష్, కుకుడాల ఆంజనేయులు, శ్రీదేవి వైద్య,ముఖ్య సలహాదారులు బొల్లి కృష్ణహరి, పండాల నరసింహులు, సలహాదారులు, చింతకింది విటల్, మోత్కూర్ విజయ లక్ష్మి, న్యాయ సలహాదారులు అనిల్ వైద్య, ఆర్థిక సలహాదారులు గంజి సాయికృష్ణ, కార్యనిర్వాహక కార్యదర్శి గద్దె శ్రీనివాస్, పులి జాల శివప్రసాద్, ఆడెపు మల్లేష్, గంజి అనురాధ, సాంస్కృతిక నిర్వాహకులు తిరుమల రఘురామ్, ప్రచార కార్యదర్శి, గడ్డం సురేష్, గద్దె జ్యోతి, తాటి విజయలక్ష్మి కార్యదర్శి కరుణాతం మునిందర్ తదితరులు ఎన్నికయ్యారు.

ఈ కార్యక్రమంలో నాయకులు మన్నేపల్లి సాంబశివరావు, గోపాల్,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

## బిఎల్‌వోలకు వసతులు కరువు

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి (వెలుతురు న్యూస్):**
రాష్ట్ర ఎన్నికల సంగం ఆదేశాల మేరకు నేడు,రేపు నూతనంగా ఓటర్ల జాబితా యందు పేర్లు నమోదు ,తొలగించుట,మార్పు చేర్పుల విషయమై అర్జీలు పారం నంబర్ 6,7,8ల ద్వారా తీసుకొనుటకుగాను స్పెషల్ క్యాంపెయిన్ డేను నిర్వహించ బడును.

వికారాబాద్ పట్టణంలో పని చేసే బిల్ ఓలు చెట్ల కింద కూర్చుని డ్యూటీ లు నిర్వహిస్తున్నారు.బిఎల్ ఓ లకు ఏలాంటి సదుపాయాలు కల్పియించకుండా అధికారులు దాటవేస్తున్నారని బిఎల్ఓలు మండిపడుతున్నారు.కూర్చునేందుకు కనీసం కుర్చీలు, రాయడం కోసం టేబుల్స్ ,మౌలిక సదుపాయాలు కల్పించడం లేదని బాధను వ్యక్తం చేస్తున్నారు.



# కూకట్‌పల్లి ఇస్కాన్ టెంపుల్ ఆధ్వర్యంలో ప్రత్యేక శోభాయాత్ర..

**కూకట్‌పల్లి, వెలుతురు:** అయోధ్యలో రామ మందిరం ప్రారంభోత్సవం మరియు ప్రాణ ప్రతిష్ట సందర్భంగా కూకట్ పల్లి ఇస్కాన్ టెంపుల్ ఆధ్వర్యంలో రేపు మధ్యాహ్నం మూడు గంటలకు శోభాయాత్ర నిర్వహిస్తున్నట్టు నిర్వాహకులు శనివారం విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హైదర్‌నగర్‌లోని మైసమ్మ దేవాలయం నుండి ఈ శోభాయాత్ర ప్రారంభమై నిజాంపేట్ చౌరస్తా, జె ఎన్ టి యూ, వివేకానంద నగర్, క్రొమో షో రూమ్ మీదగా మెట్రో షాపింగ్ మాల్ సమీపంలోని హుడా పార్కింగ్ దగ్గర శోభయాత్ర ముగుస్తుందని పేర్కొన్నారు. శ్రీరాముడు, సీతా, లక్ష్మణుడు మరియు హనుమంతుడు రథని అధిరోహించగా శోభయాత్ర కొనసాగుతుందని తెలిపారు. అయోధ్య రామమందిర నిర్మాణం మన దేశ చరిత్రలో కొత్త శకానికి నాంది అని, ఇది మన వైదిక సంస్కృతి అన్నారు. ఈ రథయాత్రలో వేలాదిమంది వైష్ణవ భక్తులు పాల్గొని సంప్రదాయ నృత్యాలు చేస్తూ, భక్త బృందాలచే శ్రావణమైన కీర్తనలు ఆలపిస్తూ రథయాత్ర సాగుతుందని తెలిపారు. ఇస్కాన్ టెంపుల్ ఆధ్వర్యంలో అయోధ్యలో మెగా అన్న ప్రసాద వితరణ నిర్వహిస్తున్నామని, ప్రతిరోజు 30 వేల మందికి పైగా



సాధువులకు నెల రోజులు ఉచిత అన్న ప్రసాదాన్ని అందిస్తున్నామని తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీ రాముని కరుణ కటాక్షలు పొందాలని అనంతరం స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని భక్తులను కోరారు. శోభ యాత్ర సందర్భంగా సుమారు అయిదు వేల మందికి అన్న ప్రసాదాలు ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.



# కోహీర్ ఎస్టీ సెల్ చైర్మన్ రాథోడ్ వినోద్ కుమార్‌కు ఘన సన్మానం

**పార్టీ బలోపేతం తను మరింత కోసం కృషి చేయాలి**

**పిచేర్యాగడి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వీరా రెడ్డి**

**జహీరాబాద్, 20 జనవరి, వెలుతురు :**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం కోహిర్ మండలం కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ చైర్మన్‌గా ఇటీవల నూతనంగా నియమితుడైనా రాథోడ్ వినోద్ కుమార్ కు శనివారం పిచేర్యాగడి గ్రామ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు వీరా రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పని చేసిన వారికీ తప్పకుండ భవిష్యత్తు ఉంటుందన్నారు. అదేవిదంగా మండలంలో వున్నా ఆదివాసీ, గిరిజన సమస్యలు పరిష్కారం కోసం తను పని చేయాలనీ సూచించారు. ముమ్ముందు మరిన్నో పదవులు పొందే విధంగా పార్టీ కోసం అహర్నిషాలు కృషి చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులకు వ్యతిరేకంగా చట్టాలు చేసి పేదల పొట్టగొడుతున్న బిజెపి ప్రభుత్వం

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి (వెలుతురు న్యూస్):**
శనివారం సిఐటియు ఏఐఏడబ్ల్యూ . ఏఐకేఎస్ ఆధ్వర్యంలో కార్మిక, కర్షక మైత్రి జిల్లా సదస్సు లో మాట్లాడుతున్న ఏఐడబ్ల్యూ జిల్లా కార్యదర్శి ఎం వెంకయ్య, సీఐటీయూ జిల్లా కార్యదర్శి పి రామకృష్ణ, సీఐటీయూ మహిపాల్ రైతు సంఘం బుగ్గాప్ప తదితరులు.మాట్లాడుతూ....బిజెపి ప్రభుత్వం పేదలకు కార్మికులకు వ్యవసాయ కార్మిక కర్షకలకు వ్యతిరేక చట్టాలు తిస్కొచి పొట్టకొడుతుంది.





హక్కులు కలారస్తుంది. ప్రతి ఒక్కరికి కతలో నేటికీ 15లక్షలు ఇవ్వలేదు ఏడాదికి 2లక్షల ఉద్యోగాలు లేవు. లెబార్ చట్టాలను పెట్టుబడిదారులకు అనుకూలంగా పేదలకు కార్మికులకు వ్యవసాయ కార్మిక లకు వ్యతిరేకంగా బిజెపి పాలన ఉన్నది బూటకపు మతోన్మాద బిజెపి పార్టీ మేడలు వంచెందుకు ఫిబ్రవరి16న దేశ గ్రామీణ బందు కోసం కార్మిక కర్షక వ్యవసాయ కార్మిక వర్గం మైత్రి జిల్లా మీటింగ్ జరిగింది బందులో అన్నివర్గాల ప్రజలు పాల్గొనలి అన్నారు

# జిల్లాలో నేరాలను చేధించుటలో సెంట్రల్ క్రైమ్ స్టేషన్ అధికారుల ముఖ్య పాత్ర పోషించాలి

**- జిల్లా ఎస్పీ నంద్యాల కోటి రెడ్డి**

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి (వెలుతురు న్యూస్):**
సంవత్సర తనికిల్లో భాగంగా జిల్లా ఎస్పీ సిసిఎస్ అధికారులతో సమావేశం అయ్యి , సిసిఎస్ కు సంబందించిన పలు రికార్డ్స్ ను పరిశీలించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఎస్పీ మాట్లాడుతూ సిసిఎస్ అధికారులు జిల్లా లో జరిగే క్రైమ్‌పైన అవగాహన కల్గి ఉండాలి,నేరస్థులపైనా పకడ్బందిగా నిఘా పెట్టాలి, జిల్లాలో జరిగిన క్రైమ్ ను చేధించుటలో ముఖ్య భూమిక పోషిస్తూ, జిల్లా పోలీస్



అధికారులకు కేసులలో మెళుకువలు తెలియజేయాలి.పదే పదే నేరాలకు పాల్పడే నేరస్థులపైనా రికార్డులు నమోదు చేసి వారికి కౌన్సిలింగ్‌లు ఏర్పాటు చేయాలి అని ఎస్పీ తెలిపినారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ యు.రవీందర్ రెడ్డి, సిసిఎస్ ఇన్స్పెక్టర్ లు బల్వంతయ్య బాలస్వామి, డిసిఆర్‌బి ఇన్స్పెక్టర్ వెంకటేశం సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.

# యానిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ త్వరలోనే రీ ఓపెన్ చేయించాలి..

**వికారాబాద్ పట్టణంలో ఉన్న కుక్కల బెడదను తగ్గిస్తాం**


**- మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్**

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి (వెలుతురు న్యూస్):**
వికారాబాద్ పట్టణంలో ఉన్న కుక్కల బెడదను తగ్గించడానికి ఇప్పటికే చర్యలు చేపట్టడం జరిగిందని, వీలైనంత తొందరగా సమస్యను పరిష్కరిస్తామని వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ తెలిపారు. వికారాబాద్ పట్టణంలో కుక్కల బెడద చాలా ఎక్కువగా ఉందని, శునకాలు ఎక్కడ పడితే అక్కడ మనుషులపై దాడి చేస్తున్నాయని శనివారం గరీబ్ నగర్ వాసులు, నిన్న రాజీవ్ నగర్ వాసులు చైర్ పర్సన్ మంజుల గారికి వినతిపత్రం అందజేశారు.



ఈ సందర్భంగా చైర్ పర్సన్ స్పందిస్తూ... కుక్కల బెడద పట్ల పట్టణ ప్రజల నుంచి అనేక ఫిర్యాదులు వచ్చాయి. ఈ సమస్యను పరిష్కరించడం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని, ఇప్పటికే కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ గారి దృష్టికి పలుమార్లు తీసుకెళ్లడం జరిగింది అన్నారు. త్వరలోనే అనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ ను రీ ఓపెన్ చేయించి సమస్యను పరిష్కరిస్తామని అన్నారు. ఈ సందర్భంగా రాజీవ్ నగర్, గరీబ్ నగర్ వాసులు సంతోషం వ్యక్తం చేశారు.





# జహీరాబాద్‌లో సిపిఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుకి అభినందన సభ

**అందరిలా పార్టీలు మారితే ఎన్నో పదవులు చేపట్టే అవకాశం వచ్చి ఉండేది**

**రాష్ట్ర చరిత్రలో ఎంతోమంది పదవులు, సొంత లాభం కోసం ఎన్నో పార్టీలు మారారు**

**రాష్ట్రంలో జగన్, పవన్ కళ్యాణ్, చిరంజీవి, టీడీపీ లాంటి ఎన్నో పార్టీలు వస్తాయి పోతాయ్**

**రైతు కూలీలు, రిక్షా కార్మికులు, శ్రామిక, బీద వర్గాల కోసం పనిచేసే ఏకైక పార్టీ ఎర్రజెండా పార్టీ**

**సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**

**జహీరాబాద్, 20 జనవరి, వెలుతురు :**
సూర్యకిరణాల నుంచి పుట్టిన వేగుచుక్క లాంటి వాళ్లని.. నమ్మిన సిద్ధాంతం, నైతిక విలువల కోసం తుది వరకు ఎర్రజెండా నీడలో పనిచేస్తారని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణములోని భరత్ నగర్ లో శనివారం సిపిఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సిపిఐ జనరల్ బాడీ మీటింగ్ లో ముఖ్య అతిధిగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందరిలా పార్టీలు మారితే ఎన్నో పదవులు చేపట్టే అవకాశం వచ్చి ఉండేదని అన్నారు. రాష్ట్ర చరిత్రలో ఎంతోమంది పదవులు, సొంత లాభం కోసం ఎన్నో పార్టీలు మారారని గుర్తు చేశారు. కానీ రైతు కూలీలు, రిక్షా కార్మికులు, శ్రామిక, సబండ వర్గాల కోసం పనిచేసే ఏకైక పార్టీ ఎర్రజెండా పార్టీ అని గుర్తు చేశారు. రాష్ట్రంలో సురవరం సుధాకర్ రెడ్డి, సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ లాంటి నాయకులు ఎంతో మందికి స్ఫూర్తిదాయకమని గుర్తు చేశారు. వీరు పదవుల కోసం పార్టీలు మారితే ఎన్నో పదవులు కాళ్ల వద్దకు వచ్చేయని రాష్ట్రంలో జగన్, పవన్ కళ్యాణ్, చిరంజీవి, టీడీపీ, ఇలాంటి ఎన్నో పార్టీలు వస్తాయి పోతాయ్ అన్నారు. ఒకప్పుడు రాష్ట్రాన్ని ఏలిన టిడిపి నాయకుడు లేక కనుమరుగైందని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిన గులాబీ పార్టీ మరో మారు ఓడిపోతే టిడిపికు పట్టిన గతి పడుతుందని జోష్యం చెప్పారు.


పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్ర లక్ష్యాలు నెరవేర్చేందుకు కాంగ్రెస్ తో కలిసి పనిచేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కునమనేని సాంబశివరావు, సీపీఐ సంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ నర్సింహ, సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వి.ప్రకాష్ రావు, సీపీఐ సిద్దిపెట్ జిల్లా కార్యదర్శి మందపవన్, సీపీఐ జిల్లా కార్యదర్శి సయ్యద్ జలాలొద్దిన్ మరియు సిపిఐ కార్యకర్తలు పాల్గొన్నారు.

# దేశంలో రామరాజ్య స్థాపన కోసం నరేంద్ర మోడీ కృషి

**బీజేవైఎం నేషనల్ ఆఫీస్ కోఆర్డినేటర్ కుమార్ యాదవ్..**

**ఆల్విన్ కాలనీ, వెలుతురు:**
దేశంలో రామ రాజ్య స్థాపన కోసం ప్రధాని నరేంద్ర మోడీ కృషి చేస్తున్నారని బిజెవైఎం నేషనల్ ఆఫీస్ కోఆర్డినేటర్ కుమార్ యాదవ్ అన్నారు. శనివారం ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ హనుమాన్ దేవాలయంలో డివిజన్ అధ్యక్షులు కమలాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్వచ్ఛభారత్ కార్యక్రమంలో కుమార్ యాదవ్ స్థానిక నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కుమార్ యాదవ్ మాట్లాడుతూ అయోధ్యలో రాముని ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమం దేశంలో ఒక యజ్ఞం లాగా జరుగుతుందన్నారు.

ప్రజలందరూ భాగస్వామ్యం కావడం ప్రపంచానికి గొప్ప సందేశాన్ని పంపినట్టుగా ఉంది అన్నారు. ఇంత గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన నరేంద్ర మోడీ కి ధన్యవాదాలు తెలిపారు. స్వచ్ఛమైన వాతావరణంలో స్వచ్ఛమైన మనుసు కలిగిన రాముని ప్రతిజ్ఞ జరగడం కోసం ఆలయాలను శుద్ధి చేసుకొని, పరిసరాలను పరిశుభ్రంగా చేయాలని మోడీ ఇచ్చిన ఒక్క పిలుపుతో ప్రజలందరూ పాటించడం చాలా సంతోషంగా ఉంది అన్నారు. స్వచ్ఛ ప్రభుత్వాన్ని నడుపుతూ దేశంలో రామరాజ్యం స్థాపించడం



కోసం నిరంతరం కృషి చేస్తున్నాడు అన్నారు. అందుకోసం మనమంతా మద్దతుగా నిలుద్దాం అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవీందర్ రావు, జిల్లా ఉపాధ్యక్షులు రామరాజు,మహిళ మోర్చ నాయకురాలు స్రవంతి, నాయకులు నర్సింహ రెడ్డి, రమేష్, రాజు జిహెచ్ఎంసి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆచార్య డిగ్రీ కళాశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు

**సమయ పాలన పాటుస్తూ, తల్లిదండ్రులను, గురువులను గౌరవించాలి**

**విద్యార్థులందరూ చక్కగా చదువుకొని, ఉన్నత శిఖరాలను అధిరోహించి , సమాజానికి ఆదర్శవంతంగా ఉండాలి**

**సీనియర్ సివిల్ జడ్జి, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ సూరి కృష్ణ**

**జహీరాబాద్, 20 జనవరి, వెలుతురు :**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండల లీగల్ సర్వీసెస్ కమిటీ వారి ఆధ్వర్యంలో స్థానిక ఆచార్య డిగ్రీ కళాశాలలో న్యాయ విజ్ఞాన సదస్సును సీనియర్ సివిల్ జడ్జి, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ సూరి కృష్ణ నిర్వహించి విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి సూరి కృష్ణ మాట్లాడుతూ సమయ పాలన పాటించాలని, తల్లిదండ్రులను, గురువులను గౌరవించాలని సూచించారు. విద్యార్థులందరూ చక్కగా చదువుకొని, ఉన్నత శిఖరాలను అధిరోహించి, సమాజానికి ఆదర్శవంతంగా ఉండాలని సూచించారు.

కార్యక్రమంలో పోక్సో చట్టం, సమా చార హక్కు చట్టం, మోటారు వాహనాల చట్టం, బాలకార్మిక నిర్మూలన చట్టం, బాల్య వివాహ నిరోధక చట్టం, జువైనైల్ జస్టిస్ యాక్ట్,




ఉచిత న్యాయసేవా సహాయంపై విద్యార్థులకు తెలియజేసారు. లైసెన్స్ లేకుండా వాహనాలు నడపకూడదని, నడిపితే గనక వారి తల్లిదండ్రులు కూడా శిక్షార్హులేనని పేర్కొన్నారు. బాల్య వివాహ బాధితులు, బాల కార్మికులు ఎక్కడైనా ఉన్నట్లు గుర్తిస్తే స్థానిక తహసీల్దార్ లేదా స్థానిక పోలీస్ అధికారికి లేదా మండల లీగల్ సర్వీసెస్ కార్యా లయంలో గాని లేదా 1098కి ఫోన్ ద్వారా తెలుపవచ్చని సూచించారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలియజేసారు. ఏ సమాచారం గురించి తెలుసుకోవాలనుకున్న మండల లీగల్ సర్వీసెస్ కమిటీ కార్యాలయంను సంప్రదించవచ్చని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఏజిపి శ్రీనివాస్ రెడ్డి, న్యాయవాదులు శ్రీనివాస్ ఖన్నా, గోపాల్, రుద్రయ్య స్వామి, బుజ్జమ్మ, మహేష్, లీగల్ సర్వీసెస్ సిబ్బంది, పారాలీగల్ వాలంటీర్లు, కళాశాల ప్రధానోపాధ్యాయులు అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# ఓటర్ నమోదు శిబిరాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**కొల్చారం, జనవరి 20(వెలుతురు న్యూస్):** కొల్చారం మండలం అప్పాజీ పల్లి గ్రామంలో ఓటరు నమోదు ప్రక్రియను ఏర్పాటుచేసిన 55వ పోలింగ్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాజర్షి షా శనివారం తనిఖీ చేశారు. ఫోటో ది నమోదు ప్రక్రియ, ఫామ్ 6,7,8 లలో వచ్చిన దరఖాస్తుల వివరాలు, ఆన్లైన్లో పొందుపరిచే తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. అదనపు ఓటరు కార్డులు ఉంటే తొలగించాలని, చివరికైనా పోలింగ్ కేంద్రాలలో మార్పులు ఉంటే ప్రజలకు ముందుగానే తెలియజేయాలని అధికారులకు సూచించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు పూర్తయిన యువకులు ఫామ్ 6,7 ద్వారా ఓటు హక్కు కు దరఖాస్తు చేసుకోవాలని, ఓటర్ కార్డులో మార్పులు చేర్పుల కొరకు ఫారం 8 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ఆర్డీవో శ్రీనివాసులు, తహసిల్దార్ మహమ్మద్ గఫర్ మియా, ఎంపీడీవో గణేష్ రెడ్డి, డిప్యూటీ తహసిల్దార్, ఆర్ ఐ ప్రభాకర్, బిఎల్వోలు తదితరులు పాల్గొన్నారు.


# సీతారాముల కళ్యాణానికి హాజరైన బీసీ కుల సంఘాల ఐక్యవేదిక నాయకులు

**హైదరాబాద్ వెలుతురు జనవరి 20:** శ్రీరాముని పూజా శనివారం రోజున బీసీ కుల సంఘాల ఐక్యవేదిక మరియు శ్రీకృష్ణ భారత యాదవ సేవా సమితి ఆధ్వర్యంలో అయోధ్య బాల రాముని ప్రాణ ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా



శనివారం రోజున ఖైరతాబాద్ మెట్రో స్టేషన్ పక్కన సీతారాముల కళ్యాణం చేయడం జరిగింది, ఈ పూజా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హైదరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి శ్రీ భగవంత రావు, బీసీ కుల సంఘాల ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కాటం నరసింహ యాదవ్, రంగారెడ్డి జిల్లా బీసీ కుల సంఘాల ఐక్యవేదిక అధ్యక్షులు వడ్డగోని అంజయ్య గౌడ్, యంజల్ మున్సిపాలిటీ అధ్యక్షులు మునగపాటి పరమేష్ నేత పాల్గొనడం జరిగింది మరియు రాష్ట్ర కమిటీ సిటీ కమిటీ అందరూ పాల్గొనడం జరిగింది.





# తమిళనాడులో ప్రధాని ఆలయ సందర్శన

## శ్రీరంగంలో గజరాజు ఆశిస్సులు తీసుకున్న మోడీ

**చెన్నై,జనవరి20(వెలుతురు):** ప్రధాని మోడీ తమిళనాడు పర్యటనలో పలు ఆలయాలను సందర్శించారు. తమిళనాడులోని తిరుచిరాపల్లిలో ప్రధాని మోదీ పర్యటనలో ఇవాళ ఆసక్తికర పరిణామం చోటు చేసుకుంది. జనవరి 22న అయోధ్య రాములోరి ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమానికి ముందు తిరుచిరాపల్లిలోని శ్రీ రంగనాథ స్వామి ఆశీర్వాదానికి వచ్చారు. ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం అక్కడే ఉన్న ఆండాళ్ అనే గజరాజుకి ప్రధాని మేత తినిపించారు. అనంతరం గజరాజు ప్రధానిని ఆశీర్వదించింది. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్



మీడియాలో వైరల్‌గా మారింది. ప్రధాని మోదీకి దేవుడి ఆశీర్వాదం లభించిందని నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. ఈ సందర్భంగా ప్రధాని కంబరామాయణం శ్లోకాలను విన్నారు. అనంతరం రామేశ్వరంలోని రామనాథస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.

# కాంగ్రెస్‌తోనే ప్రజాపాలన సాధ్యం...

## రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి

**నిజామాబాద్,జనవరి20(వెలుతురు):** కాంగ్రెస్‌తోనే ప్రజాపాలన సాధ్యమని రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి పేర్కొన్నారు. సిరికొండ మండలంలోని గడ్కోల్‌లో కప్పల వాగుపై రూ.12 కోట్లతో నిర్మించనున్న హైలెవల్ బ్రిడ్జికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా భూపతిరెడ్డి మాట్లాడుతూ.. ఆరు గ్యారంటీలతో ప్రతీ ఒక్కరికి లబ్ధి చేకూరుతోందన్నారు. గడ్కోల్‌ను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. తన గెలుపుకోసం పనిచేసిన ప్రతిఒక్కరికీ అండగా ఉంటానన్నారు. పార్టీ మండలాధ్యక్షుడు బాకారం రవి, జిల్లా కార్యదర్శి వెలమ భాస్కర్‌రెడ్డి, కుందేళ్ల శ్రీనివాస్, సంతోష్ రెడ్డి, ఎర్రన్న పాల్గొన్నారు. వాడిలో బ్రిడ్జి పనులకు శంకుస్థాపన చేశారు. బ్రిడ్జి నిర్మాణానికి రూ. 9.50 కోట్ల నిధులు కేటాయించినట్లు తెలిపారు. వానాకాలంలో వరదల కారణంగా లో లెవల్ బ్రిడ్జిపై నుంచి నీటి ప్రవాహం పెరిగి రాకపోకలకు ఆటంకం కలుగుతుండడంతో హైలెవల్ బ్రిడ్జిని నిర్మిస్తున్నట్లు చెప్పారు. పనులు పూర్తయితే బ్రిడ్జిపై నుంచి రాకపోకలు సాగించే వారికి తిప్పలు తప్పుతాయన్నారు. వాడి సర్పంచి గంగవ్వ, మండలాధ్యక్షుడు ఆర్మూర్?చిన్న బాలరాజు, లీడర్లు శ్రీనివాస్, బొర్రన్న, లింబ్యా నాయక్పా ల్గొన్నారు. డిచ్‌పల్లి, ఇందల్వాయి మండలాల్లోని పలు హైలెవల్ బ్రిడ్జిలకు రూరల్‌ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి శుక్రవారం శంకుస్థాపన చేశారు. నడిపల్లి వద్ద, ఇందల్వాయి మండలం వెంగల్‌పాడ్, లింగాపూర్‌వద్ద ఆయన శంకుస్థాపన చేశారు. భూపతిరెడ్డి మాట్లాడుతూ బ్రిడ్జి నిర్మాణ పనులు వేగంగా జరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు.

# సిఎం రేవంత్ వ్యాఖ్యలు దారుణం

## విదేశాల్లో రాష్ట్ర పరువు తీసిన రేవంత్

## మండిపడ్డ బిఆర్ఎస్ నేత దాసోజు శ్రవణ్

**హైదరాబాద్,జనవరి20(వెలుతురు):** అబద్దాల పునాదులపై సీఎం రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చారని బీఆర్ఎస్ నేత దాసోజు శ్రవణ్ విమర్శించారు. దావోస్‌లో ముఖ్యమంత్రి వ్యాఖ్యలను తీవ్రంగా ఖడిస్తున్నామని చెప్పారు. పెట్టుబడుల ప్రకటనల్లో కూడా రేవంత్ రెడ్డి అబద్దాలు చెబుతున్నారని ఎద్దేవాచేశారు. అబద్దానికి, అహంకారానికి నిలువెత్తు రూపం రేవంత్ రెడ్డి అని విమర్శించారు. లండన్ వెళ్లి తెలంగాణ సీఎం పదవి విలువ తీస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు.రాష్ట్ర ప్రతిష్టను దెబ్బతీసేలా రేవంత్ మాట్లాడారని విమర్శించారు. కేటీఆర్‌పై రేవంత్ రెడ్డి దుర్మార్గమైన మాటలు మాట్లాడారని ఆగ్రహం వ్యక్తంచేశారు. హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో పార్టీ నేత



మన్నె క్రిశాంక్‌తో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో ఐటీ ఎగుమతులను రూ.57 వేల కోట్ల నుంచి రూ.2 లక్షల కోట్లకు తీసుకెళ్లామన్నారు. ఐటీ రంగంలో 10 లక్షల ఉద్యోగాలు కల్పించామని చెప్పారు. లోక్‌సభలో అదానీపై రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు చేశారు. అదే అదానీతో రేవంత్ ఎంవోయూలు కుదుర్చుకున్నారని విమర్శించారు. అదానీతో ఢిల్లీలో కాంగ్రెస్ కుస్తీ.. తెలంగాణలో దోస్తీ అన్నట్లు ప్రస్తుం పరిస్థి ఉందని చెప్పారు.

రేవంత్ తెలంగాణను అదానీకి తాకట్టు ఎందుకు పెడుతున్నారని ప్రశ్నించారు. ప్రధాని మోదీని కలిసిన తర్వాతే అదానీతో ఒప్పందాలు కుదుర్చుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. మోదీ తొత్తుగా పనిచేస్తున్న అదానీతో రేవంత్ దోస్తీ ఏందని ప్రశ్నించారు. రక్షణ రంగంలో అదానీకి అనుభవం లేదని రాహుల్ గాంధీ అన్నారని, తెలంగాణలో ఆయన డిఫెన్స్ పరిశ్రమలకు రేవంత్ అనుమతులు ఇస్తున్నారని చెప్పారు. దొంగలు దొంగలు దేశాలు పంచుకున్నట్లుగా అదానీ, రేవంత్ దోస్తీ ఉందని విమర్శించారు. అదానీ ప్రతిపాదనలను కేసీఆర్ తిరస్కరించారని గుర్తుచేశారు. గతంలో కేటీఆర్ హయాంలో చేసుకున్న ఒప్పందాలను కూడా ఇప్పుడు చేసుకున్నట్లు చెబుతున్నారని తెలిపారు.

# నకిలీ ఓట్ల నమోదులో చర్యలు తీసుకోవాలి

## కారకులైన నేతలపై కేసులు నమోదు చేయాలి

## ఓటుకు ఆధార్ అనుసంధానం చేయాల్సందే

## టిడిపి నేత వర్ల రామయ్య డిమాండ్

**తిరుపతి,జనవరి20(వెలుతురు):** ఏపీలో నకిలీ ఓట్ల అంశం క్రమంగా మరింత వేడెక్కుతోంది. 2021 తిరుపతి ఎంపీ ఎన్నికల్లో ఫేక్ ఓట్లు ఉన్నాయని తేలడంతో అన్నమయ్య జిల్లా కలెక్టర్ గిరీశా సస్పెండ్‌ను సస్పెండ్ చేశారు. దీంతో ప్రస్తుతం దొంగ ఓట్ల అంశం గురించి రాజకీయ వర్గాల్లో పెద్ద ఎత్తున దుమారం రేపుతోంది. ఈ క్రమంలో తాజాగా టీడీపీ నేత వర్ల రామయ్య దొంగ ఓట్లకు కారకులైన నేతలపై కూడా చర్యలు తీసుకోవాలని కేంద్ర ఎన్నికల సంఘం అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతోపాటు 2023 మార్చిలో జరిగిన మూడు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల అక్రమాలపై కూడా ప్రస్తావించారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అధికారపార్టీ నాయకులు అధికారుల సహకారంలో పెద్ద ఎత్తున అక్రమాలకు పాల్పడ్డారని తెలిపారు. గ్రాడ్యుయేట్లు కానీ వారిని సైతం గ్రాడ్యుయేట్లుగా ఓటు హక్కు కల్పించి బోగస్ ఓట్లు వేసుకున్నారని ఆరోపించారు. కానీ అక్రమాలకు పాల్పడిన అధికారపార్టీ నేతలపై గానీ, అధికారులపై గానీ ఇప్పటివరకు



ఎటువంటి చర్యలు తీసుకోలేదని అన్నారు. గ్రాడ్యుయేట్ ఎన్నికల అక్రమాలపై ప్రతీ పిర్యాదుతోపాటు ఆధారాలను సైతం ఎలక్షన్ కమిషన్‌కు పంపామని ఈ సందర్భంగా వెల్లడించారు.

ఫిర్యాదుపై చట్టప్రకారం ఇద్దరు తిరుపతి మునిసిపల్ కార్పొరేటర్లపై ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేశారని తెలిపారు. కానీ ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు వర్ల రామయ్య. దొంగ సర్టిఫికేట్లతో గ్రాడ్యుయేట్లుగా సర్టి÷ చేసి ఓటు హక్కు కల్పించిన ఈఆర్ఓ, ఏఈఆర్ఓలుపై ఎటువంటి చర్యలు తీసుకోలేదని గుర్తుచేశారు. అసలు రాష్ట్రంలో ఎంతమంది గ్రాడ్యుయేట్లు ఓటు హక్కు పొందారన్న సమాచారం అడిగినప్పటికీ నేటికి కూడా ఇవ్వలేదని చెప్పారు. అధికార పార్టీ నేతలతో కుమ్మక్కై బోగస్ ఓట్లు నమోదు చేసి ఎన్నికల నిబంధనలను తుంగలో తొక్కిన అధికారులపై చర్యలు తీసుకోవాలని మరోసారి కోరినట్లు టీడీపీ నేత వర్ల రామయ్య తెలిపారు. అంతేకాదు తిరుపతి ఉప ఎన్నికల్లో గిరీషాతో పాటు అనేక మంది అధికారులు, అధికారపార్టీ నేతలు ఎన్నికల అక్రమాలకు పాల్పడ్డారని అన్నారు. గ్రాడ్యుయేట్ ఎన్నికలతో పాటు అన్ని ఎన్నికల్లో అధికార వైఎస్సార్ పార్టీ అక్రమాలకు సహకరించిన ప్రతీ అధికారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. మరోవైపు ఉద్యోగులపై ఒత్తిడి తెచ్చి దొంగ ఓటు ఎపిక్ కార్డుల ముద్రణకు కారణమైన పాలకులపైన కూడా చర్యలు తీసుకోవాలని టీడీపీ ఇంఛార్జ్ సుగుణమ్మ తెలిపారు. ఈ క్రమంలో వారిపై చర్యలు తీసుకోవాలని తిరుపతి జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేశారు. చిన్న చిన్న ఉద్యోగులపై చర్యలు తీసుకుని ఎన్నికల కమిషన్ మిన్నకుంటే సరిపోదని అన్నారు. నకిలీ ఎపిక్ కార్డులకు కారకుడైన భూమన అభినయ రెడ్డిని ఎన్నికలకు అనర్హుడిని చేయాలని కోరారు. అంతేకాదు తిరుపతి నగరంలో ఆదార్ కార్డుతో ఓటర్ కార్డును అనుసంధానం చేయాలని సూచించారు.

# అన్నిరంగాల్లో అభివృద్ధి బిజెపి లక్ష్యం

## నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్

**నిజామాబాద్,జనవరి20(వెలుతురు):** దేశం అన్నీ రంగాల్లో అభివృద్ధి చెందేలా కృషి చేయడమే బీజేపీ సంకల్పమని నిజామాబాద్ ఎంపీ అర్వింద్ పేర్కొన్నారు. సిరి కొండ మండలంలోని కొండాపూర్‌లో వికసిత్ భారత్‌సంకల్ప యాత్రలో ఆయన పాల్గొన్నారు. ప్రపంచంలో ఎక్కడా లేనట్లు కేంద్ర ప్రభుత్వం ఆరోగ్య బీమా పథకాన్ని అమలు చేయగా, రాష్ట్రంలో గతంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ పథకాన్ని రాష్ట్రంలో అమలు చేయకుండా నిర్వీర్యం చేసిందన్నారు. అనంతరం లొంక రామలింగేశ్వర ఆలయాన్ని దర్శించుకున్నారు. జిల్లా అధ్యక్షుడు దినేశ్ కులాచారి, కార్యదర్శి నక్క రాజేశ్వర్, మండలాధ్యక్షుడు రాజేశ్వర్, సర్పంచ్ రమేశ్, బీసీ సెల్‌జిల్లా కార్యదర్శి రామస్వామి, ఎంపీపీ గద్దె భూమన్న





పాల్గొన్నారు. డొంకేశ్వర్‌లోని గవర్నమెంట్ హైస్కూల్‌లో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో జరిగిన బ్యాగుల పంపిణీ కార్యక్రమంలో ఎంపీ పాల్గొన్నారు. ప్రైమరీ క్లాస్ స్టూడెంట్స్ కోసం ఐఐటీ కాన్పూర్ వాళ్లు ఈ బ్యాగ్‌లను ప్రత్యేకంగా డిజైన్ చేసినట్లు చెప్పారు.పార్లమెంట్‌పరిధిలోని స్కూళ్లలో 30 వేల మంది స్టూడెంట్స్‌కు ఈ బ్యాగులు పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. డొంకేశ్వర్ స్కూల్‌లో ఆధునిక అటల్‌ల్యాబ్, ప్యూరి ఫైడ్ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.

# పందుల గుంపుగా వస్తున్న ప్రతిపక్షాలు

## రాష్ట్రన్ని ముక్కలు చేసి..సంపదను దాచుకున్న బాబు

## నాన్‌లోకల్ పొలిటీషియనర్లు మనకు అవసరం లేదు

## విజయవాడలో చంద్రబాబుపై మంత్రి రోజా ఫైర్

**విజయవాడ,జనవరి20(వెలుతురు):** ప్రతిపక్షాలు పందులు వస్తున్నట్లు గుంపులుగా వస్తున్నాయని... ఆ దొంగలకు.. పందులకు బుద్ధి చెప్పాలంటూ మంత్రి రోజా వ్యాఖ్యలు చేశారు. కళాకారులు కళారూపంలో ఆ పని చేయాలన్నారు. అందరం జగనన్న కోసం పని చేయాలని పిలుపునిచ్చారు. టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడిపై మంత్రి రోజా తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ప్రతిపక్షాలను పందులతో పోలుస్తూ మంత్రి విమర్శలు గుప్పించారు. చంద్రబాబు రాష్ట్రాన్ని ముక్కలు చేసి... అప్పులపాలు చేసి.. డబ్బులు హైదరబాద్‌లో దాచుకున్నారని ఆరోపించారు. హైదరాబాద్‌లో ఉండి చుట్టపు చూపుగా ఇక్కడికి వస్తున్నారని మండిపడ్డారు. నాన్ లోకల్ పొలిటీషియన్స్ మనకు అక్కర లేదు అంటూ మంత్రి రోజా వ్యాఖ్యలు చేశారు. తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఏపీ ప్రభుత్వం నిర్వహించిన కళాకారులకు గుర్తింపు కార్డుల పంపిణీ కార్యక్రమంలో మంత్రి రోజా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రం విడిపోయాక కళాకారులకు గుర్తింపు కార్డులు ఇవ్వలేదన్నారు. వారి డేటా గత ప్రభుత్వాలు తీసుకోనందున గుర్తింపు కార్డులు ఇవ్వలేదన్నారు. ఈ రోజు డేటా ఉంది కాబట్టి గుర్తింపు కార్డులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి జిల్లాల్లో పంపిణీ కార్యక్రమం ఉంటుందన్నారు. గుర్తింపు కార్డు ఉంటే దప్పు కళాకారులకు పింఛను ఉంటుందన్నారు. కళాకారులకు అండగా ఉండాలనే జగన్ తనకు మంత్రి పదవి ఇచ్చారన్నారు. ఏపీలో కళాకారులకు ఇచ్చే సంక్షేమ పథకాలు ప్రక్క రాష్ట్రాల్లోనూ ఇవ్వలేదని మంత్రి రోజా పర్కొన్నారు. ప్రభుత్వంపై వ్యతిరేక కథనాలు రాస్తున్న పచ్చపత్రికలపై మంత్రి ఆర్కే.రోజా ఫైర్ అయ్యారు. రాజ్యాంగాన్ని రచించిన అంబేద్కర్ అంటే మీకు గౌరవం లేదా





అని సూటిగా ప్రశ్నించారు. అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని చూపించేందుకు మనసు రాలేదా అని మండిపడ్డారు. అంబేద్కర్‌కు నిజమైన వారసుడు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అని తెలిపారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని అందరూ అభినందిస్తుంటే పచ్చ మీడియా తట్టుకోలేక పోతోందని అన్నారు. పచ్చ మీడియాను..పత్రికలను బహిష్కరించాలన్నారు. శుక్రవారం రోజున ఒక్క నిమిషం కూడా అంబేద్కర్‌ను చూపించలేకపోయారని మంత్రి రోజా తెలిపారు. అంబేద్కర్‌ను పచ్చమీడియా అవమానించిందని.. అంబేద్కర్‌కు అండగా నిలబడిన వర్గాలను కూడా అవమానించిందని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కాల్ మనీ సెక్స్ రాకెట్ అంశాన్ని డైవర్ట్ చేయడానికి అంబేద్కర్ విగ్రహాన్ని వాడుకున్న వ్యక్తి చంద్రబాబు అని మండిపడ్డారు. వంద అడుగుల విగ్రహం పెడతానని చెప్పిన చంద్రబాబు.. ఒక్క విగ్రహమైనా పెట్టాడా? అని ప్రశ్నించారు. ప్రచారాలు, సమస్యల డైవర్షన్‌కు చంద్రబాబు అంబేద్కర్‌ను వాడుకున్నారని అన్నారు. తోపు.. తురుము అని చెప్పుకునే చంద్రబాబు విజయవాడ నడిబొడ్డులో ఏరోజైనా ఇలాంటి కార్యక్రమం చేయగలిగారా? అని నిలదీశారు. అంబేద్కర్ స్మృతివనం చూసేందుకు రెండు కళ్లూ సరిపోవని, మంచి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దు తామని తెలిపారు. విజయవాడను ప్రపంచ పటంలో నిలిపిన వ్యక్తి జగన్‌మోహన్‌రెడ్డి అని తెలిపారు. తమ సామాజిక వర్గమైన చంద్రబాబును కాపాడుకోవడం కోవడమే ఎల్లోమీడియా పని అని విమర్శించారు. టీడీపీ,జనసేన తోక పార్టీలకు ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయమని మంత్రి ఆర్కే రోజా అన్నారు.ఈ కార్యక్రమంలో మేయర్ రాయన భాగ్యలక్ష్మి, జోగి నాయుడు, అధికారులు, కళాకారులు పాల్గొన్నారు.

## మాజీ సిఎం కెసిఆర్‌కు అయోధ్య ఆహ్వానం

హైదరాబాద్,జనవరి20(వెలుతురు): ఈనెల 22వ తేదీన అయోధ్యలో జరిగే రామమందిరం ప్రారంభోత్సవా నికి రావాల్సిందిగా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ తరఫున ఆహ్వానం పంపించారు. దేశవ్యాప్తంగా అన్ని రాజకీయపార్టీలకు, ముఖ్యమంత్రులు, మాజీ ముఖ్యమంత్రులు సహా ప్రముఖులందరిని ట్రస్ట్ ఆలయ ప్రారంభోత్సవానికి ఆహ్వానిస్తున్న విషయం తెలిసిందే. దీంట్లో భాగంగా మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్‌కు కూడా ఆహ్వానపత్రం పంపించారు. అయితే, ఆయనకు ఇటీవలే తుంటి ఎముక ఆపరేషన్ జరిగినందున కార్యక్రమానికి హాజరయ్యే అవకాశం లేదని పార్టీ వర్గాలు వెల్లడించాయి.

## రైతుకూలీల డిమాండ్లపై రైతుల ఆందోళన

### కూలీరేట్లు తగ్గించాలని కోరుతూ నిరసన

### సూర్యాపేట జిల్లాలో వింత అనుభవం

సూర్యాపేట,జనవరి20(వెలుతురు): వ్యవసాయ కూలీల డిమాండ్లపై రైతులు ఆందోళనకు దిగారు. కూలీరేట్లు తగ్గించుకోవాలని డిమాండ్ చేశారు. కూలీ రేట్ల తగ్గించాలని డిమాండ్ చేస్తూ.. రైతులు ధర్నాకు దిగిన వింత పరిస్థితి సూర్యాపేట జిల్లా చింతలపాలెం మండలం దొండపాడులో జరిగింది. శనివారం ఉదయం.. పొలాల్లో పని చేయటానికి వ్యవసాయ కూలీల కోసం వచ్చారు రైతులు. 400 రూపాయలు ఇవ్వాలని కూలీలు డిమాండ్ చేశారు.. దీనిపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒప్పందం ప్రకారం.. 300 రూపాయలే ఇస్తామని.. అంత కంటే ఇవ్వలేం అంటూ రైతుల అడ్డం తిరిగారు. ఈ క్రమంలోనే కొంత మంది రైతులు.. పొలాల్లో పంట కోతకు వచ్చిందని.. కూలీలు లేకపోతే నష్టపోతాం అంటూ కొందరు రైతులు 400 రూపాయలు ఇవ్వటానికి సిద్ధం అయ్యారు. అయితే ధర్నా చేస్తున్న రైతులు అడ్డుకున్నారు. ఇవాళ అవసరం కదా అని 400 రూపాయలు మీరు ఇస్తున్నారు.. అదే రేటు అందర్నీ ఇవ్వమంటారు.. రేపు 500 రూపాయలు అడుగుతారు.. అప్పుడు ఏం చేస్తారంటూ కొందరు రైతులు వాగ్వాదానికి దిగారు. ఈ క్రమంలోనే రైతుల మధ్య వాగ్వాదం జరిగింది. వ్యవసాయ పనులు ప్రారంభం అయినప్పుడు ఒప్పందం ప్రకారం 300 రూపాయలు అని నిర్ణయించారని.. ఇప్పుడు 100 రూపాయలు ఎలా పెంచుతారంటూ గ్రామంలోని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదే సమయంలో వ్యవసాయ కూలీలు, రైతుల మధ్య వాగ్వాదం, తోపులాట జరిగింది. అన్ని ఖర్చులు పెరిగాయి 400 రూపాయలు ఇస్తేనే వస్తామని వ్యవసాయ కూలీలు.. లేదు 300 రూపాయలు మాత్రమే ఇస్తామని రైతులు పంతాలకు పోయారు. గ్రామంలోని రోడ్డుపై ధర్నాకు దిగారు రైతులు. కూలీ రేట్లు తగ్గించాలని.. 400 రూపాయలు ఇచ్చేది లేదని.. 300 రూపాయలు మాత్రమే ఇస్తామని.. మిగతా రైతులు అందరూ ఈ నిర్ణయానికి కట్టుబడాలని పిలుపునిచ్చారు.. మొత్తానికి గ్రామంలో కూలీలు, రైతుల మధ్య కూలీ రేట్ల విషయంలో వివాదం ఎంత దూరం వెళుతుందో చూడాలి...

## ప్రాజెక్టులు అప్పగిస్తామని ఎక్కడా చెప్పలేదు

### మరోమారు స్పష్టం చేసిన మంత్రి ఉత్తమ్

హైదరాబాద్,జనవరి20(వెలుతురు): కేఆర్ఎంబీ బోర్డుకి ప్రాజెక్టులు ఇస్తామని తామెక్కడా చెప్పలేదని మరోమారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రాజెక్టుల విషయంతో తప్పు చేసినట్లు బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేస్తుందని విమర్శించారు. పదేళ్లలో కృష్ణా రివర్ వాటర్ రాష్ట్రానికి ఎందుకు తగ్గిందని ప్రశ్నించారు. తెలంగాణకు గ్రావిటీ ద్వారా రావాల్సిన నీటిని బీఆర్ఎస్ డైవర్ట్ చేసిందన్నారు.



కృష్ణా నీటిని ఏపీ తరలించుకుపోతే బీఆర్ఎస్ నోరు మెదపలేదన్నారు. 8 నుంచి 10 టీఎంసీల నీటిని ఏపీ తరలించుకు పోతే ఎందుకు స్పందించలేదన్నారు. కేవలం 2 టీఎంసీల నీటి కోసం ప్రభుత్వం ఇబ్బందులు పడిందన్నారు. ఫ్రీగా వచ్చే నీటిని గత సర్కార్ వినియోగించుకోలేక పోయిందన్నారు మంత్రి ఉత్తమ్. బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేసి లబ్దిపొందాలని చూస్తోందని ధ్వజమెత్తారు. కేసీఆర్ సీఎంగా ప్రమాణ స్వీకారం చేశాకే సీలేరు ప్రాజెక్టు పోయిందన్నారు. గజ్వేల్ కి ప్రధాని మోదీ వస్తే..కేసీఆర్ ఒక్క మాట మాట్లాడలేదన్నారు. సివిల్ సప్లై శాఖను గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందన్నారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చినప్పుడు సివిల్ సప్లై అప్పులు 3 వేల కోట్లు ఉంటే..ఈ పదేళ్లలో బీఆర్ఎస్ 58 వేల కోట్లకు పైగా అప్పులు చేసిందని చెప్పారు ఉత్తమ్.

## ప్రజల పక్షాన పోరాడుతూనే ఉంటాం

### సిఎం రేవంత్ వ్యాఖ్యలు గర్హనీయం

### మాజీమంత్రి నిరంజన్ రెడ్డి

హైదరాబాద్,జనవరి20(వెలుతురు): రాష్ట్ర ప్రయోజనాల కోసం భారాస ఎప్పుడూ పోరాడుతూనే ఉంటుందని తెలంగాణ మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు. ఈ విషయంలో రాజీపడే ప్రసక్తే లేదన్నారు. హైదరాబాద్ లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. నీళ్ల విషయంలో రాష్ట్రానికి శాశ్వత ప్రయోజనాలు కలగాలని ఆకాంక్షించారు. కృష్ణా జలాల కోసం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పోరాడలేదనేది అవాస్తవం. ప్రాజెక్టుల అప్పగింతకు తెలుగు రాష్ట్రాలు ఒప్పుకున్నాయని కేంద్రం చెబుతోంది. ఉమ్మడి ప్రాజెక్టులను కేఆర్ఎంబీ నిర్వహిస్తే.. రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరుగుతుంది. హామీలను అమలుచేయలేని స్థితిలో కాంగ్రెస్ ఉంది. భారాసపై నెపం పెట్టి తప్పించుకోవాలని చూస్తోంది.' అని నిరంజన్‌రెడ్డి విమర్శించారు. సీఎం రేవంత్‌రెడ్డి మాజీ సీఎం కేసీఆర్‌ను ఉద్దేశించి మాట్లాడిన మాటలు ఆయన స్థాయికి దగ్గ మాటలు కాదని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు. శనివారం నాడు తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ... రేవంత్‌రెడ్డి లండన్ అధికారిక పర్యటనకు వెళ్లి రాజకీయాలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కేసీఆర్‌ను బొంద పెడతా అన్నవారు బొందలకు పోయారని నిరంజన్ రెడ్డి ఎద్దేవా చేశారు. కేసీఆర్ అదానీ పెట్టుబడులను తిరస్కరిస్తే సీఎం రేవంత్ తన పార్టీ సిద్దాంతానికి వ్యతిరేకంగా ఆహ్వానించారని బీఆర్ఎస్ సీనియర్ నేత మన్నే క్రిశాంక్ అన్నారు. గోడి ఇండియా అనే కంపెనీ ఓ ఫ్రాడ్ అని చెప్పారు. నష్టాల్లో ఉన్న ఆ కంపెనీతో 8 వేల కోట్ల రూపాయల ఒప్పందాన్ని రేవంత్ ఎలా కుదుర్చుకుంటారని ప్రశ్నించారు. తెలంగాణ సమాజానికి రేవంత్‌రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రచార ఆర్భటానికే రేవంత్ దావోస్ పర్యటనకు వెళ్లారని మన్నే క్రిశాంక్ అన్నారు.

## కంటోన్‌మెంట్ నుంచి ప్రత్యేక లడ్డు

### అయోధ్యకు పంపించిన క్యాటరింగ్ యజమాని

హైదరాబాద్,జనవరి20(వెలుతురు): హైదరాబాద్‌లో తయారు చేసిన భారీ లడ్డూ అయోధ్యకు చేరుకుంది. హైదరాబాద్ కంటోన్మెంట్ పికెట్ ప్రాంతానికి చెందిన శ్రీరామ క్యాటరింగ్ సర్వీసెస్ యజమాని నాగభూషణం రెడ్డి, కృష్ణకుమారి దంపతులు శ్రీరాముడి కోసం ప్రత్యేకంగా 1265 కేజీల బరువు ఉన్న భారీ లడ్డును తయారు చేసిన సంగతి తెలిసిందే. ఈ లడ్డూ శనివారం తెల్లవారుజామున అయోధ్యకు చేరుకుంది. క్యాటరింగ్ వ్యాపారంపై, తన ఫ్యామిలీపై రాముడి ఆశీస్సులు ఉన్నాయని, బ్రతికి ఉన్నంత కాలం రాముడి కోసం ప్రతి రోజు ఒక కేజీ లడ్డూ తయారు చేయాలని నిర్ణయించుకున్నట్లు నాగభూషణం తెలిపారు. తాము తయారు చేసిన లడ్డూలు నెల రోజులు వరకు పాడవకుండా ఉంటాయని తెలిపారు. ఈనెల 17వ తేదీన హైదరాబాద్ తాడుబంద్ లోని శ్రీ రామాంజనేయస్వామి దేవాలయం నుంచి శోభాయాత్రతో ప్రత్యేక వాహనంలో లడ్డూ అయోధ్యకు బయలుదేరింది. ఈ లడ్డూ యాత్రను హైదరాబాద్ లో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



ప్రారంభించారు. ఈ లడ్డూను తీసుకువచ్చేందుకు వాహనానికి ప్రత్యేక సస్పెన్షన్ చేయించినట్లు నాగభూషణం చెప్పారు. వాహనానికి గ్లాసు, ఏసీ కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 1265 కేజీలో ఈ భారీ లడ్డూ తయారికి 350 కేజీల శనగ



పిండి, 700 కేజీల చక్కర, 40 కిలోల కాజూ, 25కేజీల బాదాం, 4 కిలోల కిస్‌మిస్, 40 కిలోల నెయ్యి, 15 కిలోల నూనె, కుంకుమ పువ్వు, పచ్చ కర్పూరాన్ని ఉపయోగించి నట్లు ఆయన వివరించారు. కాగా, అయోధ్య రామాలయానికి సంబంధించిన పలు అంశాల్లో పాలుపంచు కుంటూ తెలంగాణ రాష్ట్రం ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటుంది. అయోధ్య రామ మందిరానికి తలుపులను మన హైదరాబాద్ లోనే తయారు చేస్తున్న విషయం తెలిసిందే. తాజాగా శ్రీరాముడికి భారీ లడ్డూ కూడా హైదరాబాద్‌లో తయారు చేయడం తెలంగాణకు గుర్తింపునిస్తుంది.

## స్వర్ణకారుడు కపిలవాయి గోపి చారి ప్రతిభ

### గోరంత సైజులో ఆయోధ్య రామాలయం నమూనా

నాగర్‌కర్నూలు,జనవరి20(వెలుతురు): అయోధ్య రామాలయంలో మరో రెండు రోజుల్లో అంటే ఈ నెల 22న శ్రీరాముడి ప్రాణప్రతిష్ఠ జరుగనుంది. ఈ కార్యక్రమాన్ని అంగరంగవైభవంగా నిర్వహించేందుకు ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. అయితే శ్రీరాముడి ప్రాణప్రతిష్ఠ నేపథ్యంలో జనం ఎవరికి తోచిన రీతిలో వారు తమ భక్తిని చాటుకుంటున్నారు. శ్రీరాముడి పేరు మీద ఓ టాటూ ఆర్టిస్ట్ భక్తులకు ఉచితంగా టాటూలు వేస్తున్నాడు. ఓ ట్రస్ట్ వాళ్లు రామయ్య కోసం 12 లక్షల మంది నేసిన ప్రత్యేక వస్త్రాలను శ్రీరామ తీర్థ క్షేత్ర ట్రస్టు వారికి అందజేశారు. కొందరు లడ్డూలు చేసి పంపుతున్నారు. మరికొందరు రాముడు, సీత, అయోధ్య ఆలయ నమూనాలతో ఆభరణాలను తయారు చేసి భక్తిని చాటుకుంటున్నారు. తాజాగా తెలంగాణ నుంచి నాగర్‌కర్నూలు జిల్లా అమ్రాబాద్ మండలానికి చెందిన స్వర్ణకారుడు కపిలవాయి గోపి చారి కూడా రామయ్యపై భక్తితో తన స్వర్ణ కళా నైపుణ్యాన్ని ప్రదర్శించాడు. కేవలం 2.73 మిల్లిగ్రాముల బంగారంతో గోరంత సైజులో అయోధ్య రామాలయం నమూనాను రూపొందించాడు. గోపి చారి రూపొందించిన ఈ అయోధ్య నమూనా 1.5 సెంటీ మీటర్ల ఎత్తు, 1.75 సెంటీ మీటర్ల వెడల్పు, 2.75 సెంటీ మీటర్ల పొడవుతో ఉంది. ఈయన గతంలో కూడా బంగారంతో





ఒట్వంటీ వరల్డ్‌కప్ నమూనాను తయారు చేశాడు. భవిష్యత్‌లో కూడా ఇలాంటి సూక్ష్మ నమూనాలను తయారు చేస్తానని చెబుతున్నాడు. గ్రామానికి చెందిన స్వర్ణకారులు గోపిని సన్మానించారు.

## బియ్యం గింజలతో అయోధ్య నమూనా

### గిన్నెస్ రికార్డ్ హోల్డర్, డాక్టర్ గుర్రం దయాకర్ ప్రతిభ

హైదరాబాద్,జనవరి20(వెలుతురు): ఈ నెల 22న అయోధ్య రామ మందిరంలో శ్రీరాముడి ప్రాణప్రతిష్ఠ జరగనున్న నేపథ్యంలో స్వర్ణకారులు, సూక్ష్మ కళాకారులు, నేత కార్మికులు తదితరులు తమతమ కళా నైపుణ్యాలను ప్రదర్శిస్తున్నారు. శ్రీరాముడు, సీతాదేవి, అయోధ్య రామాలయం ఇలా తమకు తోచిన నమూనాలను రూపొందిస్తూ రామయ్యపై భక్తిని చాటుకుంటున్నారు. తాజాగా ప్రముఖ సూక్ష్మ కళాకారుడు, గిన్నెస్ రికార్డ్ హోల్డర్, డాక్టర్



గుర్రం దయాకర్ బియ్యం గింజలతో అయోధ్య రామాలయ నమూనాను రూపొందించారు. ఈ రామాలయ నమూనా రూపకల్పన కోసం డాక్టర్ దయాకర్ ఏకంగా 16 వేలకు పైగా బియ్యపు గింజలను వినియోగించారు. ఈ కళాఖండాన్ని దయాకర్ దేశ ప్రధాని నరేంద్ర మోదీకి అందజేయనున్నారు. ఈ కళాఖండం రూపకల్పనపై ఆయన మాట్లాడుతూ.. 'ప్రధాని మోదీ అకుంఠిత దీక్షవల్లనే ఇప్పుడు రామాలయ నిర్మాణం జరిగింది. ఇది భారతదేశానికి గర్వకారణం. సనాతన ధర్మం గొప్పతనం. ఈ సందర్భంగా ఒక సూక్ష్మ కళాకారుడిగా, రామ భక్తునిగా ఈ కళాఖండాన్ని రూపొందిం చాను అని తెలిపారు.








# రాముడిపై ఎవరి భక్తి వారిదే

## రేగుపండ్లు సమర్పించిన ఛత్తీస్‌ఘఢ్ భక్తులు

**అయోధ్య,జనవరి20(వెలుతురు):** అయోధ్య రామ మందిరం రాములోరి ప్రాణప్రతిష్ఠకు సిద్ధమవుతున్నది. ఇప్పటికే బాలరాముడు గర్భగుడిలో కొలువుదీరాడు. బాల రామునికి సంబంధించిన ఫొటోలను అయోధ్య తీర్థ క్షేత్ర ట్రస్టు విడుదల చేసింది. దీంతో యావత్ భారతదేశం భక్తిపారవశ్యంలో మునిగిపోతున్నది. ఇక దేశ ప్రజలు రామునిపై తమ భక్తిని వివిధ మార్గాల్లో చాటుకుంటున్నారు. ఛత్తీస్‌గఢ్‌కు చెందిన 17 మంది భక్తులు అయోధ్యకు చేరుకున్నారు. రాములవారికి నైవేద్యంగా రేగిపండ్లు సమర్పించారు. వాటిని రామ జన్మభూమి ట్రస్టుకు అందించారు. ఛంపా జిల్లాలోని రాములవారి అమ్మమ్మ ఇళ్లుగా చెప్పుకునే శివ్రినారాయణ ప్రాంతం నుంచి రేగిపండ్లను తెచ్చినట్లు అనూప్ యాదవ్ అనే భక్తుడు తెలిపారు. అదేవిధంగా అక్కడ లభించే ప్రత్యేక మొక్కను కూడా తీసుకొచ్చామని వెల్లడించారు. ఆ చెట్టు ఆకులు గిన్నె ఆకారంలో ఉంటాయన్నారు. వనవాసంలో భాగంగా సోదరుడు లక్ష్మణుడితోపాటు శివ్రినారాయణ ప్రాంతానికి వచ్చిన శ్రీరామునికి.. ఆ ఆకుల్లోనే శబరి తాను సంగం తిన్న రేగిపండ్లను ఇచ్చారని ప్రతీతి అన్నారు. అందువల్ల ఈ మొక్కను గుడి ఆవరణలో నాటాలని ఆలయ కమిటీని కోరినట్లు చెప్పారు.

# అయోధ్య క్రతువుకు ప్రముఖులకు ఆహ్వానం

## ఆహ్వానం అందుకున్న కాంతారా ఫేమ్ రిషబ్‌శెట్టి

**బెంగళూరు,జనవరి20(వెలుతురు):** అయోధ్యలో రామమందిర ప్రారంభోత్సవానికి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. జనవరి 22న జరగనున్న ఈ మహాక్రతువు కోసం కోట్లాది మంది ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చేతుల మీదుగా జరిగే ఈ మహా క్రతువును కళ్లారా వీక్షించేందుకు దేశ, విదేశాల నుంచి మహా సాధువులు, పండితులు తరలిరానున్నారు. అలాగే పలువురు సినీ, క్రీడా, రాజకీయ ప్రముఖులు కూడా ఈ వేడుకలో భాగం కానున్నారు. సినిమా పరిశ్రమకు చెందిన సెలబ్రిటీలు కూడా ఇందులో ఉన్నారు. శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇప్పటికే పలువురు సినీ ప్రముఖులకు అయోధ్య రామ మందిర ప్రారంభోత్సవ ఆహ్వానాలు అందాయి . తాజాగా ప్రముఖ కన్నడ సినీ నటుడు, దర్శకుడు రిషబ్ శెట్టికి కూడా అయోధ్య నుంచి పిలుపు అందింది. ఈ మేరకు తనకు కూడా రామ మందిర ప్రారంభోత్సవానికి ఆహ్వానం అందిందంటూ మురిసిపోయాడీ పాన్ ఇండియా స్టార్. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా తన సంతోషాన్ని షేర్ చేసుకున్నాడు రిషబ్ శెట్టి. 'శ్రీరామ జయ రామ జయ జయ రామ. మేము చిన్నప్పటి నుంచి ఇళ్ళలో శ్రీరాముని ప్రవచనాలు, ఆయన ఆదర్శమైన జీవిత కథలను వింటూ పెరిగాం. ఇప్పుడు ఆ శ్రీరాముడే అయోధ్యకు రమ్మని మమ్మల్ని పిలిచాడు. ఇది నా పూర్వ జన్మ సుకృతం. ఈ చారిత్రాత్మక ఘట్టంలో పాల్గొనే అవకాశం వచ్చినందుకు నాకు సంతోషంగా ఉంది. శ్రీరాముడికి జయం కలుగుగాక, అయోధ్యకు జయం కలుగుగాక' అని ట్వీట్ చేశాడు రిషబ్ శెట్టి. ప్రస్తుతం ఈ పోస్ట్ సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. 'జై శ్రీరామ్' అంటూ అభిమానులు, నెటిజన్లు కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు. ఇప్పుడు 'కాంతారా: చాప్టర్ 1' సినిమా పనుల్లో బిజీగా ఉన్నాడీ పాన్ ఇండియా స్టార్. ఇంతలో అయోధ్యకు వెళ్లే అవకాశం రావడంతో ఉబ్బితబ్బిబ్బవుతున్నాడు రిషబ్. రిషబ్ తో పాటు చిరంజీవి, పవన్ కల్యాణ్, రామ్ చరణ్ దంపతులు, మోహన్ బాబు, ప్రభాస్, రణబీర్ కపూర్, అమితాబ్ బచ్చన్, రిషబ్ శెట్టి, యష్, కంగనా రనౌత్, అలియా భట్, రజనీకాంత్, యష్, అక్షయ్ కుమార్, ఆయుష్మాన్ ఖురానా, రణదీప్ హుడా, అనుష్క శర్మ, అనుపమ్ ఖేర్, అజయ్ దేవగన్, మాధురీ దీక్షిత్, సంజయ్ లీలా బన్సాలీ, సన్నీడియోల్ తదితర ప్రముఖులకు కూడా అయోధ్య ఆహ్వానం అందింది.

# కాంగ్రెస్ అధిష్టానం తీరుపై ఆగ్రహం

## పార్టీకి గుడ్‌బై చెప్పిన కాంగ్రెస్ ఎమ్మెల్యే

**అహ్మదాబాద్,జనవరి20(వెలుతురు):** గుజరాత్‌లో కాంగ్రెస్ పార్టీకీ షాక్ తగిలింది. ప్రస్తుతం దేశం మొత్తం రామనామం వినిపిస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో అయోధ్య రామమందిరంపై కాంగ్రెస్ తీరు నచ్చకపోవడంతో ఆ పార్టీకి ఎమ్మెల్యే రాజీనామా చేశారు. జనవరి 22న అయోధ్య ఆలయంలో బాలరాముడి విగ్రహానికి ప్రాణప్రతిష్ఠ జరగనుంది. ఈ కార్యక్రమానికి రాజకీయ, సినీ ప్రముఖులతోపాటు దేశవిదేశాల నుంచి వివిఐపిలు హాజరుకానున్నారు. అయితే, కాంగ్రెస్ పార్టీ మాత్రం ఈ కార్యక్రమానికి దూరంగా ఉండాలని భావిస్తోంది. అయోధ్య రామమందిరం ఇంకా పూర్తి కాలేదని.. కానీ, కేవలం రాజకీయ లబ్ధీ కోసమే ఆలయాన్ని ప్రారంభిస్తున్నారని ఆరోపిస్తున్నారు. దేశంలో మరికొద్దిరోజుల్లో పార్లమెంట్ ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో ఓట్లు దండుకోవడానికి బిజెపి.. శ్రీరాముడి ఆలయాన్ని వాడుకుంటోందని విమర్శిస్తున్నారు కాంగ్రెస్ నేతలు. అయితే, రామమందిరంపై కాంగ్రెస్ అదిష్టానం వైఖరి తనకు నచ్చలేదని పార్టీకి సీనియర్ ఎమ్మెల్యే సీజే చావ్డా రాజీనమా చేశారు. తన ఎమ్మెల్యే పదవికి కూడా ఆయన రాజీమానా చేశారు. అనంతరం తన రాజీనామా లేఖను అసెంబ్లీ స్పీకర్ కు సమర్పించారు. అయోధ్య రామ మందిర ప్రాణ ప్రతిష్ఠ జరుగుతుండటంతో దేశ ప్రజలంతా సంతోషంగా ఉన్నారని, వేడుక జరుపుకుంటున్నారని.. కానీ, కాంగ్రెస్ దూరంగా ఉండడం తనకు నచ్చలేదని, అందుకే పార్టీకి రాజీనామా చేసినట్లు ఆయన తెలిపారు. త్వరలో ఆయన బిజెపిలో చేరనున్నట్లు తెలుస్తోంది.

# అయోధ్య ప్రాణప్రతిష్టకు సెలవు

## 22న సెలవు కోసం బిజెపి డిమాండ్

**విజయవాడ/హైదరాబాద్,జనవరి20(వెలుతురు):** అయోధ్య ప్రతిష్టాప స రోజుసెలవు కోసం బీజేపీ యుద్ధం ప్రకటించింది. బాల రాముడి విగ్రహ ప్రతిష్ట నాడు మీరెందుకు సెలవు ఇవ్వరూ అంటూ ఏపీ, తెలంగాణ సర్కార్‌లను కాషాయ పార్టీ నిలదీస్తోంది. దేశంలో చాలా రాష్ట్రాలు 22న సెలవు ఇచ్చాయి. ఆ హోలీ డే గురించి మీకు పట్టదా, రాముడంటే లెక్కలేదా అంటోంది కమలం పార్టీ. 22వ తేదీని సెలవు దినంగా ప్రకటించకపోతే సమరమే అంటోంది. ఈసారి తెలుగు రాష్ట్రాల్లో బీజేపీ సెలవుకోసం పోరాటం చేస్తోంది. ఈ నెల 22న అయోధ్యలోని దివ్య భవ్య నవ్య రామ మందిరంలో ప్రాణ ప్రతిష్టతో కొలువుదీరనున్నాడు బాల రామయ్య. దీంతో 22వ తేదీని సెలవు దినంగా ప్రకటించాలని తెలుగు రాష్ట్రాల్లోని వైసీపీ, కాంగ్రెస్ ప్రభుత్వాలను బీజేపీ డిమాండ్ చేస్తోంది. కొన్ని రాష్ట్రాల్లో సెలవు దినం ఇప్పటికే ప్రకటించారు. ఈ నెల

22న అయోధ్య లోని రామ మందిరంలో బాల రాముడి విగ్రహ ప్రతిష్ట కోసం దేశమంతా ఎదురు చూస్తోంది. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఆ రోజును సెలవు దినంగా ప్రకటించారు. అయితే ఆ హోలీ డే నాడు తెలుగు రాష్ట్రాలు హోలీ డే ప్రకటించవా అంటూ బీజేపీ నేతలు మండిపడుతున్నారు. తెలుగు రాష్ట్రాల్లో 22వ తేదిని సెలవు దినంగా ప్రకటించాలని ఆయా ప్రభుత్వాలను బిజెపి కోరుతోంది. భారతీయుల శతాబ్దాల కల, దశాబ్దాల పోరాటం.. రామమందిర నిర్మాణం రూపంలో సాకారమవుతోందని, బాల రాముడి విగ్రహ ప్రతిష్ట జరుగుతోందని ఏపీ బీజేపీ చీఫ్ పురంధేశ్వరి అన్నారు. అయితే ఏపీ ప్రభుత్వం ఈ నెల 21 వరకే సెలవులు ఇచ్చిందంటూ ఆమె విమర్శించారు. 22న బాలరాముని ప్రతిష్టా కార్యక్రమం కోసం దేశ ప్రజలంతా ఎదురు చూస్తున్నారని, అయితే ఆనాడు సెలవు ఇవ్వకపోవడం వెనుక ఏపీ ప్రభుత్వ దురుద్దేశం ఉందని పురంధేశ్వరి ఆరోపించారు. ఒామయ్య విగ్రహ ప్రతిష్ట నాడు.. ఏపీ సర్కార్ సెలవు దినం ఇవ్వాలని ఆమె డిమాండ్ చేశారు. ఇక తెలంగాణలో కూడా బీజేపీ శాఖ సెలవు కోరుతోంది. అయోధ్య రాముడు అందరివాడని, రామ విగ్రహ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమంలో ప్రజలు పాలు పంచుకునేందుకు ఈనెల 22న అధికారికంగా సెలవు ప్రకటించాలని తెలంగాణ సర్కార్‌కు బీజేపీ జాతీయ కార్యదర్శి బండి సంజయ్ విజ్ఞప్తి చేశారు.






# అయోధ్యలో భద్రత కట్టుదిట్టం

## ఉగ్రమూకల హెచ్చరికలతో మూడంచెల భద్రత

**అయోధ్య,జనవరి20 (వెలుతురు):**
అయోధ్యలో రామ్‌లల్లా ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమం కోసం యావత్ దేశం ఆసక్తిగా ఎదురుచూస్తోంది. ప్రపంచ మంతా ఆసక్తిగా గమనిస్తోంది. ప్రధాని మోదీ చేతుల మీదుగా 22న మధ్యాహ్నం ప్రాణ ప్రతిష్ఠ జరగనుంది. వేలాది మంది అతిథులు హాజరవనున్నారు. అయోధ్యలో ఉగ్రదాడి జరగొచ్చనే నిఘా వర్గాలు హెచ్చరించాయి. దీంతో ఉత్తరప్రదేశ్ పోలీసులు అప్రమత్తం అయ్యారు. ఆలయం వద్ద మూడంచెల భద్రతను ఏర్పాటు చేశారు. అయోధ్య రాములోరి ఆలయం వద్ద స్పెషల్ సెక్యూరిటీ ఫోర్స్ (ఎస్‌ఎస్‌ఎఫ్), సీఆర్పీఎఫ్, ప్రొవిన్షియల్ ఆర్మ్‌డ్ కాన్స్టబ్యూలరీ (పీఏసీ), ఉత్తరప్రదేశ్ సివిల్ పోలీసులు విధుల్లో ఉంటారు. ప్రాణప్రతిష్ఠ జరిగే సోమవారం 100 మంది ఎస్‌ఎస్‌ఎఫ్ కమాండోలు విధుల్లో ఉంటారు. వీరికి నేషనల్ సెక్యూరిటీ గార్డ్ (ఎన్‌ఎస్‌జీ) శిక్షణ అందించారు. ఎస్‌ఎస్‌ఎఫ్ గార్డులు ఉగ్రవాద వ్యతిరేక వ్యూహాలను తిప్పికొట్టడంలో నిష్ణాతులు. 1990 నుంచి రామజన్మభూమి ప్రాంతంలో సీఆర్పీఎఫ్ సిబ్బంది భద్రత కల్పించారు. ఇప్పుడు ప్రధాన ఆలయం వెలుపల విధులు నిర్వహించనుంది. రెడ్ జోన్‌లో పీఏసీ, యూపీ పోలీసులు, ఎస్‌ఎస్‌ఎఫ్ మొత్తంగా 1400 మందిని మోహరించామని ఎస్‌ఎస్‌ఎఫ్ మీడియా సెల్ ఇంచార్జ్ వివేక్ శ్రీ వాస్తవ తెలిపారు. ఎల్లో జోన్‌లో పీఏసీ, యూపీ సివిల్ పోలీసులు విధుల్లో ఉంటారు. ఆలయ పరిసరాల్లో కొందరు ఎస్‌ఎస్‌ఎఫ్ సిబ్బంది పెట్రోలింగ్ చేస్తారు. అదనపు బలగాల సాయం కూడా తీసుకుంటారు. డ్రోన్లు, సీసీటీవీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా నిరంతరం భద్రతను పర్యవేక్షిస్తారు. భద్రతా విధుల్లో స్పెషల్ ప్రొటెక్షన్ గ్రూప్ కూడా పాల్గొంటుందని వివేక్ శ్రీ వాత్సవ తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొంటున్న సంగతి తెలిసిందే. ప్రధాని భద్రత ఏర్పాట్లను ఎస్పీజీ పర్యవేక్షిస్తోంది. రామాలయ భద్రత విధుల్లో ఎస్పీజీ సిబ్బంది పాల్గొంటారు.



# అయోధ్యకు పలు దేవాలయాల నుంచి సహకారం

## మధుర, వారణాసి, ఉజ్జయినిల నుంచి ప్రసాదాలు

## ఇప్పటికే తిరుమల లడ్డూ ప్రసాదం చేరిక

**అయోధ్య,జనవరి20(వెలుతురు):**
రాముడి ప్రాణప్రతిష్ఠకు సర్వం సిద్ధమైంది. రామ్‌లల్లా విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమం నేపథ్యంలో తిరుమల, ఉజ్జయిని, వారణాసి ఆలయాలు కీలక నిర్ణయం తీసుకున్నారు. భక్తుల కోసం స్పెషల్ లడ్డులను సరఫరా చేస్తున్నాయి. ప్రస్తుతం అయోధ్య నగర ప్రాంతమంతా పండుగ వాతావరణం నెలకొంది. ఎక్కడ చూసిన ఒకటే మాటా.. ఒకటే బాటా. అందరి చూపు అయోధ్యలో కొలువుతీరబోతున్న ఆ రామయ్య మీదే ఉంది. ఈనెల 22న అయోధ్య రాముడి విగ్రహ ప్రాణప్రతిష్ఠ కార్యక్రమం అట్టహాసంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ప్రారంభోత్సవానికి ఇప్పటికే అయోధ్య రామ మందిరం ముస్తాబైంది. సోమవారం మధ్యాహ్నం ఈ కార్యక్రమం ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా అర్చకులు, వేదపండితులు వైభవంగా నిర్వహించనున్నారు. దేశ వ్యాప్తంగా ప్రజలు అయోధ్య రామ మందిరం ప్రారంభోత్సవం కోసం వెయ్యి కళ్లతో ఎదుచూస్తున్నారు. రామ్ లల్లా విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమ నేపథ్యంలో తిరుమల తిరుపతి దేవస్థానం కీలక నిర్ణయం తీసుకుంది. అయోధ్యకు లక్ష తిరుమల శ్రీవారి లడ్డులను పంపిస్తుంది. 25 గ్రాములతో కూడిన లక్ష లడ్డులను ప్యాక్ చేసింది. వీటిని ప్రత్యేక విమానంలో అయోధ్యకు పంపనుంది.





తిరుమలలోని శ్రీవారి సేవాసదన్-1లో శ్రీవారి సేవకులు..ఒక్కో కవర్‌లో రెండు చిన్న లడ్డూలను ప్యాకింగ్ చేశారు. ఈ విధంగా మొత్తం 350 బాక్సులను సిద్ధం చేశారు. 350 మంది శ్రీవారి సేవకులు భక్తి శ్రద్ధలతో ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్నారు. మొత్తంగా దాదాపు 3 వేల కేజీల బరువు ఉన్న శ్రీవారి లడ్డూ ప్రసాదాన్ని రేణిగుంట విమానాశ్రయం నుంచి అయోధ్యకు తరలించేందుకు పాలక మండలి సభ్యుడు ప్రత్యేక విమానం ఏర్పాటు చేశారు. అయోధ్య రామ మందిర ప్రారంభం నేపథ్యంలో ఇప్పటికే దేశవ్యాప్తంగా వివిధ రకాల బహుమతులు రామయ్య చెంతకు చేరుతున్నాయి. తాజాగా మధ్యప్రదేశ్ నుంచి 5 లక్షల లడ్డూలు వెళ్లాయి. సుమారు 5 ట్రక్కుల లడ్డుల వెహికల్స్‌ను రాష్ట్ర సీఎం మోహన్ యాదవ్ జెండా ఊపారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రముఖ పుణ్యక్షేత్రం ఉజ్జయిని మహాకాలేశ్వర్‌లో 5 రోజులు శ్రమించి ఈ లడ్డూలను తయారు చేశారు. మరోవైపు మధురలోని శ్రీ కృష్ణ జన్మస్థాన్ సేవా సంస్థాన్ కూడా 200 కిలోల లడ్డూలను నైవేద్యంగా పంపుతుంది. ఇదిలా ఉంటే .. వారణాసి లార్డ్ విశ్వనాథ్ అండ్ మహాకాల్ కోర్టుల నుండి లడ్డూల పంపిణీకి పూనుకుంది. కాశీ విశ్వనాథ ఆలయం 3 లక్షల లడ్డూలను ఉత్పత్తి చేయడానికి సిద్ధంగా ఉంది. కాశీ విశ్వనాథ ఆలయం ద్వారా మొత్తం 3 లక్షల లడ్డూలను పంపిణీ చేయడానికి సిద్ధం చేశారు. అయోధ్యలో రామ్ లల్లా పవిత్రోత్సవం.. విశ్వనాథ భగవానుడి భోగ్ ఆరతితో పాటు మధ్యాహ్నం 12:30 గంటలకు షెడ్యూల్ చేయబడింది. ఆరతి, లడ్డూల పంపిణీ ప్రారంభమై రాత్రంతా కొనసాగుతుందని.. కాశీ దేవాలయాల ద్వారా కూడా మహాకాల్ లడ్డూలను పంపిణీ చేస్తామని అధికారులు తెలిపారు.

దాదాపు 100 దేవాలయాలు ఒక్కొక్కటి 1,100 లడ్డూలను పంపిణీ చేయాలని భావిస్తున్నట్లు తెలుస్తుంది.

# అయోధ్య ప్రసాదం పేరుతో దందా..

## అమెజాన్‌లో ఏకంగా ప్రసాదం అమ్మకాలు

## అమెజాన్‌కు నోటీసులు ఇచ్చిన కేంద్రం

**అయోధ్య,జనవరి20(వెలుతురు):**
అయోధ్య ప్రసాదం పేరుతో దందా మొదలైపోయింది. అయోధ్య రామ మందిరం కేంద్రంగా మోసాలకు పాల్పడుతున్న గ్యాంగ్‌లు రెచ్చిపోతున్నాయి. ఇప్పటి వరకు టికెట్ల పేరుతో మోసాలకు పాల్పడిన వ్యక్తులు ఇప్పుడు ప్రసాదం పేరుతో మరో మోసానికి తెరతీశారు. ఏకంగా అమెజాన్ లోనే ప్రసాదాలను అమ్మకానికి పెట్టారు కేటుగాళు .. అయోధ్యలో రాముడి ప్రాణప్రతిష్ఠ మరో రెండు రోజుల్లో ప్రారంభంకానుంది. దీనిపై దేశవ్యాప్తంగా ఎంతో ఆసక్తి కనిపిస్తుంది. కోట్ల మంది ప్రజలు ఎప్పుడె ప్పుడు రామచంద్రస్వామిని దర్శించుకుందామా అని ఎదురు చూస్తున్నారు. ఆ దివ్యస్వరూపాన్ని గర్భగుడిలో చూసి తరించాలని ఆశతో ఉన్నారు. ఇలాంటి ఆసక్తిని కొందరు కేటుగాళ్లు క్యాష్ చేసుకుంటున్నారు. అంది వచ్చిందే మంచి




అవకాశం అన్నట్టు మోసాలు చేస్తున్నారు. 22న జరిగే ప్రాణప్రతిష్ఠ కార్యక్రమానికి సామాన్యులెవరికీ ఆహ్వానం లేదు. అయినా సరే వీఐపీ టికెట్ల పేరుతో మెసేజ్‌లు పంపించి భారీగానే డబ్బులు పోగేశారు కేటుగాళ్లు. సైబర్ నేరాలకు పాల్పడి వేల మందిని మోసం చేశారు. ఇప్పుడు ప్రసాదం పేరుతో మరో కొత్త దందాకు తెరతీశారు. ఏకంగా 22వ తేదీని అయోధ్య రాముడి ప్రసాదం మీ ఇంటికే పంపిస్తామని ఆఫర్ ఇస్తున్నారు.

అక్కడా ఇక్కడా కాదు ఏకంగా అమెజాన్ లోనే పెట్టేశారు. దీనికి ప్రత్యేక ఆఫర్‌లు కూడా ఇస్తున్నారు. ఐదు రకాల లడ్డూలను అమ్మకానికి పెట్టారు. దీనిపై రాయితీ ఇస్తున్నట్టు పేర్కొన్నారు. సాధారణ లడ్డూలను అయోధ్య లడ్డూలు అనే బ్రాండ్ వేసి అమ్ముతున్న మోసాన్ని కొందరు గుర్తించారు. ఇది కాస్త వైరల్ కావడంతో కేంద్రం రంగంలోకి దిగింది. కాన్ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా ట్రేడర్స్ సంస్థ అమెజాన్‌కు నోటీసులు జారీ చేసింది. దీనిపై వారం రోజుల లోపు సమాధానం చెప్పాలని అందులో పేర్కొంది.

# రానున్న బడ్జెట్‌లో అయోధ్యకు పెద్దపీట

## ప్రత్యేక నిధులు కేటాయించే అవకాశం?

**న్యూఢిల్లీ,జనవరి20(వెలుతురు):** అయోధ్యలో రామమందిర ప్రారంభోత్సవం కోసం యావత్ దేశం ఆసక్తిగా ఎదురు చూస్తోంది. జనవరి 22న ఆలయంలో రామ్ లల్లా విగ్రహ ప్రతిష్ఠాపనకు సన్నాహాలు తుది దశలో ఉన్నాయి. దాదాపు వారం రోజుల తర్వాత మోడీ ప్రభుత్వ హయాంలో చివరి బడ్జెట్ సమర్పించనుంది. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మధ్యంతర బడ్జెట్‌ను ప్రవేశపెడతారు. అయితే రామమందిరం ప్రభావం దానిపై కనిపిస్తుందా అన్న అనుమానాలు వస్తున్నాయి. నిర్మలా సీతారామన్ ఈ బడ్జెట్‌లో అయోధ్యకు ప్రత్యేకత ఇచ్చే అవకాశం ఉందా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. దాదాపు 3.5 లక్షల జనాభా ఉన్న అయోధ్యలో రామమందిర ప్రారంభోత్సవం తర్వాత పర్యాటకుల సంఖ్య 10 లక్షలకు చేరుకుంటుందని అంచనా. అటువంటి పరిస్థితిలో అయోధ్య భారీ పట్టణీకరణకు గురవుతుంది. ప్రస్తుతం అయోధ్యలో రామమందిర నిర్మాణమే కాకుండా 250కి పైగా ప్రాజెక్టులు కొనసాగుతున్నాయి. అటువంటి పరిస్థితిలో నిర్మలా సీతారామన్ బ్జడెట్‌లో అయోధ్యకు కొన్ని విభిన్న బహుమతులు ఇవ్వాలని భావిస్తున్నారు. ప్రభుత్వాలు సాధారణంగా మధ్యంతర బ్జడెట్లలో కొత్త, పెద్ద ప్రకటనలు చేయనప్పటికీ, గత కొన్ని మధ్యంతర బ్జడెట్లలో ఈ సంప్రదాయానికి బ్రేక్ పడింది. ఇలాంటి పరిస్థితుల్లో బ్జడెట్‌లో నిర్మలా సీతారామన్ అయోధ్యకు పెద్దపీట వేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. రైల్వే బ్జడెట్ ఇప్పుడు ప్రధాన బ్జడెట్‌లో భాగం. అందుకే నిర్మలా సీతారామన్ అయోధ్యకు కొత్త రైలును కూడా ప్రకటించాలని భావిస్తున్నారు. అంతేకాకుండా, దేశంలోని తీర్థయాత్ర రంగాల అభివృద్ధికి మోడీ ప్రభుత్వం ఇప్పటికే ఒక ప్రణాళికను ప్రారంభించింది. మోదీ ప్రభుత్వ 'అమృత్ యోజన' పట్టణ పునరుద్ధరణకు కూడా కృషి చేస్తోంది. అటువంటి పరిస్థితిలో నిర్మల ఈ రెండు ప్రాజెక్టుల ద్వారా అయోధ్య కోసం పెద్ద ప్రకటనలు చేసే అవకాశం ఉంది. బడ్జెట్‌లో ప్రకటించనప్పటికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అనేక ప్రాజెక్టులతో అయోధ్య వరం పొందింది. గతంలో అయోధ్యలో 'మర్యాద పురుషోత్తమ శ్రీ రామ అంతర్జాతీయ విమానాశ్రయం' నిర్మాణానికి శంకుస్థాపన చేయగా, ఇప్పుడు పనులు శరవేగంగా పూర్తి చేసి రికార్డు సృష్టించారు. కానీ, ఇప్పుడు దాని పేరు 'మహర్ష వాల్మీకి అంతర్జాతీయ విమానాశ్రయం'గా మార్చబడింది. దీంతో ఎన్నికల్లో వాల్మీకి సామాజికవర్గం ఓట్లు బీజేపీకి దక్కే అవకాశం ఉందని విశ్లేషిస్తున్నారు. అయోధ్య విమానాశ్రయం నుంచి ఇండిగో, ఎయిర్ ఇండియా సర్వీసులు ప్రారంభమయ్యాయి. మిగిలిన కంపెనీలు త్వరలో అయోధ్యకు సర్వీసులు ప్రారంభించనున్నాయి. అయోధ్య రైల్వే స్టేషన్‌ను ప్రభుత్వం తిరిగి అభివృద్ధి చేసింది. అక్కడి నుంచి వందే భారత్, అమృత్ భారత్ రైళ్లను ప్రారంభించారు. 2031 నాటికి అయోధ్యలో రూ.85,000 కోట్ల విలువైన ప్రాజెక్టులు, అయోధ్య క్లీనింగ్, రోడ్ల విస్తరణ, థీమ్ పార్కులు, ఇతర ప్రాజెక్టులను పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

# తీర్థయాత్రలు ... అంతరార్థాలు

**నానా శ్రాంతాయ శ్రీరస్తి రోహిత శుశ్రుమ పాపో నృషద్వరో జన ఇంద్ర ఇచ్చరతః బాగా చరైవేతి**

భారతీయ జీవనవిధానంలో తీర్థయాత్రకు ఎంతో ప్రాధాన్యం ఉన్నది. ఐతరేయ బ్రాహ్మణంలో హరిశ్చంద్రుని పుత్రుడైన రోహితునికి అతని గురువులైన పర్వత, నారదులు ఈ శ్లోకాన్ని ఉపదేశించారు. 'ఓ రోహిత! అన్ని విధాలా కష్టపడిన వానికే సంపదలు వశమౌతాయి. ఏ పనీ చేయకుండా కాలం గడిపే వ్యక్తి దోషిగా మిగిలిపోతాడు. లోకసంచారం చేసేవారికి ఇంద్రుడే మిత్రుడౌతాడు. అందుకని లోకంలో సంచరించు." అని చెప్పారు.

ఏకాంతంలో అతిథితో సంభాషిస్తున్న రామునికి దుర్వాసమహర్షి వచ్చాడని అనుమతి లేకుండా వచ్చి తెలియజేసిన లక్ష్మణునికి రాజధర్మముల ననుసరించి దేశబహిష్కారశిక్ష విధించాడు రాముడు. లక్ష్మణుడు తీర్థయాత్రలో తన శేషజీవితాన్ని గడిపాడు. అదే విధంగా ద్రౌపదితో ఏకాంతంలో ఉన్న ధర్మరాజుకు ఏకాంత భంగంచేసిన అర్జునుడు ఒక సంవత్సరకాలం నిషేధాన్ని పొంది తీర్థయాత్రలో కాలం గడిపి అపారమైన అనుభవాన్ని, ఎన్నో విశిష్ట శక్తులను సంపాదించారని మహాభారతం చెబుతున్నది. పాండవులు 12 సంవత్సరాల వనవాసకాలంలో ఎన్నో ఆశ్రమాలను దర్శించారు. ఎన్నో పవిత్ర నదీక్షేత్రాలను చూశారు. వారు ఆ సమయంలో పొందిన అనుభవాలు, జ్ఞానం, శక్తి అనంతం.

తీర్థ శబ్దానికి శాస్త్రం, యజ్ఞం, పుణ్యక్షేత్రం,



రాజనీతి ఉపాయం, ఉపాధ్యాయుడు, ఋషులు సేవించిన నదీ, తటాకాదులు, అవతారం, మంత్రి, వేదములు, అగ్ని హోత్రం ఇలా అనేక అర్థాలున్నాయి. పండితుల్ని సేవించి అరుదైన శాస్త్రాలను తెలుసుకోవటానికి, యజ్ఞాలను చూడటానికి, (యజ్ఞాల వల్ల వర్షాలు పడతాయి. కనుక యజ్ఞసంస్కృతిని ప్రోత్సహించడం కోసం), పుణ్యక్షేత్రాలను దర్శించి పునీతులు కావడం కోసం, ప్రజాహితం కోసం రాజనీతి ఉపాయాలను సంపాదించటం కోసం, గొప్ప గురువులు తారసిల్లితే వారి అనుగ్రహంతో మంచి ఆశీస్సులను పొందటం కోసం, వివిధ దేవతామూర్తులను వీక్షించడం కోసం, వేద విద్యను రక్షించడం కోసం ... తీర్థయాత్రలు చేయాలన్నమాట.

ధర్మశాస్త్రంలో చెప్పిన విధంగా తీర్థాలు జంగమ, స్థావర, మానసములని మూడు రకాలు. మహా పురుషులు, ఆచారపరాయణులు కదిలే తీర్థములట. అందుకని వీరిని జంగమ తీర్థములు అంటారు. వారి మాటలు వింటే చాలు విన్నవారికి జీవితం, మనస్సు, బుద్ధి పవిత్రతని పొందుతాయట. ఇక మానసిక తీర్థములు అంటే సత్యం, క్షమ, ఇంద్రియనిగ్రహం, సర్వభూతదయ, అంతటా ఋజుప్రవర్తన కలిగి ఉండటం, దానం, దమము, సంతోషం, బ్రహ్మచర్యం, అందరితో మధురంగా మాట్లాడటం, జ్ఞానం, ధృతి, పుణ్యం... అని బ్రహ్మాండ పురాణంలో చెప్పారు. వీటివల్ల మనస్సు శుద్ధమౌతుంది. ఇక భౌమతీర్థాలు.. నదులు, ప్రాచీనమైన చెరువులు, పుణ్యక్షేత్రాలు, ప్రాచీన దేవాలయాలు వంటివి.

మహాపురుషులను చూడటం కోసం, పైన చెప్పిన సద్గుణాలను అలవర్చుకోవాలని, దివ్య ప్రాంతాల్లో ఆ క్షేత్ర మహత్యాన్ని అనుభవించటానికి తీర్థయాత్రలు చేయాలి. ఏ వ్యక్తి అయినా ఉన్నత సంస్కారాలను పొందాలనుకున్నా, తాను చేసిన పాపాలు పోవాలనుకున్నా, మహాపురుష సందర్శనం కావాలనుకున్నా, తటాకాదులలో స్నానం చేయటం వల్ల వివిధ ఓషధీ వనాలమీదుగా ప్రవహించే వాటి ప్రభావం వల్ల పరిపూర్ణమైన ఆరోగ్యాన్ని పొందాలన్నా, మంచి బుద్ధి వికాసం కావాలన్నా తీర్థయాత్రలు ఉపయోగపడతాయి.



ఈ ప్రపంచంలో 'మతం' అనేదే లేని చోటు ఒకటి ఉండేది. అది వేద కాలపు భారత(ప్ర)దేశం. 'భా' అంటే 'కాంతి' లేదా 'ప్రకాశం' అనీ, 'రత' అంటే 'అంకితమైన', 'ఆసక్తి కల' అనీ అర్థాలు. భగవంతుడు కాంతి రూపుడు. భారతం' అంటే 'భగవంతుడికి అంకితమైనది' లేదా 'భగవంతుడిపై ఆసక్తి కలది' అని భావం. అలాంటి భారతదేశంలో మతం లేని భగవత్ చింతన మాత్రమే ఉండేది. అది వేద ప్రతిపాదితం. వేదంలో మతం లేదు. మతం లేకుండా ప్రజలు ప్రశాంతంగా జీవించేవారు. మహర్షుల ఉపదేశాలూ, సందేశాలూ, పరిశీలనలూ, ప్రతిపాదనలూ వేదం అయినాయి.

# వేదంలోకి వెళ్దాం

### మొదట మూడు! తరువాత నాలుగు!!

'వేదం' అంటే విద్య లేదా జ్ఞానం అని అర్థాలు. తొలి దశలో వేదం ఒకటే. ఆపై మూడు విభాగాలై 'త్రయీ విద్య' అయింది. 'ఋక్', 'యజుర్', 'సామ' అని ఆ విభాగాలకు పేర్లు. మహాభారత కాలానికి కూడా వేదం త్రయీ విద్య గానే ఉండేది. అటు తరువాత 'అథర్వ' అన్న మరొకదానితో వేదం నాలుగు విభాగాలు లేదా శాఖలయింది. వేదం అన్నది నైతిక మార్గదర్శకాల, కర్మ కాండల, ప్రవర్తనా సూత్రాల క్రోడీకరణ కూడా! దైనందిన జీవనానికీ, అధ్యాత్మిక అభ్యాసానికీ మహర్షులు పలువురి సమష్టి ప్రయత్నమే వేద సంపుటి. 'వేద యతి యతో ధర్మాధర్మ ఇతి వేదః' ధర్మా ధర్మాలను తెలియజేసేది వేదం.


### మంత్రాలు... బ్రాహ్మణాలు... ఆరణ్యకాలు... ఉపనిషత్తులు!

వేదం నాలుగు భాగాలుగా ఉంటుంది. మంత్రం, బ్రాహ్మణం, ఆరణ్యకం, ఉపనిషత్ అనేవి. మంత్ర భాగాన్ని 'సంహిత' అని కూడా అంటారు. ఈ సంహితలు అయిదు. అవి ఋక్ సంహిత, కృష్ణ యజుస్సంహిత, శుక్ల యజుస్సంహిత, సామ యజుస్సంహిత, అథర్వ సంహిత. ఇక, బ్రాహ్మణాలు అయిదు. అవి ఐతరేయ బ్రాహ్మణం, తైత్తిరీయ బ్రాహ్మణం, శతపథ బ్రాహ్మణం, షడ్వింశ బ్రాహ్మణం, గోపథ బ్రాహ్మణం. మంత్రం అన్నదానికి పలు అర్థాలున్నాయి. యజ్ఞం చేసే వాళ్ళు పలికే శబ్ద సమూహం మంత్రాలే. మంత్రాలను 'ఋక్, యజుస్, సామ'లని అన్నారు. ఋక్‌లు అంటే స్తుతులు, దైవ ప్రార్థనలు. వీటిని 'సూక్తాలు' అనీ అన్నారు. వేద సాహిత్యమంతా మంత్రాలే. మంత్రం లేదా సంహిత భాగానికి వివరణలు బ్రాహ్మణాలు. యజ్ఞాలను నిర్వహించే తీరును బ్రాహ్మణాలు వివరిస్తాయి.

ఋక్‌లు, బ్రాహ్మణాలు కర్మకాండకు సంబంధించినవి. మంత్రం, బ్రాహ్మణ శాఖల తరువాత ఆరణ్యకాలు ఉంటాయి. ఆరణ్యకాలు రెండు మాత్రమే కనిపిస్తున్నాయి. అవి ఐతరేయారణ్యకం, తైత్తరీయారణ్యకం. ఆరణ్యకాలు వైరాగ్యాన్ని ఉపదేశిస్తాయి. వానప్రస్థాశ్రమంలో అరణ్యాలలో అధ్యయనం చెయ్యడం వల్ల అవి 'అరణ్యకాలు' అని అనిపించుకున్నాయి. చివరి సమన్వయం (సింథసిస్) ఉపనిషత్తులలో తెలుస్తుంది. ఉపనిషత్తులు ఆధ్యాత్మికత వైపు నడిపిస్తాయి. అందుకనే వాటిని 'బ్రహ్మకాండ' అని అన్నారు. ఉపనిషత్తులు 108 కనిపిస్తున్నా పది ఉపనిషత్తులు మాత్రమే మౌలికమైనవి, ముఖ్యమైనవి. ఆది శంకరాచార్యులు దశోపనిషత్తులకు మాత్రమే భాష్యాలు రాశారు. అవి ఈశ, కేన, కఠ, ప్రశ్న, ముండక, మాండూక్య, తైత్తిరి, ఐతరేయ, ఛాందోగ్య, బృహదారణ్యకాలు. ఇవన్నీ కలుపుకొంటేనే వేద వాఙ్మయం.

### ఏనాటిది ఈ వేదం?

వేదానికి మూలం, కాలం ఇప్పటి వరకూ సరిగ్గా తెలియరాలేదు. అనుకోవడాలూ, అభిప్రాయపడడాలూ, వాదోపవాదాలూ ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. కానీ వేదం జీవనది అయి భారతం నుంచి ప్రపంచంలోకి ప్రవహించింది. జీసస్‌కు పదిహేడు శతాబ్దాల ముందే వేదం అరేబియాకు చేరింది. హీబ్రూ భాషలో ఉన్న పాత టెస్టమెంట్‌లో వేద సాహిత్యపు శైలీ, భావాలూ ఉన్నాయని విన్సెంట్ ఎ. స్మిత్ అనే పరిశీలకుడు తెలియజేస్తున్నాడు. వేదాన్ని దృష్టిలో పెట్టుకుని మహమ్మద్ నబికి కన్నా ముందు ఇప్పటికి 2,400 ఏళ్లకు పూర్వం జీవించిన అరబ్బీ కవి, దార్శనికుడు లబీబ్ ఇలా అన్నాడు "ఓ ఆశీర్వదించబడిన హిందూ భూమీ, నువ్వు గౌరవించతగిన దానివి. ఎందుకంటే నీలో భగవంతుడు తన నిజమైన జ్ఞానాన్ని ప్రకటించాడు". విశ్వ గ్రంథ భాండాగారంలో ప్రథమ గ్రంథం 'వేదం' అని పరిశీలకులు నిర్ధారించిన దాన్ని మనం గుర్తుంచుకోవాలి.



### ఆధునిక భావాలెన్నో!

వేదంలోని మొదటి అక్షరం 'అ'. భారత భూమిపై వెలసి నెలకొన్న తాత్త్విక, సాత్విక రచనలకన్నిటికీ వేదమే అధారం. 'ఫిలాసఫీ' అని మనం ఆ రచనల్ని అనకూడదు. 'వాస్తవిక విద్యను దర్శించడంలో హేతువునూ, తార్కికతనూ ఉపయోగించడం 'ఫిలాసఫీ' అవుతుంది. కానీ మనవి వేద జనిత రచనలు కనుక అవి ఫిలాసఫీ అవవు.

'వసుధైక కుటుంబకం' (భూమి ఒక చిన్న కుటుంబం) అన్న విశ్వభావన ప్రపంచ వాఙ్మయంలో తొలిసారి వెలువడింది వేదం నుంచే. శక్తి కేంద్రాల వంటి పలు దేవతలు వేదంలో కనిపిస్తున్నా 'పరమ పురుషుడు ఒక్కడే' (తస్మాత్సర్వైరపి పరమేశ్వర ఏవ హూయతే!) అని వేదం తొలిసారిగా మానవాళికి తెలియజేసింది.

'ఎవరైతే అన్ని ప్రాణులనూ తమలో చూస్తారో, అన్ని ప్రాణులలోనూ తమను చూస్తారో అటువంటి వారికి రోత లేదా విద్వేషం కలగదు' (యస్తు సర్వాణి భూతాని ఆత్మన్యేవాను పశ్యతి, సర్వ భూతేషు చాత్మానం తతో న విజుగుప్సతే) అని మానవజాతికి తొలిసారి చెప్పి సర్వ జీవ సామరస్యాన్ని నిర్దేశించింది వేదమే. ఎన్నో సార్వకాలిక, సార్వజనీన సత్యాలు వేదం నుంచి పుట్టి ప్రపంచమంతా వ్యాపించాయి.

'సంఘాన్ని ప్రేమించు గౌరవించు, ఆకలి చేత పీడించబడిన వాళ్లను రక్షించు' అని వేదం మానవాళికి నేర్పింది. వర్ణ, లింగ వివక్షలు లేని సమాజాన్ని వేదం నిర్దేశించింది. వేదంలో ఒక వధువు, వరుడితో "నేను ఋక్ (సాహిత్యం), నువ్వు సామం (గానం)" అని అంటుంది. స్త్రీపురుషుల సంబంధం ఎలా ఉండాలో ఇక్కడ చెప్పింది వేదం. మరో చోట ఓ స్త్రీ "నేను శిరస్సును, నేను జెండా(పతాకం)ను, నేను నిప్పుల మాటలు పలుకుతాను. నా భర్త నన్ను అనుసరించనీ!" అంటుంది. ఇక్కడ స్త్రీ స్వేచ్ఛ, ఆత్మవిశ్వాసం, స్త్రీ స్వాభిమానం వ్యక్తమవుతున్నాయి.

'ఓ నమ్మకమా! మాకు నమ్మకాన్నివ్వు, భయం నుంచి విముక్తి నివ్వు, అంతులేని సంపదలకు మమల్ని అధిపతుల్ని చెయ్యి, శ్రేష్ఠమైన జ్ఞానాన్ని ప్రసాదించు' అని మనతో పరమాత్మను అడిగిస్తోంది వేదం. అమెరికా దేశపు తత్త్వవేత్త ఆర్.డబ్ల్యూ. ఎమన్స్ (ఎమర్సన్ కాదు) "వేదంలోని భావం ఉష్ణంపై కాంతిలా ఉన్నతమైనది" అని అన్నాడు. "పరమాత్మ మనల్ని రక్షించాలి, మాకు పోషణనివ్వాలి, మాకు విద్యలలో సామర్థ్యం కలగాలి, తేజస్వులైన మాకు బ్రహ్మవిద్య అవగతం కావాలి, మాలో మాకు విద్వేషాలు కలగకుండా ఉండాలి" (ఓం సహనా వవతు సహనౌ భునక్తు, సహవీర్యమ్/ కరవావహై, తేజస్వీ నావధీ తమస్తు మా విద్విషా వ హై) అని వేదం మన చేత ప్రార్థన చేయిస్తూంటుంది.


**వేదాన్ని 'శ్రుతి' అని కూడా అంటారు. మనకు తెలుసు గానానికి శ్రుతి ఉంటుందని. గానం శ్రుతిలోనే ఉండాలి. మన జీవన గానాలు శ్రుతిలోనే సాగాలి. మనం శ్రుతిలో కలవాలి. వేదాలలోకి వెళదాం. సత్యాలను ఆస్వాదిద్దాం.**



# అన్నదాత అవధూత!

"పేదవాడి ఆకలి తీర్చడం, లేనివాడి కడుపు నింపడం... ఇదే నిజమైన మాధవ సేవ!" అని బోధించిన అవధూత కాశిరెడ్డి నాయన. కష్టాలు తీర్చే పెన్నిధిగా ఎందరికో ఆరాధ్యుడైన ఆధ్యాత్మిక గురువు. సామాన్యులను ఆదుకోవడం కోసం జీవితాంతం పాటుపడిన మహనీయునిగా ప్రసిద్ధి చెందిన కాశిరెడ్డి నాయన అసలుపేరు మున్నల్లి కాశిరెడ్డి. ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరు జిల్లా సీతారామపురం మండలం బెడుసుపల్లిలో సుబ్బారెడ్డి, కాశమ్మ దంపతులకు రెండవ సంతానంగా జన్మించారు.

ఒకవైపు ఆటపాటలూ, మరోవైపు ఆధ్యాత్మిక చింతనతో ఆయన బాల్యం గడిచింది. పదహారేళ్ళ వయసులో చదువు చాలించి, వ్యవసాయ పనులు చేపట్టారు. ఒకసారి వేపచెట్టు కింద కాశిరెడ్డి కూర్చొని ఉండగా, ఆయనకు అంతర్వాణి దిశా నిర్దేశం జరిగింది. సొంత ఊరు నుంచి ప్రకాశం జిల్లా వెలుగొండ గ్రామానికి చేరుకున్నారు. అక్కడ అతిరాచ గురవయ్య స్వామిలో ఆయనకు సద్గురు సాక్షాత్కారం అయింది. గురవయ్య స్వామి శిష్యరికంలో మంత్రోపదేశం పొందారు. తన గమ్యమేమిటో అవగతం అయింది. గురువు సూచన మేరకు తీర్థయాత్రలు ప్రారంభించారు. కన్యాకుమారి మొదలు కాశీ వరకూ దేశంలో కాశిరెడ్డి దర్శించని క్షేత్రం లేదు. కాశీలో మూడేళ్ళు గడిపారు.



గరుడాద్రి వద్ద పన్నెండేళ్ళు తపస్సు చేశారు. తరువాత పలు ప్రాంతాల్లో పర్యటిస్తూ అన్న దానం, గోసేవ, ఆలయాల జీర్ణోద్ధరణలపై విస్తృతంగా ప్రచారం చేశారు.

### అన్నాన్ని పంచుకోవాలి!

"అమ్మా.. ఆకలితో ఉన్న వారికి పట్టెడన్నం పెట్టండి. శక్తి లేకపోతే గంజి పోయండి. పది మంది అన్నం ఒక్కరు తినకూడదు. నలుగురికి సరిపోయే అన్నం పది మంది పంచుకోవాలి!" అని కాశినాయన బోధించేవారు. నెల్లూరు, రాయలసీమ జిల్లాల్లో ఎందరినో ఆదుకున్నారు. నీడనిచ్చారు. ఆకలి తీర్చారు. కష్టాలలో తోడూనీడగా నిలిచారు. భక్తులు ఆయనను తండ్రిగా భావించేవారు. కాశిరెడ్డి నాయన అని ఆప్యాయంగా పిలుచుకొనేవారు. కాశిరెడ్డి నాయన ఎన్నో ఆలయాలను పునరుద్ధరించారు. నెల్లూరు జిల్లాలోని క్రీ.శ 1406 నాటి ఘటిక సిద్ధేశ్వరాలయం 1974లో ఆయన చేతుల మీదుగా పూర్వ వైభవం సంతరించుకుంది. కాశి నాయన 1995 డిసెంబర్ 6న పరమపదించారు.

### వందకుపైగా ఆశ్రమాలు


కాశిరెడ్డి నాయన సమాధి ఉన్న కడప జిల్లా నరసాపురం మండలంలోని జ్యోతి క్షేత్రం నిత్యం భక్తులతో సందడిగా ఉంటుంది. ఇది కడప జిల్లా ఆళ్ళగడ్డకు సుమారు 50 కిలోమీటర్ల దూరంలో ఉంది. ఇక్కడ నిరంతర అన్నదాన యజ్ఞం కొనసాగుతూ ఉంటుంది. ఏ సమయంలో వెళ్ళినా ఆదరించి, అన్నం పెట్టడం దీని విశిష్టత. తెలుగు రాష్ట్రాలతోపాటు కర్ణాటక, తమిళనాడు నుంచి కూడా భక్తులు ఇక్కడకు వస్తూ ఉంటారు.

నరసాపురం మండలం పేరును 'కాశినాయన మండలం'గా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మార్చింది. కాశినాయన పేరిట రాయలసీమ ప్రాంతంలో వందకు పైగా ఆశ్రమాలు నడుస్తున్నాయి. అన్నదానంతో పాటు గోసంరక్షణకు కూడా ఇవి పాటుపడుతున్నాయి. వీటిలో తిరునాళ్ళతిప్ప ఆశ్రమం ఒకటి. ఇది అనేక ఆలయాల సముదాయంతో, పవిత్ర క్షేత్రంగా రూపుదిద్దుకుంటోంది. అలాగే, మహారాష్ట్రలోని షిరిడి నుంచి నాగర్‌సోల్ వచ్చే దారిలో, కర్నూలు, కడప, ప్రకాశం, అనంతపురం, నెల్లూరు జిల్లాల్లో ఎన్నో దేవాలయాలు, ఆశ్రమాలు అన్నార్తులను ఆదుకుంటున్నాయి.

# విద్యతో చతుర్విధ పురుషార్థాలు..

**సృష్టిలో ప్రతి ప్రకృతి శక్తినీ దేవతగా భావించడం భారతీయ సంప్రదాయంలో విశిష్టత. మన జీవితంలో అత్యవసరమైన ధనం మన దృష్టిలో వట్టి రూపాయి కాదు. సాక్షాత్తూ లక్ష్మీదేవి. అలాగే జ్ఞానాన్నిచ్చే విద్య కేవలం చదువు కాదు. సాక్షాత్తూ సరస్వతీ దేవి. అటువంటి సరస్వతీదేవిని బమ్మెర పోతన తన భాగవతంలో విశేషంగా ప్రార్థించాడు. ఆ పద్యం భారతీయ విద్యావ్యవస్థ మొత్తాన్నీ ప్రతిబింబిస్తుంది.**

**'క్షోణితలంబు నెన్నుదురు సోకగ**
**మ్రొక్కినుతింతు సైకత**
**శ్రోణికి చంచరీకచయ సుందరవేణికి, రక్షితామర**
**శ్రేణికి తోయజాతభవ చిత్త వశీకరణైక వాణికిన్**
**వాణికి, అక్షదామశుక వారిజ పుస్తక రమ్య పాణికిన్"**



ఈ పద్యం చివరిపాదంలో సరస్వతీదేవి చేతుల్లో జపమాల (అక్షదామం), చిలుక (శుకం), పద్మం (వారిజం), పుస్తకం ఉంటాయని వర్ణించాడు. మనం ఇప్పుడు చూస్తున్న సరస్వతి చిత్రంలో జపమాల, పుస్తకం ఉండి మరో రెండు చేతుల్తో వీణవాయిస్తూ ఉంటుంది. పోతన ఈ మూర్తినే వర్ణించి ఉంటే వీణ ఎందుకకు వదిలేస్తాడు? పైగా చేతుల్లో లేని పద్మాన్ని, చిలుకను, చేతుల్లోనే ఉన్నట్లుగా ఎందుకు వర్ణిస్తాడు? అంటే మనం చూస్తున్న సరస్వతీమూర్తి.. పోతన వర్ణించిన మూర్తి వేరని అర్థమవుతోంది కదా! అయితే వీణ లేకుండా అక్షదామ శుకవారిజ పుస్తకాలు చతుర్భుజాల్లో ధరించిన ఈ మూర్తి ఎవరు? పోతన వర్ణించింది 'శారదామూర్తి' అని, ఆవిడ వైదిక విద్యలకు అధిదేవత అని.. మనం చూస్తున్న సరస్వతీ మూర్తి లౌకిక విద్యలకు అధిదేవత అని వేదవిద్యలోను, సంస్కృత సాహిత్యంలోనూ నిష్ణాతులైన పెద్దల అభిప్రాయం. శృంగేరీ శారదాపీఠం వారు ప్రకటించిన శారదామూర్తి ఇందుకు సమర్థన. ఆ తల్లి చేతుల్లో ఈ నాలూగూ ఉంటాయి. వీణ ఉండదు.

కాబట్టి, పోతన ప్రార్థించిన వాణి లలితాదేవి యొక్క జ్ఞానస్వరూపంగా భావించే 'శారదాదేవి' అని బోధపడుతుంది. భారతీయ జీవన విధానంలో ధర్మ, అర్థ, కామ, మోక్షాల సాధనే జీవిత లక్ష్యంగా భావిస్తారు. విద్య ద్వారా ఈ చతుర్విధ పురుషార్థాలను సాధించడమే లక్ష్యమని 'శారదామూర్తి' చేతుల్లోని నాలుగు ప్రతీకలు సూచిస్తున్నాయి. అమ్మవారి చేతుల్లోని పుస్తకం ధర్మానికి ప్రతీక. పద్మం అర్థానికి ప్రతీక. లక్ష్మీదేవి పుట్టింది దాని నుండే కదా! ఇక, మన్మథుడి వాహనమైన చిలుక.. కామ పురుషార్థానికి ప్రతీక. నాలుగోచేతిలోని జపమాల మోక్షానికి ప్రతీక. జపతపాల ద్వారానే కదా సిద్ధిపొందేది! విద్య ద్వారా ఈ నాలుగు పురుషార్థాలనూ సాధించాలని.. అప్పుడే మనిషికి భవబంధాల నుంచి విముక్తి అని తెలియజేయడం కోసమే విద్యాదేవత తన చేతుల్లో ఆ నాలుగు వస్తువులనూ ధరించిందని గ్రహించవచ్చు. 'సావిద్యా యా విముక్తయే' అని గదా ఆర్యోక్తి!!



# వీటిదే హవా

ఆపాదమస్తకం అలంకరించుకునే వస్తువులు, వాడుకునే వస్తువులు ఇలా అన్ని రకాలు ఎప్పటికప్పుడు డిఫరెంట్ స్టైల్స్‌లో మార్కెట్‌లో సందడి చేస్తూనే ఉంటాయి. కానీ కొన్ని ఇలా వచ్చి అలా మాయమవుతుంటాయి. మరికొన్ని ట్రెండ్ సెట్ చేస్తుంటాయి. అలా నూతన సంవత్సరంలో కూడా ఏమాత్రం హవా తగ్గని కొన్ని స్టైల్స్‌లో ఇవి కొన్ని



### హాఫ్ మూన్ బ్యాగ్

బకెట్ బ్యాగ్స్ ట్రెండ్ పోయి ఇప్పుడు ఆఫ్ మూన్ బ్యాగ్స్‌కి మహర్దశ మొదలయింది. పొడవాటి షోల్డర్ స్ట్రిప్స్, అర్ధచంద్రాకారంలో ఉండే ఈ బ్యాగులు ఎప్పుడైనా ఎక్కడికైనా తీసుకెళ్లడాన్ని సౌకర్యవంతంగా ఉంటాయి. ఇవి రకరకాల రంగులు, షేడ్స్‌లో కూడా లభిస్తున్నాయి.



### స్పానిష్ ఇన్‌స్పిరేషన్

ఈ స్పానిస్ ఇన్‌స్పైర్డ్ డ్రెస్ ఫ్యాషన్ ప్రపంచంలో ఒక నూతన ట్రెండ్‌కి తెర తీసింది. స్పానిష్ సీత్రాలు ధరించే సంప్రదాయ దుస్తులను అనునయిస్తూ రూపొందించిన ఈ స్టైల్ దుస్తులు మార్కెట్‌లో అందరినీ అలరిస్తున్నాయి. వీటిలో షార్ట్‌గా ఉండేవాటిని చోళీపై ధరించినా చాలా అందంగా కనిపిస్తారు.

### డ్రమాటిక్ లిప్స్

పర్పుల్, గ్రీన్ నుంచి బ్లాక్ వరకు అన్ని రంగుల లిప్‌స్టిక్‌లు ట్రై చేస్తున్నారు హాలీవుడ్, బాలీవుడ్ సెలబ్రిటీలు. కొంతమందైతే ఏ వేడుకలో కనిపించినా ఈ డ్రమాటిక్ కలర్ లిప్‌స్టిక్‌తో అదరగొడుతున్నారు. చక్కనమ్మ ఏలా ఉన్నా అందమే అన్న తరహాలో ఎలాంటి రంగు లిప్‌స్టిక్ వేసుకున్నా ఆకర్షణీయంగానే కనిపిస్తున్నారు. ఇప్పుడిది స్టార్ ట్రెండ్‌గా మారింది.



ఖాదీ కట్టుకుంటే ఆ కళే వేరు. అవును ఖాదీ వస్త్రాలు ధరిస్తే సంప్రదాయంతో కూడిన హుందాతనం అల్లేస్తుంది. చిన్న పిల్లల నుంచి పెద్ద వాళ్ల వరకు వయసుతో నిమిత్తం లేకుండా ఎవరినైనా ఆప్యాయంగా హత్తుకుంటుంది ఖాదీ. కాటన్‌తో పాటు సిల్క్ మరే ఇతర ఫ్యాబ్రిక్స్‌తో అయినా మనమంతా ఒక్కటే అని కలిసిపోతుంది.

ఖాదీ లేదా ఖద్దర్ అని పిలిచే ఈ వస్త్రాన్ని చేతితో వడికి, చేతితోనే తయారుచేస్తారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉండే వేల మంది నైపుణ్యమైన పనివాళ్లు ఈ పనిని ఎంతో చాకచక్యంగా చేస్తారు. ఖాదీ వస్త్రం చల్లగా, సౌకర్యంగా ఉండటమే కాకుండా పర్యావరణానికి ఫ్రెండ్లీగా ఉంటుంది. పలానా సీజన్‌కే పరిమితం అని కాకుండా అన్ని సీజన్లలో ఖాదీని వేసుకోవచు. ఐదువేళ్ల నాటి ప్రాచీన పద్ధతి అయిన చేతినేతను 1920 నాటి స్వాతంత్ర పోరాటంలో ఒక భాగం చేశారు మహాత్మాగాంధీ. అలా ఖాదీ స్వాతంత్ర పోరాటంలో కూడా భాగమైంది.

# అందమైన 'ఖాదీ' ఫ్యాషన్

స్వాతంత్ర్య సమరయోధులకి చిహ్నంగా నిలిచిన ఖద్దర్ లేటెస్ట్ ఫ్యాషన్ ప్రపంచంలో కూడా ప్రత్యేకంగా నిలిచింది. ఈజిప్టు కాటన్, లినెన్‌లకు సమాధానం మన ఖాదీ అని ఫ్యాషన్‌డిజైనర్లు బలంగా నమ్ముతారు. శరీరానికి ఎంతమెత్తగా హత్తుకుపోతుందో తెలియాలంటే రెండు ఉతుకుల తరువాత చూడాల్సిందే. మిల్లుల్లో తయారయ్యే ఫ్యాబ్రిక్‌తో పోలిస్తే ఖాదీ విభిన్నం. ఖాదీని ప్రధానంగా కాటన్‌గా నేస్తారు కాని సిల్క్, ఊల్ లేదా మరే ఇతర ఫైబర్లతో అయినా కలిసిపోతుంది. వస్త్రానికి విభిన్నమైన లుక్‌ను ఇస్తుంది. ఖాదీ వస్త్రాలు మన దేశంలో అన్ని రాష్ట్రాల్లో లభిస్తాయి. కాని నేత విధానంలో, ఫైబర్ మిక్స్‌ల్లో తేడా వల్ల వాటి తీరులో మార్పు కనిపిస్తుంది.

### లాభాల్లో ఇవి కొన్ని

వేసవిలో చల్లదనాన్ని, శీతాకాలంలో వెచ్చదనాన్ని ఇస్తుంది.

తేలికగా ఉండి శరీరానికి గాలి ఆడేలా చేస్తుంది.

మెత్తటి టెక్చర్, భిన్నమైన ఫ్యాబ్రిక్

### క్లీనింగ్ సీక్రెట్స్

డ్రైక్లీనింగ్ చేయించాలి. లేదా చల్లటి నీళ్లు, మైల్డ్ సబ్బుతో శుభ్రం చేయాలి.

ఖాదీ వస్త్రానికి గంజి తప్పనిసరి. గంజి పెట్టడం వల్ల నలిగిన మడతలు కనిపించవు.

నీళ్లలో జాడించాక గట్టిగా పిండొద్దు. నీడలో ఆరేయాలి. ఎండలో ఆరేస్తే రంగు వెలసిపోయే అవకాశం ఉంది.

ముదురు రంగులను విడిగా శుభ్రం చేయాలి. కెమికల్ బ్లీచ్‌ను ఎన్నటికీ వాడకూడదు.

### ప్రత్యేకతలు ఇవి

ఏ రెండు ఖాదీ వస్త్రాల నేత ఒకేలా ఉండదు. దేనికదే ప్రత్యేకం.

ఖాదీ పనివారిలో 70 శాతం మంది మహిళలే.

ఖాదీ అనేది ఎకో ఫ్యాబ్రిక్. దీని తయారీ వల్ల పర్యావరణ కాలుష్యం జరగదు.

నిరాశ్రయులైన, నిస్సహాయులైన మహిళలకు అండగా నిలుస్తుంది. ఖాదీ వస్త్రాన్ని తయారుచేసి దాని ద్వారా తమ జీవనానికి అవసరమైన డబ్బును సంపాదించుకోగలుగుతారు వాళ్లు.



కొందరికి ఫలానారోజు ఫలానా రంగు దుస్తులు ధరించాలనే సెంటిమెంట్ ఉంటుంది. మరికొందరు రోజుతో పనిలేకుండా వారికిష్టమైన రంగు వస్త్రాలనే వేసుకుంటుంటారు. ఎవరు ఏది ధరించినా అందంగా కనిపించాలనే ఆశతోనే కదా... అయితే సీజన్‌కి తగ్గట్టుగా ఎటువంటి దుస్తులు, ఎలా ధరిస్తే అందంగా కనిపిస్తామో ఫ్యాషన్ డిజైనర్లని అడగక్కర్లేదు. ఆయుర్వస్త్రాలో ఆ విషయాలు ఉన్నాయి. ఆ విశేషాల్లో ఇవి కొన్ని..

# దుస్తులూ...మందులే!

ఏ కాలంలో ఎటువంటి వస్త్రాలు ధరించాలనే ప్రస్తావన ఆయుర్వేదంలో ఉంది. ఎండాకాలంలో సూర్యకాంతి నుంచి రక్షించుకోవడానికి లేత రంగు కాటన్ దుస్తులు ధరించాలి. అలాగే ఎండాకాలంలో వేడి గాలుల నుంచి శరీరాన్ని కాపాడుకోవడానికి, వెచ్చదనం కోసం మెత్తటి దుస్తులను ధరించాలి. వర్షాకాలంలో వీచే గాలుల నుంచి దేహాన్ని రక్షించుకోవడానికి సిల్క్ వస్త్రాలను ఆశ్రయించాలి. సిల్క్‌ని కౌసియా అని కూడా అంటారు. నార దుస్తులు శరీరం లోని వేడి బయటకు పోకుండా కాపాడతాయి.

### సమ్మర్ స్టైల్స్..

ఈ కాలంలో శరీరంపై మొదటగా కాటన్ దుస్తులు ధరించాలి. దానిపై సిల్క్, దుస్తులు వేసుకోవాలి. వాటిపై స్వెటర్లు వంటివి ధరించాలి. ఆయుర్వేదంలో చెప్పిన సమ్మర్ డ్రెస్సింగ్ స్టైల్స్‌లో ఇది ఒకటి.

అలాగే ఈ కాలంలో కాటన్ దుప్పట్లని మంచాలపై వేసుకొని పడుకోవాలి. అంతేకాదు, ఆకర్షణీయంగా కనిపించడానికి ఏవిధమైన దుస్తులు ధరించాలో కూడా ఆయుర్వేదం చెబుతుంది.

### బంగారం...ఆరోగ్యం

బంగారం రోగనిరోధక శక్తిని పెంచేందుకు ఉపయోగపడుతుంది. అందుకే చీర అంచున ఉండే డిజైన్లను బంగారు దారాలతో కుడతారు. ఈ చీర, జాకెట్‌కు ఉండే బంగారు వర్ణపు అంచు శరీరంలోని చేతులు, ఛాతి, వీపు, పాదాలు వంటి భాగాలపై తాకుతూ ఉంటుంది. దీనివల్ల శరీరంలో రక్త ప్రసరణ ప్రభావితం అవుతుంది. అదేవిధంగా వెండికి శరీరంలోని మంట, వేడిని తగ్గించే గుణం ఉంటుంది. అందుకే దీని దారాలతో చీర అంచులని, చేతి భాగాలని, మెడ డిజైన్లు నేస్తుంటారు. ఇవేకాదు రత్నాలు, కాపర్, రాగి తీగలు కూడా శరీరానికి ఉపయోడపడతాయి.

వైద్యపరంగా ఎటువంటి వస్త్రాలు ధరించాలని తెలిపే శాస్త్రం ఆయుర్వసాత్ర. పసుపు, వేప, తులసి వంటి ఔషధాల్లో ముంచి తీసిన దుస్తులు ధరించడం వల్ల పలు వ్యాధులు నయం అవుతాయట. అరేబియా దేశాల్లో ఇప్పటికీ వాళ్లు వేప ఔషధంలో నానబెట్టి ఆరబెట్టిన బుర్ఖాలు ధరిస్తారట. దీనివల్ల ఎండ కారణంగా చర్మంపై ఏర్పడే ర్యాష్ వంటివి తగ్గిపోతాయి. అలాగే కాటన్ స్కార్ఫ్, లెగ్గిన్ వంటి వాటిని పసుపు నీళ్లలో నానబెట్టాలి. మెడపై ర్యాష్, స్కిన్ ట్యాన్ వంటి వాటికి నీమ్ స్కార్ఫ్‌లను ఉపయోగించాలి. అదేవిధంగా దిండు కవర్లు, బెడ్‌షీట్లు వంటి వాటిని వేప ఔషధంలో నానబెట్టి ఆరాక వాడాలి.

## మహిళలూ.. మెహందీ డిజైన్లపై

# మోజు ఎక్కువా?

**మెహందీ డిజైన్లపై ఆసక్తి , ప్రత్యేక అలంకరణపై మహిళల దృష్టి**
**కోన్లకు పెరుగుతున్న డిమాండ్**

నేటి సమాజంలో మహిళలు అందంతో పాటు అలంకరణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారు. శరీర సౌందర్యం కోసం ఎన్నో జాగ్రత్తలు కూడా తీసుకుంటున్నారు. ప్రతి చోటా బ్యూటీ పార్లర్లు, క్లినిక్‌లు పుట్టుకొస్తున్నాయంటే స్త్రీలు మేని మెరుపునకు ఏ స్థాయిలో శ్రద్ధ తీసుకుంటున్నారో మనం అర్థం చేసుకోవచ్చు. ప్రధానంగా ఆడవాళ్ల అందాన్ని మరింత పెంచేది గోరింటాకు అని చెప్పొచ్చు. అందుకే పండగలు, శుభకార్యాల సమయంలో మెహందీ డిజైన్లపై ప్రత్యేక ఆసక్తి కనబరుస్తుంటారు.





గోరింటాకు పెట్టుకునే సంప్రదాయం ఇప్పటది కాదని చరిత్ర చెబుతోంది. పూర్వం రాజపుత్రులు కొన్ని చెట్లు, పండ్ల నుంచి లభించే రసాలనుంచి శరీరాన్ని అలకంరించుకునేవారిని ఎన్నో గ్రంథాల ద్వారా తెలుస్తోంది. సత్యభామ, రుక్మిణి కూడా శ్రీకృష్ణుడిని ఆకర్షించడానికి గోరింటాకు పెట్టుకునేవారని పురాణం చెబుతోంది. గోరింటాకు ఎర్రగా పండితే చక్కని భర్త దొరుకుతాడని నేటికీ ముసలివాళ్లు మగువలకు చలోక్తులు విసురుతుంటారు.

### గోరింటాకు పూత ఎంతో ప్రీతి

మహిళలు పండగలు, పర్వదినాలు, శుభకార్యాల సమయంలో ముందుగా సమకూర్చుకునేది గోరింటాకు. ఈ గోరింటాకు నూరి చేతులకు కాళ్లకు అందంగా అలంకరించుకుంటూ ఆడవాళ్లు ప్రత్యేకంగా కనిపిస్తుంటారు. ఇందుకోసం ముందుగానే లేత గోరింటాకును సిద్ధం చేసుకుంటారు.

### తయారు చేసే విధానం

ముందుగా చెట్టునుంచి లేత గోరింటాకు కోసి మెత్తగా నూరాలి. అందులో కొంచెం స్పటిక, నిమ్మరసం కలిపి ముద్దయ్యేంత వరకూ నూరాలి. లేదా మిక్సీలో వేసి మెత్తగా రుబ్బాలి. ఆ తరువాత చేతులు శుభ్రంగా కడుక్కొని నచ్చిన విధంగా రకరకాల డిజైన్లు పెట్టుకోవచ్చు. అరిచేతులు, కాళ్లు, మోచేతుల వరకూ గోరింటాకు పెట్టుకోవచ్చు. సుమారు రెండు గంటల తరువాత కడిగేయాలి. శుభకార్యాలు వచ్చాయంటే రాత్రివేళల్లో మహిళలు కబుర్లు చెప్పుకుంటూ, గోరింటాకు పెట్టుకుంటూ కనిపిస్తారు.

### ప్రస్తుతం కోన్‌లదే హవా



ఒకప్పుడు గోరింటాకు పెట్టుకోవడం కోసం మహిళలు ఎంతో వ్యయప్రయాసాలకు గురయ్యేవారు. అయితే నేడు పరిస్థితి మారింది. రడీమేడ్ కోన్లు మార్కెట్లో లభ్యమవుతుండడంతో వాటినే అందరూ వినియోగిస్తున్నారు. కేవలం రూ.15 నుంచి రూ.30 ధరకే రకరకాలు కోన్‌లు దొరుకుతున్నాయి. వీటితో డిజైన్ చేయడం కూడా చాలా తెలిక. అందుకే వీటికి మంచి గిరాకీ ఉంది. డిజైన్ చేసిన అరగంటటోనే అద్భుతంగా పండుతుండడంతో మహిళలు దీనిపై ఆసక్తి కనపరుస్తున్నారు. అంతేగాక కోన్‌లు నిల్వ చేసుకునే అవకాశం ఉందని మహిళలు చెబుతున్నారు. ఇందులో చైనా కోన్‌లైతే డిజైన్ చేసిన వెంటనే కడిగేయవచ్చు. సాదా కోన్‌లైతే అరగంట సమయం కావాలి.

### పెండ్లి కూతుళ్లకు తప్పనిసరి

ముఖ్యగా పెండ్లికూతుళ్లకు గోరింటాకు తప్పనిసరి. వివాహ సమయంలో ముత్తయిదవులు పెళ్లికూతురికి సంపూర్ణంగా గోరింటాకుతో అలంకరిస్తారు. దీనికి తగ్గ విధంగానే చేతులకు ప్రత్యేక గాజులు వేసుకుంటూ ఆకర్షణీయంగా కనిపిస్తుంటారు.

### రడీమేడ్ డిజైన్‌లు

నేడు మార్కెట్‌లో రకరకాల కోన్‌లు, డిజైన్లు లభ్యమవుతున్నాయి. ఆకర్షణీయమైన స్టిక్కర్లు కూడా దొరుకుతుండడంతో మగువలు వాటిపైనే దృష్టి సారిస్తున్నారు. అయితే శరీరానికి స్టిక్కర్లు అంటించుకోవడంవల్ల చర్మవ్యాదులు వ్యాపిస్తాయని వైద్యులు హెచ్చరిస్తున్నారు.

## వారంపాటు ఈ- ఆఫీస్‌లు పనిచయవు

### 25 నుంచి 31 వరకు పాతపద్ధతిలోనే సేవలు

### అధికారులు తగు చర్యలు తీసుకోవాలని సిఎస్ ఆదేశాలు

**అమరావతి,జనవరి20(వెలుతురు):** రాష్ట్రంలో గ్రామ పంచాయతీ స్థాయి నుంచి సచివాలయ శాఖలు, శాఖాధిపతులు, స్వయం ప్రతిపత్తి కలిగిన సంస్థలు, రాష్ట్ర యూనిట్లు, జిల్లా ప్రభుత్వ కార్యాలయాల న్నింటిలో ఈ-ఆఫీస్‌లను ప్రస్తుత వెర్షన్ నుంచి కొత్త వెర్షన్‌కు మార్పు చేస్తున్నారు. అందువల్ల ఈ నెల 25 నుంచి 31వ తేదీ వరకు ప్రస్తుత పాత వెర్షన్‌లోని ఈ-ఆఫీస్‌లు పనిచేయబోవని రాష్ట్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ ఆరు రోజుల్లో కార్యాల యాల్లో కార్యకలాపాలు సజావుగా సాగేందుకు ఆయా శాఖల ఉన్నతాధికారులు అవసరమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కేఎస్ జవహర్ రెడ్డి ఆదేశించారు. కొత్త వెర్షన్ ఈ-ఆఫీస్‌లు ఫిబ్రవరి ఒకటో తేదీ నుంచి అందుబాటులోకి వస్తాయన్నారు. అప్పటి వరకు ప్రభుత్వ కార్యకలాపాలకు సంబంధించి ఉత్తరప్రత్యుత్తరాలు కొనసాగేలా ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాల్సిందిగా సీఎస్ సూచించారు. కొత్త వెర్షన్‌పై ఈ నెల 23, 24 తేదీల్లో గ్రామ పంచాయతీ స్థాయి నుంచి అన్ని ప్రభుత్వ కార్యాలయాల వరకు మాస్టర్ శిక్షకులను డెవలప్ చేయనున్నట్లు ఐటీ శాఖ పేర్కొంది. రాష్ట్ర సచివాలయంలోని ఐదో బ్లాక్‌లో మాస్టర్ శిక్షకులకు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపింది. సచివాలయ శాఖలు, శాఖాధిపతుల కార్యాలయాల నుంచి మాస్టర్ శిక్షణకు సిబ్బందిని పంపాలని ఐటీ శాఖ సూచించింది.

## చంద్రబాబు రా అంటే..ఎవరూ కదలడం లేదు

### మంత్రి కాకాణి గోవర్దన్ రెడ్డి విమర్శలు

**నెల్లూరు,జనవరి20(వెలుతురు):** వెంకటగిరిలో చంద్రబాబు నాయుడు తలపెట్టిన 'రా.. కదలి రా' ప్రోగ్రాం అట్టర్ ప్లాఫ్ అయ్యిందని మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి విమర్శించారు. చంద్రబాబు రా.. కదలిరా అంటే ఎవరూ రావడం లేదని ఎద్దేవా చేశారు. ప్రభుత్వంపై బురద చల్లేందుకు.. డబ్బులిచ్చి మరీ జనాలను తరలించారని మండిపడ్డారు. ఆయన శనివారం మీడియాతో మాట్లాడారు. అధికారంలో ఉన్నప్పుడు చంద్రబాబు ఏం చేశాడో చెప్పుకోలేని దుస్థితిలో ఉన్నారని అన్నారు. చప్పట్లు కాదు.. చంద్రబాబును చెప్పులతో కొట్టాలని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. చంద్రబాబుకి దమ్ము, ధైర్యం, నీతి నిజాయితీ ఉంటే తనపై చేసిన ఆరోపణలను నిరూపించాలన్నారు. రాజకీయాల్లో తన అవినీతి మీద సీబీఐ విచారణ కోరే దమ్ము చంద్రబాబుకి ఉందా? అని సూటిగా ప్రశ్నించారు. కోర్టులకి వెళ్లడం స్టే తెచ్చుకోవడం చంద్రబాబు అవినీతికి పరాకాష్ట అని మండిడ్డారు. స్కిల్ స్కాం, ఔటర్ రింగ్ రోడ్ మీద సీబీఐ విచారణ కోరి చంద్రబాబు పాతివ్రత్యాన్ని నిరూపించుకోవాలన్నారు. చంద్రబాబు బలహీనుడు, అసమర్దుడు, రాజకీయాల్లో పనికిరాని వ్యక్తి అని విర్శించారు. వ్యవసాయ రంగం మీద జరిగిన అభివృద్ధి మీద ఛాలెంజ్ విసిరితే.. తోక ముడుచుకుని చంద్రబాబు పారిపోయారని ఎద్దేవా చేశారు. చంద్రబాబు పరిశ్రమలు తీసుకొచ్చి ఉంటే.. రాష్ట్ర ప్రజలు, యువత ఆయన్ని ఎందుకు తరిమేస్తారు? అని ప్రశ్నించారు. చంద్రబాబు మార్క్ సంక్షేమ పథకం ఒక్కటైనా ఉందా? అని నిలదీశారు. తమ ప్రభుత్వ పథకాలను పక్క రాష్ట్రంలో అమలు అవుతున్న వాటిని.. కాపీ కొట్టాలనుకునే దౌర్భాగ్యుడు చంద్రబాబు బాబు అని మండిపడ్డారు. మోసానికి, అవినీతికి చంద్రబాబు బ్రాండ్ అంబాసిడర్ అని రాష్ట్ర ప్రజలకు బాగా తెలుసని అన్నారు.

## 60శాతం టిడిపి ఖాళీ కావడం ఖాయం

### అనుచరుల కోరికతోనే వైసిపిలో చేరిక: నాని

**విజయవాడ,జనవరి20(వెలుతురు):** రాజీనామా అనంతరం తన అనుచరులతో సమావేశం తర్వాతే వైఎస్సార్‌సీపీలో చేరాలని అనుకున్నానని విజయవాడ ఎంపి కేశినేని నాని స్పష్టం చేశారు. సీఎం జగన్ పిలుపుతో వెంటనే వైఎస్సార్‌సీపీలో చేరినట్లు వెల్లడించారు. టీడీపీ 60 శాతం ఖాళీ అవుతుందని ఇప్పటికీ చెబుతున్నానని అన్నారు. రాజకీయాల్లో తన స్థాయి చంద్రబాబు స్థాయి ఒక్కటేనని.. స్థాయిలో లోకేష్.. తన కంటే చాలా తక్కువని అన్నారు. కాల్ మనీ, అక్రమ వ్యాపారాలు చేసే వాళ్ల గురించి తాను మాట్లాడనని ఎంపీ కేశినేని నాని అన్నారు. శనివారం కంచికచర్ల మండలం పెండ్యాలలో 70 లక్షల అభివృద్ధి కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని నాని మాట్లాడారు. కేశినేని చిన్ని వ్యాఖ్యలపై.. ఎన్నికల అనంతరం ఈవీఎంలు ఓపెన్ చేసిన తర్వాత మాట్లాడుతానని అన్నారు. ఉత్తర కుమార ప్రగల్భాలు పలకొద్దని, గతంలో తనతో ఉన్న అనుచరులను తనతో రమ్మని పిలవలేదని తెలిపారు. ఇక.. ప్రజలు సీఎం జగన్ వెంటే ఉన్నారని, నాయకుల పాత్ర తక్కువ ప్రజల పాత్ర ఎక్కువ అని తెలిపారు. కాల్ మనీ కార్యకలాపాలకు పాల్పడేవాళ్ల మాటలకు తాను సమాధానం చెప్పనని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ కేశినేని నానిలో పాటు ఎమ్మెల్యే మొండితోక జగన్మోహన్ రావు, ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్ పాల్గొన్నారు.

## సమాజం ఎదగకూడదనే వారి అబిప్రాయం

### పచ్చపత్రిక తీరుపై మండిపడ్డ మంత్రి వేణు

**విజయవాడ,జనవరి20(వెలుతురు):** ఈ సమాజం ఎదగకూడదనేదే పచ్చపత్రిక ఆలోచన అంటూ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ మండిపడ్డారు. వారికి మంచి జరిగితే నచ్చదని, చంద్రబాబుకు మద్దతుగా రాసేవన్నీ రోతరాతలేనని మత్రి దుయ్యబట్టారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, అమ్మ ఒడితో బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన జరిగిందని, ఈ సమాజానికి నీ రాతల వల్ల ఇచ్చే సందేశమేంటి అంటూ పశ్నించారు. చంద్రబాబు చెప్పే అబద్దాలను రాయడమే నీ పనా.. 2024లో నీ రోత రాతలకు కాలం చెల్లుతుంది. లక్షలాది మంది వస్తే తట్టుకోలేక తప్పుడు వార్తలు రాస్తావా? బాధ్యత మరిచి వార్తలు రాస్తున్న ఈనాడుని బహిష్కరించే రోజులు దగ్గర్లో ఉన్నాయ్. ఈనాడు వార్తలు అంబేద్కర్‌ను అవమానించినట్లుగానే మేం భావిస్తున్నాం. ఈనాడు పత్రిక తక్షణమే డా.బి.ఆర్.అంబేద్కర్‌కు క్షమాపణ చెప్పాలని మంత్రి వేణు మండిపడ్డారు.

### 40రోజులుగా సమ్మె చేస్తున్నా....

## పట్టించుకోరా..?

### అంగన్‌వాడీల సమస్యలపై స్పందించకపోవడం దారుణం

**ఏలూరు,జనవరి20(వెలుతురు):**
40 రోజులుగా తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ అంగనవాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సమ్మె చేస్తున్నప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడం సిగ్గుచేటని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కర్రి నాగేశ్వరరావు తెలిపారు. అంగనవాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ మరియు తాడేపల్లిగూడెం సిఐటియు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో శనివారం స్థానిక పోలీసు ఐల్యాండ్ వద్ద రాస్తారోకో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి సిఐటియు జిల్లా కార్యదర్శి కర్రి నాగేశ్వరరావు, సిఐటియు పట్టణ కార్యదర్శి కరెడ్ల రామకృష్ణ, అంగనవాడీ ప్రాజెక్టు అధ్యక్షురాలు దీన స్వరూపరాణి లు హాజరై మాట్లాడుతూ అంగనవాడీలు సమస్యలు పరిష్కారం అయ్యేవరకు పోరాటం కొనసాగిస్తామన్నారు. సమాన పనికి సమాన వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యూటీ అమలు చేయాలని,అలాగే మినీ అంగనవాడీ కేంద్రాలను మెయిన్ అంగనవాడీ కేంద్రాలుగా ప్రమోట్ చేయాలని వారు అన్నారు. అంగనవాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ ఇచ్చి పెన్షన్ మంజూరు చేయాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సామాజిక సాధికార న్యాయం అని నిన్న విజయవాడలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్



గారి 125 అడుగుల విగ్రహం పెట్టడం మంచిదే కానీ సామాజిక న్యాయం ఎక్కడ ఉందని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అంగనవాడీ లో పనిచేస్తున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కులాలకు చెందిన అక్కా చె÷-లలెమ్మ లకు ఎక్కడా సామాజిక న్యాయం జరగలేదని వారు అన్నారు. గత 40 రోజుల నుండి లక్షా 8 వేల మంది ఆడపడుచులు తమ సంసారాన్ని, పిల్లలను వదిలి కడుపు చేత పట్టుకుని నడిరోడ్లు మీద కూర్చొని సమ్మె చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం మొండి గా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. 11500 లు జీతం ఇప్పుడు పెరిగిన నిత్యవసర ధరలకు మూడు పూటలా తినేందుకు సరిపోవడం లేదని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు. ఇప్పుడు ఉన్న ధరలకు అనుగుణంగా మాకు కనీస వేతనం పెంచమని అడిగితే మా మీద ఎస్మా ప్రయోగించడం దారుణమైన సంఘటన అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ అధ్యక్షులు జవ్వాది శ్రీను, కనక మహాలక్ష్మి, వరలక్ష్మి, ప్రసన్న, గాయత్రీ, వీరమ్మ, యడవల్లి వెంకట దుర్గారావు, ప్రబారాణి తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్ ఆశయ సాధనకే కాంగ్రెస్‌లో చేరా..

### ఇడుపులపాయలో తండ్రి సమాధి వద్ద షర్మిల నివాళి

### రాహుల్‌ను ప్రధానిని చేయడమే లక్ష్యమని ప్రకటన

**కడప,జనవరి20(వెలుతురు):**
రాజశేఖర్‌రెడ్డి ఆశయాల కోసమే కాంగ్రెస్ పార్టీలో చేరానని వైఎస్ షర్మిల తెలిపారు. ఏపీ పీసీసీ అధ్యక్షురాలిగా ఆదివారం బాధ్యతలు స్వీకరించనున్న నేపథ్యంలో.. శనివారం సాయంత్రం ఇడుపులపాయలోని వైఎస్ఆర్ సమాధి వద్ద ఆమె నివాళులర్పించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ... తండ్రి ఆశీర్వాదం కోసమే ఇడుపులపాయ వచ్చా. రాజశేఖర్‌రెడ్డికి కాంగ్రెస్, ఆ పార్టీ సిద్దాంతాలంటే ప్రాణంతో సమానం. వాటి కోసం ఎంతదూరమైనా వెళ్లేవారు. మన దేశంలో సెక్యులరిజం అనే పదానికి అర్థమే లేకుండా పోయింది. రాజ్యాంగానికి గౌరవం లేదు. కాంగ్రెస్ సిద్దాంతాలు నిలబడాలి,
దేశానికి మంచి జరగాలనే కాంగ్రెస్‌లో చేరా. రాహుల్‌గాంధీని ప్రధానిని చేసేంత వరకు మా పోరాటం ఆగదని తెలిపారు. అందుకోసం తనవంతుగా ప్రయత్నం చేస్తానని అన్నారు. ఇడుపుల పాయ వైఎస్ ఘాట్ వద్ద కాంగ్రెస్ కండువా ఉంచి తన తండ్రి, దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డికి నివాళులు అర్పించారు. వైఎస్సార్ ఆశయాల కోసమే కాంగ్రెస్ లో చేరినట్లు తెలిపారు. ఆమెతో పాటు ఘాట్ వద్దకు వెళ్లి కేవీపీ రామచంద్రరావు, రఘువీరా రెడ్డి, శైలజానాథ్, తులసి రెడ్డి ఇతర ముఖ్య నేతలు వైఎస్సార్ కు నివాళులు అర్పించారు. మాజీ మంత్రి అహ్మదుల్ల ఘాట్ వద్ద షర్మిల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వైఎస్సార్ అభిమానులతో ఘాట్ పరిసర ప్రాంతాలు కిక్కిరిసిపోయాయి. ఆదివారం ఉదయం విజయవాడలో పిసిసి చీఫ్ గా భాద్యతలు తీసుకుంటున్నానని వైఎస్ షర్మిల అన్నారు. తండ్రి ఆశీర్వాదం కోసం వైఎస్సార్ ఘాట్ వద్ద నివాళులు అర్పించడానికి వచ్చానన్నారు. వైఎస్సార్ కి కాంగ్రెస్ పార్టీ, పార్టీ సిద్ధాంతాలు ప్రాణంతో సమానమని పేర్కొన్నారు. సిద్ధాంతాల కోసం వైఎస్సార్ ఎంత దూరం అయినా వెళ్ళే నేత అని తెలిపారు. నేడు దేశంలో సెక్యులరిజం అనే పదానికి, ఫ్యూలరిజం అనే పదాలకు అర్థం లేకుండా పోయిందన్నారు. రాజ్యాంగానికి గౌరవం లేకుండా పోయిందని ఆరోపించారు. భారతదేశానికి మళ్ళీ మంచి జరగాలి అంటే వైఎస్సార్ ఆశయాలు అన్ని సిద్ధించాలని



ఆకాంక్సించాలి.

వైఎస్సార్ నమ్మిన సిద్దాంతం కోసం నేను పార్టీలో ఆఖరి వరకు నిలబడతానని స్పష్టం చేశారు. వైఎస్సార్ కోరుకున్నట్లు రాహుల్ గాంధీ ని ప్రధాని చేసే వరకు పోరాటం ఆగదు అని తన భవిష్యత్ కార్యాచరణను తెలిపారు. కాంగ్రెస్ సీనియర్ నేత కేవీపీ రామచంద్ర రావు మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీకి దిక్సూచిలా పనిచేశారంటూ తన మిత్రుడు వైఎస్సార్ సేవల్ని గుర్తుచేసుకున్నారు. కాంగ్రెస్ పాలనలో వైఎస్సార్ పేదల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకొచ్చారు. వైఎస్సార్ ఆశయాల కోసం రాజన్న బిడ్డ షర్మిల కాంగ్రెస్‌లో చేరారని చెప్పారు. కొన్ని పార్టీలు బానిసలు అయి ఉండొచ్చు అంటూ మాజీ మంత్రి రఘువీరారెడ్డి మీడియాతో అన్నారు. వైఎస్సార్ ఆశయ సాధన కోసం షర్మిల పనిచేస్తారని ఆకాంక్షించారు. కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీని ప్రధానిని చేసే వరకు పార్టీ నేతలందరం కలిసి పనిచేస్తామన్నారు. మాజీ మంత్రి రఘువీరారెడ్డి మాట్లాడుతూ... కొన్ని పార్టీలు బానిసలు కావొచ్చు..కానీ, రాష్ట్రంలో కాంగ్రెస్ బానిస కాదన్నారు. రాహుల్ గాంధీని ప్రధానిని చేసే వరకు అందరం కలిసి పనిచేస్తామన్నారు.

సీనియర్‌నేత కేవీపీ రామచంద్రరరావు మాట్లాడుతూ... 'రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి దిక్సూచిలా వైఎస్ఆర్ పనిచేశారు. పేదల కోసం అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చారు. ఆయన ఆశయాల కోసం, రాహుల్‌గాంధీని ప్రధానిగా చూసేందుకే షర్మిల కాంగ్రెస్‌లోకి వచ్చారు' అని వివరించారు. ఈ సందర్భంగా షర్మిల సమక్షంలో మాజీ మంత్రి అహ్మదుల్లా కాంగ్రెస్‌లో చేరారు. ఏపీ పీసీసీ అధ్యక్షురాలిగా నియమితులైన తర్వాత తొలిసారి కడప జిల్లాకు విచ్చేసిన షర్మిలకు కాంగ్రెస్ నేతలు, అభిమానులు ఘనస్వాగతం పలికారు. సీనియర్‌నేతలు శైలజానాథ్, తులసిరెడ్డి, గౌతమ్, అహ్మదుల్లా తదితరులు స్వాగతం పలికిన వారిలో ఉన్నారు.

# నా జీవిత కథ రచయిత యండమూరే

### స్వయంగా ప్రకటించిన నటుడు చిరంజీవి

### యండమూరి నవలలతోనే హీరోగా రాణించా

**విశాఖపట్టణం,జనవరి20(వెలుతురు):**
అగ్ర కథానాయకుడు చిరంజీవి తన జీవిత చరిత్ర పుస్తకం రాసే బాధ్యతను ప్రముఖ రచయిత యండమూరి వీరేంద్ర నాథ్‌కు అప్పగించారు. ఈ విషయాన్ని ఆయన స్వయంగా వెల్లడించారు. లోక్ నాయక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విశాఖ రుషికొండ ఏ-1 గ్రాండ్ కన్వెన్షన్ వేదికగా ఎన్టీఆర్ 28వ పుణ్యతిథి, ఏయన్నార్ శత జయంతి కార్యక్రమం జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా చిరంజీవి హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా యండమూరి వీరేంద్రనాథ్‌ను ఆచార్య యార్లగడ్డ లక్ష్మి ప్రసాద్ తదితరులతో కలిసి సత్కరించి సాహిత్య పుర స్కారం, రూ.2 లక్షల నగదు చెక్కును అందించారు.
అనంతరం చిరంజీవి మాట్లాడుతూ.. 'నేను స్టార్‌గా ఎదగ డానికి యండమూరి రచనలు ఎంతగానో ఉపయోగపడ్డాయి. ఆయన మేధా సంపత్తి నుంచి వచ్చిన పాత్రలే నా కెరీర్‌కు సోపానాలు అయ్యాయి. ఆయన సినిమాలతోనే నాకు మెగా స్టార్ బిరుదు వచ్చింది. 'అభిలాష' నవల గురించి నాకు మొదట మా అమ్మ చెప్పింది. అదే నవలను కేఎస్ రామా రావుగారు నన్ను హీరోగా పెట్టి సినిమా తీశారు. కోదండ రామిరెడ్డి దర్శకత్వం, ఇళయరాజా పాటలు మంచి పేరు తెచ్చాయి. కెరీర్‌లో నేను సుస్థిర స్థానం ఏర్పాటు చేసుకోవ డానికి ఉపయోగపడ్డాయి. 'ఛాలెంజ్' ఎంతో మంది యువతను ప్రభావితం చేసింది. నా సినిమా విజయాల్లో సింహభాగం యండమూరి వీరేంద్రనాథ్ రచనలదే. ఆయన నా బయోగ్రఫీ రాస్తాననడం నిజంగా సంతోషంగా ఉందన్నారు. యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ నాకు చిరకాల మిత్రులు. అన్ని రంగాల్లోనూ ఆయన రాణించారు. నాకు గురు సమానులైన ఎన్టీఆర్, ఏయన్నార్‌లను గుర్తు చేసుకుంటూ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఆయన చెప్పగానే మరో ఆలోచన లేకుండా వస్తానని అన్నాను. తెలుగు చిత్ర పరిశ్రమకు రెండు కళ్లుగా భావించే వారితో కలిసి పనిచేయడం నా అదృష్టం. ప్రేక్షకులు మెచ్చేలా ఇద్దరూ పోటీపడి సినిమాలు తీశారు. 'తిరుగులేని మనిషి' షూటింగ్ సందర్భంగా నేనే స్వయంగా స్టంట్ చేస్తుంటే, నాకు ఒక సూచన చేశారు 'ఆర్టిస్ట్‌లది విలువైన జీవితం, ప్రతి విషయంలోనూ జాగ్రత్తగా ఉండాలి. ఏదైనా జరిగితే నిర్మాత నష్టపోతాడు' అని అన్నారు. అప్పుడు ఉడుకురక్తం కావడంతో అన్నీ రియల్‌గా చేయాలని ఆశపడుతూ ఉండేవాడిని. కానీ, ఆ తర్వాత ఏడాదే 'సంఘర్షణ'లో గాయపడి ఆర్నెల్ల పాటు ఏ సినిమా షూటింగ్‌లోనూ పాల్గొనలేకపోయాను. పెద్దలు ఏది చెప్పినా



ఆలోచించి చెబుతారని అప్పుడు అర్థమైంది. 'సినిమా ఇండస్ట్రీలో సూపర్‌స్టార్ జీవితం శాశ్వతం కాద'ని ఎన్టీఆర్ చెప్పేవారు. విలాసవంతమైన వస్తువుల కాకుండా, ఇళ్లు, స్థలాలు కొనుక్కోమని సలహా ఇచ్చారు. అవే ఇప్పుడు నన్నూ నా కుటుంబాన్ని కాపాడుతున్నాయి. ఇక ఏయన్నార్ చాలా ఫ్రెండ్లీగా ఉండేవారు. ఏదైనా సరదాగా మాట్లాడేవారు. తనలోని బలహీనతలు ఎలా బలాలుగా మార్చుకున్నారో చెప్పారు. అలా వాళ్లిద్దరి నుంచి ఎన్నో విషయాలు నేర్చుకున్నా' అని చిరంజీవి అన్నారు. బెంగళూరు తెలుగు సమాఖ్య అధ్యక్షులు రాధాకృష్ణంరాజు దంపతులు, మానసిక వైద్య నిపుణులు ఇండ్ల రామసుబ్బారెడ్డి, అంతర్జాతీయ పర్యటన శాఖ నిపుణులు, కవి పండితులు టి.విల్సన్ సుధాకర్ తదితరులను సత్కరించారు. వీరికి ఫౌండేషన్ అందించిన జీవన సాఫల్య పురస్కారాలు, వేర్వేరుగా 50 వేల రూపాయల నగదు చెక్కులు అందించారు. కార్యక్రమంలో ఏపీ హైకోర్టు సీనియర్ న్యాయ మూర్తి జస్టిస్ ఆకుల శేషసాయి, ఎంపీ లావు కృష్ణదేవ రాయులు, గంటా రవితేజ, దసపల్లా హోటల్ అధినేత రాఘ వేంద్రరావు, పైడా కృష్ణప్రసాద్ దంపతులు హాజరయ్యారు.

# అంగన్‌వాడీలకు కార్మిక సంఘాల మద్దతు

### తోణం చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించాలి

### రాస్తారోకో చేస్తున్న వారిని అరెస్ట్ చేయడం సరికాదు

### ప్రభుత్వ తీరుపై మండిపడ్డ కార్మిక సంఘాలు

**విజయవాడ,జనవరి20(వెలుతురు):**
అంగన్‌వాడీల నిరవధిక సమ్మెకు మద్దతుగా కార్మిక సంఘాల ఆధ్వర్యంలో రాస్తారోకో చేస్తున్న కార్మికులను, కార్మిక సంఘాల నాయకులను, అంగన్‌వాడీలను కొన్ని జిల్లాల్లో అక్రమంగా అరెస్టు చేయటాన్ని వామపక్ష పార్టీలు తీవ్రంగా ఖండించాయి. ఈ మేరకు వామపక్ష నేతలు సంయుక్తంగా పత్రికా ప్రకటనను విడుదల చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి అంగన్‌వాడీల సమ్మె విరమింప చేయాడానికి నిర్ధిష్ట ప్రతిపాదనలతో అంగన్‌వాడీ యూనియన్లతో చర్చించి పరిష్కరించాలని వారు కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా అంగన్‌వాడీల సమ్మెకు మద్దతుగా కార్మిక సంఘాలు జనవరి 20న రాస్తారోకోకు పిలుపునిచ్చాయని తెలిపారు. ఈ పిలుపుకు స్పందించి అన్ని రంగాల కార్మికులు ఎక్కడికక్కడ ప్రశాంతంగా రాస్తారోకో చేస్తుండగా కొన్ని చోట్ల పోలీసులు అరెస్టులు చేయడం గర్హనీయమని పేర్కొన్నారు. నెల్లూరులో పోలీసులతో ఘర్షణలో 5గురు మహిళలతో సహా 10 మంది గాయపడ్డారని, 5గురు ఆసుపత్రి పాలయ్యారని వెల్లడించారు. ఉరవకొండలో మహిళ సొమ్మసిల్లి పడిపోయిందని తెలిపారు. శ్రీకాకుళం, విజయవాడలో అరెస్టులు చేశారని తెలిపారు. గత 40 రోజులుగా అంగన్‌వాడీలు సమ్మె చేస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం వేతనం పెంపుపై ముందుకు రావడం లేదని ఆగ్రహించారు. రాష్ట్ర ప్రభుత్వ వైఖరి కారణంగా చర్చలు నిష్ఫలమయ్యాయని తెలిపారు. ఉద్యోగుల కోర్కెలు పరిష్కరించకుండా ఎస్మా చట్టాన్ని ప్రయోగించి టెర్మినేట్ చేస్తామని బెదిరింపులకు పాల్పడడం, నిరంకుశంగా వ్యవహరించడం అప్రజాస్వామికమని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీల కోర్కెలు పరిష్కరించి సమ్మె విరమింపచేయాలని వారు డిమాండ్ చేశారు. ఇదిలావుంటే ఏపీలో సీఎం




జగనన్నకు ఓటు వేసినందుకు తమకు బుద్ధి వచ్చిందని అంగన్‌వాడీ ఉద్యోగులు అన్నారు. అంతేకాదు తమ విషయంలో ప్రభుత్వం కనీసం కూడా కనికరం చూపడం లేదన్నారు. తమ సమస్యలను పరిష్కరించాలంటూ నిరసన చేస్తుంటే ప్రభుత్వం దారణంగా వ్యవహరిస్తుందని పేర్కొన్నారు. అరెస్టలు చేస్తూ బారికేడ్‌లు, ముళ్ల కంచెలు వేస్తూ భయాందోళనకు గురిచేస్తుందని ఉద్యోగులు వాపోతున్నారు. అంతేకాదు తమపై ఎసెన్షియల్ సర్వీసెస్ మెయింటెనెన్స్ యాక్ట్ (ఎస్మా) కూడా ప్రయోగించారని అంగన్‌వాడీలు తెలిపారు. అంగన్‌వాడీ సిబ్బంది తమకు 26 వేలు జీతం, గ్రాట్యుటీతోపాటు మెడికల్ లీవ్‌లు, మినీ వర్కర్లను ప్రధాన కార్మికులుగా గుర్తించడం సహా పెన్షన్ ఇవ్వాలని డిసెంబర్ 12 నుంచి డిమాండ్ చేస్తూ నిరసన తెలుపుతున్నారు. దాదాపు లక్ష మంది అంగన్‌వాడీలు చేస్తున్న ఆందోళన నేటితో 40వ రోజుకు చేరుకుంది. ఈ క్రమంలోనే ఎన్టీఆర్ జిల్లా నందిగామ, ఏలూరు జిల్లా కైకలూరు, కృష్ణాజిల్లా గుడివాడ, విజయవాడ, అనంతపురం సహా అనేక చోట్ల అంగన్‌వాడీ సిబ్బంది రోడ్లపై బైఠాయించి నిరసన తెలిపారు. ఈ నేపథ్యంలో నేడు ఉరవకొండలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కాన్వాయ్‌ను అంగన్‌వాడీలు అడ్డుకున్నారు. ఆ క్రమంలో రంగంలోకి దిగిన పోలీసులు కాన్వాయ్‌కి అడ్డంగా ఉన్న సిబ్బందిని పోలీసులు పక్కకు లాక్కెళ్లారు. ఆ క్రమంలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తమ ఆందోళనను పట్టించుకోవడం లేదని అంగన్‌వాడీ సిబ్బంది ఆగ్రహం వ్యక్తం చేశారు. 2018 ఎన్నికల సమయంలో జగన్ మోహన్ రెడ్డి తమ వేతనాలు పెంచుతామని హామీ ఇచ్చి ఇప్పుడు మాత్రం పట్టించుకోవడం లేదని గుర్తు చేశారు అంగన్‌వాడీలు. ప్రభుత్వం ఇప్పటికైనా మొండి వైఖరి వీడి తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు. లేదంటే ఈనెల 23 నుంచి పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICCATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com